ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


లోక్‌సభ ఎన్నికలకు బిఎస్పీ ఒంటరి పోటీ

హిమాచల్‌లో కూలనున్న కాంగ్రెస్ ప్రభుత్వం 5లో


తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

10-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 39 పేజీలు: 10+4 వెల: 8.00


## అరుణాచల్ సరిహద్దులో భారీ టన్నెల్ ప్రారంభించిన మోడీ



**ఈటానగర్, మార్చి 9:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రస్తుతం దేశవ్యాప్తంగా విస్తృత పర్యటనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే భారీగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈశాన్య రాష్ట్రాల్లో మొత్తం రూ.55,600 వేల కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు. ఇక అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఈటానగర్ నుంచి సేలా టన్నెల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిని గత కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని, తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ఈశాన్య రాష్ట్రాల్లో మోడీ గ్యారంటీ ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు. భారత్, చైనా సరిహద్దుల్లోని తూర్పు సెక్టార్‌లో నిర్మించిన సేలా టన్నెల్‌ను శనివారం ప్రధాని మోడీ జాతికి అంకితం చేశారు. ఈటానగర్‌లో నిర్వహించిన వికసిత్ భారత్, వికసిత్ నార్త్ ఈస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని టన్నెల్‌ను ప్రారంభించారు. ప్రపంచంలోనే పొడవైన రెండు వరుసల టన్నెల్‌గా ఈ సేలా టన్నెల్ రికార్డుల్లో నిలిచింది. అంతేకాకుండా చైనా సరిహద్దుల్లోకి సైన్యాన్ని మెరుపు వేగంతో తరలించేందుకు ఈ సేలా టన్నెల్ ఉపయోగపడుతుంది. ఈ టన్నెల్ అందుబాటులోకి రావడంతో తవాంగ్ దిరాంగ్ ప్రాంతాల మధ్య 12 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. టన్నెల్‌ను సముద్రమట్టానికి 13 వేల అడుగుల ఎత్తులో కొండల మధ్య నిర్మించారు. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా బాలిపారా, చారిదౌర్, తవాంగ్ రహదారిలో ప్రయాణం ఆగిపోకుండా ఉండేందుకు ఈ టన్నెల్ నిర్మించారు. ఈ ప్రాజెక్టులో రెండు సొరంగాలు ఉన్నాయి. టన్నెల్ 1 సింగిల్ ట్యూబ్‌తో 1003 మీటర్ల పొడవు ఉంటుంది. ఇక టన్నెల్ 2 రెండు సొరంగమార్గాలతో 1595 మీటర్ల పొడవు ఉంది. పర్వతా మధ్య సేలా అండర్‌పాస్‌కు 400 మీటర్ల దిగువన ఈ నిర్మాణాన్ని చేపట్టారు. టన్నెల్ వల్ల చలికాలంలో కూడా రాకపోకలకు రాకపోకలకు అంతరాయం ఉండని అధికారులు వెల్లడించారు.

# టిడిపి-బిజెపి పొత్తుకు సై

తెలుగుదేశం మాకు పాత మిత్రపక్షమే: బిజెపి

రాష్ట్రాన్ని రక్షించాలనే బిజెపితో పొత్తు: టిడిపి

ఢిల్లీనుంచి నేరుగా పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

టిడిపి- జనసేన- బిజెపి మధ్య సీట్ల సర్దుబాటు ఖరారు!







**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు మరో సంచలన ఘట్టానికి తెరతీశాయి. ముఖ్యంగా జాతీయ పార్టీ బిజెపి, టిడిపి-జనసేన పొత్తుతో నూతన పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీ తెలుగుదేశంతో పొత్తుపై మూడు రోజుల సుదీర్ఘ భేటీల అనంతరం శనివారం సాయంత్రం బిజెపి కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా లేఖరూపంలో అధికారిక ప్రకటనచేశారు. ఎన్డీఏలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిజెపి అధిష్ఠానం తన అభిప్రాయాన్ని వెల్లడించింది.

ప్రధాని మోడీ నేతృత్వంలో ఇక ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి-టిడిపి-జనసేన పార్టీలు ఉమ్మడిగా దేశాభివృద్ధికి కట్టుబడి ఉంటాయని పేర్కొన్నారు. అంతే కాకుండా ఎపి అభివృద్ధికి ఎన్డీఎ తగిన విధంగా కృషిచేస్తుందని జాతీయ అధ్యక్షుడు నడ్డా విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మూడు రోజులుగా హస్తిన వేదికగా బిజెపి దిగ్గజ నేతలతో టిడిపి జాతీయ అధ్యక్షుడు >>2

### బిజెపి, జనసేనకు 30 అసెంబ్లీ, 8 లోక్‌సభ!

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకుగానూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన బిజెపి-టిడిపి-జనసేన పొత్తుకు సంబంధించి అగ్రనేతల తాజా భేటీ తర్వాత టిడిపి అధినేత చంద్రబాబు శనివారం సాయంత్రంమాట్లాడారు. బిజెపి, టిడిపి, జనసేన కలిసిరావటం దేశానికి, రాష్ట్రానికి అభివృద్ధిపరంగా కలిసివచ్చే తరుణమని అన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో అభివృద్ధి సాగుతుందన్నారు. శనివారం ఉదయం బిజెపి అగ్రనేత అమిత్‌షా నివాసంలో 50 నిముషాల పాటుసాగిన >>2

### ఉమ్మడి బహిరంగ సభకు రానున్న ప్రధాని మోడీ

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకు సంబంధించిన ప్రచారంలో భాగంగా ఈనెల 17న పల్నాడుజిల్లా చిలకలూరిపేటలో నిర్వహించనున్న బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి కూటమి బహిరంగ సభలో ప్రధాని మోడీ పాల్గొంటారని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు శనివారం సాయంత్రం వెల్లడించారు. అయితే ప్రధాని షెడ్యూల్‌లో ఒకవేళ మార్పులు గనుక ఉంటే బహిరంగ సభను ఈనెల 18న నిర్వహించేందుకు అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేయాలని పార్టీశ్రేణులకు బాబు >>2

# పర్యాటకానికి రాష్ట్రం చిరునామా

12 నుంచి 14 ప్రాంతాలలో ప్రత్యేక ప్రణాళికతో చర్యలు

విజయవాడ, విశాఖలో మరిన్ని ఏర్పాట్లు

భవాని ద్వీపం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

టూరిజం కోసం ప్రత్యేక ప్యాకేజి: సిఎం జగన్



**విజయవాడ. మార్చి9,ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా పర్యాటక ప్యాకేజీని అమలు లోకి తీసుకుని వచ్చింది. నది, సముద్ర తీర ప్రాంతాలను గుర్తించి అక్కడ పర్యాటకులను ఆకర్షించే అంశాలను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. విశాఖ నగరంలోని బీచ్ తరహాలో సూర్య లంక తదితర బీచ్‌లను అభివృద్ధి చేస్తోంది. టూరిజాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే విధంగా పర్యాటక ప్రాంతాల్లో జాతీయ, అంతర్జాతీయ అతిథేయ్య సంస్థలను ఆహ్వాస్తోంది. ఆయా సంస్థలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సహకారం లభించడంతో రూ.7వేల కోట్లకుపైగా పెట్టుబడులకు ముందుకు వచ్చినట్లు సమాచారం. లంబశింగి తదితర శీతల ప్రాంతాలు సహజ సిద్ధ ప్రకృతి సోయగాలతో కూడిన ప్రదేశాలను మరింతంగా పర్యాటకులను ఆకర్షించే దిశలో అభివృద్ధి >>2

# రాజంపేట ఎంపి సీటుకు కిరణ్?

## బిజెపి, టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి



**కడప ప్రభాతవార్తబ్యూరో మార్చి 9:** ఎట్టకేలకు టిడిపి, జనసేన కూటమితో బిజెపి పొత్తు కుదరడంతో రాజంపేట పార్లమెంటు నుండి ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని బిజెపి బరిలో దింపనుంది. గతంలో కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో సమైక్యాంధ్ర పేరుతో ఈయన పార్టీ స్థాపించి ఎన్నికలకు వెళ్లినప్పటికీ కిరణ్ మాత్రం పోటీ చేయలేదు. అనంతరం కొంతకాలం క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్నారు. గత యేడాది ఏప్రిల్ 7న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. తెలుగు రాష్ట్రాల్లో కిరణ్‌కుమార్‌రెడ్డి సేవలు ఉపయోగించు కోవాలని బిజెపి పెద్దలు గత కొద్దిరోజులుగా ప్రయత్నిస్తున్నారు. ఏ రకంగా ఆయన సేవలు ఉపయోగించు కోవాలని ఆలోచిస్తున్న తరుణంలో టిడిపి, జనసేన పొత్తుకుదరడంతో రాజంపేట పార్లమెంటు స్థానం నుంచి కిరణ్‌ను పోటీ చేయించేందుకు నిర్ణయించుకున్నారు. కిరణ్‌పై కమలనాథులు ఇక్కడ సర్వేకూడా చేయించుకున్నట్లు సమాచారం. ఈ పార్లమెంటు పరిధిలో ముస్లిం మైనార్టీ ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా రాయచోటి, మదనపల్లి, పీలేరు నియోజకర్గాల్లో ముస్లిం ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. అయినప్పటికీ ఈ పార్లమెంటు నుండి కిరణ్‌కుమార్‌రెడ్డిని పోటీ చేయించడం బిజెపి తీసుకున్న సాహసోపేత నిర్ణయం. కిరణ్‌కుమార్‌రెడ్డి 1989లో మొదటిసారి వాయల్పాడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం 1999, 2004, 2009 ఎన్నికల్లో విజయం సాధించారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో వాయల్పాడు అసెంబ్లీ రద్దు కావడంతో పీలేరు నుండి పోటీ చేసి విజయం సాధించారు.

రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో కిరణ్ 2007లో చీఫ్‌విప్‌గా, 2009 నుండి 2010 వరకు శాసనసభ స్పీకర్‌గా పని చేశారు. 2010 నవంబరులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 2013 వరకు కొనసాగారు. అనంతరం కాంగ్రెస్‌ను వీడి బిజెపి గూటికి చేరారు. 2014లో టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా ప్రస్తుత రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి రాజంపేట నుంచి పోటీ చేశారు. మళ్లీ ఇపుడు రాజంపేట పార్లమెంటు స్థానాన్ని బిజెపికి కేటాయించడంతో టిడిపి క్యాడర్ ఖంగుతిన్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ తరఫున సుగవాసి బాలసుబ్రమణ్యం ఎంపీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడంతో ఆయన ప్రచారంలో ఉన్నారు. పొత్తులో భాగంగా ఈ స్థానాన్ని టిడిపి వదులుకోవాల్సి వచ్చింది. ఇదే పార్లమెంటు పరిధిలోని పీలేరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా కిరణ్‌కుమార్‌రెడ్డి సోదరుడు కిశోర్‌కుమార్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఈ క్రమంలో అన్నదమ్ములిద్దరూ వేర్వేరు పార్టీల తరఫున పోటీ చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.



### కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ రాజీనామా

సిఇసిలో ఇక రాజీవ్ కుమార్ ఒక్కరే

**న్యూఢిల్లీ, మార్చి 9:** కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ శనివారం తన పదవికి రాజీనామా చేసారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. మరో మూడేళ్లు పదవీ కాలం ఉండగానే ఆయన రాజీనామాచేసారు. ఆయన రాజీనామాకు గల కారణాలు తెలియరాలేదు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అయిన అరుణ్ గోయల 2022 నవంబరులో కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా నియమితులయ్యారు. 1985 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి. ఆయన పదవీ కాలం 2027వరకూ ఉన్నప్పటికీ ఆయన రాజీనామాచేసారు. అయితే ఆయన్ను కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా నియమించడంపై విమర్శలు వచ్చాయి.



శనివారం అసోంలోని కజిరంగ పార్కులో ఏనుగుపై సవారీ చేస్తున్న ప్రధాని మోడీ

### కజిరంగా పార్కులో అంబారీపై మోడీ

**దిస్పూర్, మార్చి 9:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇవాళ అసోంలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత కజిరంగా జాతీయ పార్కును సందర్శించారు. అక్కడ ఏనుగులతో కలిసి కాసేపు గడిపారు. అనంతరం ఏనుగుపై సఫారీ కూడా చేశారు. మావటివాడు, పార్క్ డైరెక్టర్‌తో కలిసి ఏనుగుపై ఎక్కి కాసేపు పార్కులో కలియతిరిగారు. ఆ తర్వాత ఏనుగులకు చెరుకు గడలు తినిపించారు. అక్కడే ఉన్న వనదుర్గ గార్డులతో ముచ్చటించారు. పార్కులో పరిస్థితుల్ని తెలుసుకున్నారు. అసోంలోని కజిరంగా నేషనల్ పార్క్‌ను ప్రధాని నరేంద్రమోడీ ఇవాళ తొలిసారి సందర్శించారు. పార్క్‌లో ఆయన ఏనుగు, జీప్ సఫారీలో ప్రయాణించారు. అస్సాం ముఖ్యమంత్రి కార్యాలయం అందించిన వివరాల ప్రకారం 1957 తర్వాత యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్‌ను సందర్శించిన మొదటి ప్రధాని ఆయనే. మోడీ మొదట ఏనుగు సఫారీ చేశారు. ఆ తర్వాత నేషనల్ పార్క్ సెంట్రల్ కోహోరా పరిధిలో ఉన్న మిహిముఖ ప్రాంతంలో జీప్ సఫారీ చేశారు. కజిరంగా నేషనల్ పార్క్‌ను సందర్శించి, దాని ప్రకృతి దృశ్యాల అసమానమైన అందాలను, అస్సాం ప్రజల వెచ్చదనాన్ని అనుభవించాలని నేను మీ అందరినీ కోరుతున్నాను అని ప్రధానమంత్రి మోడీ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇది ప్రతి సందర్శన ఆత్మను సుసంపన్నం చేసే ప్రదేశం. అస్సాం హృదయంతో మిమ్మల్ని లోతుగా కలుపుతుంది అని తెలిపారు.

# అరకు లోయలో ఘోర ప్రమాదం

మూడు ద్విచక్రవాహనాలు ఢీకొన్న దుర్ఘటనలో

ఐదుగురు మృతి, జాతరకు వెళ్లివస్తుండగా ఘటన

**అరకులోయ, మార్చి 9, ప్రభాతవార్త:** అరకులోయ మండలంలో శుక్రవారంరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మహాశివరాత్రి సందర్భంగా జాతరకు వెళ్లి వస్తున్న మూడు ద్విచక్రవాహనాలు అదుపుతప్పి ఢీకొన్నాయి. ఈ ప్రమాద సంఘటనలో ఐదుగురు మృతి చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. అరకులోయ మండలంలోని మాదల పంచాయతీ నందివలస గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా జాతర జరిగింది. ఈ జాతరకు వెళ్లి వస్తున్న మూడు ద్విచక్రవాహనాలు మాదల పంచాయతీ పరిదిలోని దుమ్మగు డ్రివద్ద అదుపుతప్పి ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో చినలబుడు గ్రామానికి చెందిన బురిడి హరి (17), గొల్లోరి అమలా కాంత్ (13), లోతేరు గ్రామానికి చెందిన త్రినాధ్ (32), భార్గవ్ (6) మృతి చెందారు. అలాగే ఈ ఘోర సంఘటనలో తీవ్రంగా గాయపడిన జి సింహాద్రి (35) విశాఖ కెజిహెచ్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మరో నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా రోడ్డు ప్రమాదంలో మృతిచెందినవారి కుటుంబాలను, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షత గాత్రులను శనివారం స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, టిడిపి అరకు అసెంబ్లీ అభ్యర్థి సివేరి దొన్నుదొర, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, టిడిపి అరకు అసెంబ్లీ రెబల్ అభ్యర్థి సివేరి అబ్రహం, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు తదితరులు పరామర్శించారు.



### 15న విశాఖకు తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

ఉక్కు పరిరక్షణ బహిరంగ సభకు హాజరు

**విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త:** తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశాఖ పర్యటన ఈనెల 15వ తేదీకి మారిందని కాంగ్రెస్ వార్‌రూమ్ సభ్యులు వేగి వెంకట్ తెలిపారు. ఆరోజు ఎపిసిసి ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాజరిగే బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొం >>2

# భావి తరాలకు తెలుగు సంపద

కాకినాడలో జరిగిన అఖిలభారత తెలుగు సాహితీ సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు




శనివారం కాకినాడలో జరిగిన తెలుగు సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, వంగూరి చిట్టెంరాజు, యార్లగడ్డ తదితరులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 9, ప్రభాతవార్త :** తెలుగు భాష సాహిత్య సంపదను భావితరాలకు అందించాలని భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వార్షికోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రచయితల సంఘం సంయుక్త నిర్వహణలో శనివారం దంటు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన అఖిల భారత తెలుగు సాహితి సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి ఎర్రన, శ్రీనాథుడు, పోతన, అన్నమయ్య వంటి మహానుభావులు, మహాకవులు తమ కావ్యాలలో తెలుగు సాహిత్యాన్ని, గొప్పతనాన్ని నిక్షిప్తం చేశారని తెలిపారు. అనంతరం వంగూరి ఫౌండేషన్ వారు ప్రచురించిన ప్రచురణలను వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ భావ వ్యక్తీకరణకు భాష దోహదం చేస్తుందని, ప్రస్తుత ప్రభుత్వాలు భాషను ప్రోత్సహించకపోవడం విచార కరమన్నారు. భాష వ్యాప్తికి దినపత్రికలు సినిమాలు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, వంగూరి చిట్టెన్ రాజు, రాధిక ముంగిపూడి, ప్రముఖ సినీగేయ రచయిత భువనచంద్ర, చిరంజీవిని కుమారి, ఎర్రప్రగడ రామకృష్ణ, కాకినాడ జిల్లా బిజెపి మీడియా కోఆర్డినేటర్ తుమ్మలపల్లి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.



శనివారం అసోంలోని కాఫీ తోటలను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

## కాకినాడ ఎంపి స్థానంపై పవన్ ఫోకస్

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా పోటీచేస్తారని అందరూ భావించిన సంగతి తెలిసిందే. టిడిపి-జనసేన కూటమి అభ్యర్థుల తొలి జాబితాలో పవన్ పేరు లేకపోవటంతో రెండో జాబితాలో పక్కాగా ఉంటుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. అయితే.. తాజాగా చంద్రబాబు, పవన్ ఢిల్లీ పర్యటన శనివారం సాయంత్రం ముగిసింది. అయితే ఈ ఢిల్లీ పర్యటన పవన్‌కు ఒకింత ఊహించని షాక్ ఇచ్చిందని అంటున్నారు. ఢిల్లీలోని బిజెపి పెద్దల సూచన ప్రకారం రానున్న ఎన్నికల్లో పవన్ ఎమ్మెల్యే అభ్యర్థిగానే కాకుండా ఎంపి అభ్యర్థిగా పోటీచేయనున్నారని తెలిసింది.. కాకినాడ ఎంపి అభ్యర్థిగా పోటీచేస్తారని ఆపార్టీ పెద్దలు అంటున్నారు. ఒకవేళ పవన్ ఎంపి అభ్యర్థిగా పోటీచేస్తే ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వరకు ప్రభావితం ఉంటుందని తెలిసింది. కాకినాడ కీలకనియోజకవర్గం కావటంతో ఈ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో అధికశాతం కాపు సామాజిక వర్గం ఓట్లు ఎక్కువగా ఉండటంతో కాకినాడ నుండే పోటీచేయాని నిర్ణయించినట్లు తెలిసింది.. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 7అసెంబ్లీ స్థానాలు తుని, పిఠాపురం, పత్తిపాడు, కాకినాడ రూరల్, కాకినాడ సిటీ, జగ్గంపేట, పెద్దాపురం ఉన్నాయి. ఇదిలా ఉండగా, పవన్ ఎంపీగా పోటీచేసి గెలుపొందితే ఎన్డీయే భాగస్వామిగా కేంద్రమంత్రి అయ్యే అవకాశాలు కూడ ఉన్నాయని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు.

# రాష్ట్రం చిరునామా

>> ణంగా అక్కడ రిసార్టులు,ఇతర ఆకర్షణీయక అంశాలను ఏర్పాటు చేస్తోంది. ఒబెరాయ్ వంటి హోటల్, రిసార్ట్ రంగంలో బ్రాండ్ ఇమేజ్ ఉన్న సంస్థలకు ఆ దిశలో ప్రభుత్వం అవకాశం కల్పించింది.

ఇటీవల విశాఖలో జరిగిన జిఐఎస్‌లో సైతం కొన్ని పేరున్న సంస్థలు రాష్ట్రంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఎంఓయులను చేసుకున్నాయి.తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.1700కోట్లపైగా పెట్టుబడులను కేటాయించింది.ఈ అంశాలన్ని దృష్టిలో ఉంచుకుని పర్యాటక రంగంలో తీసుకుని వచ్చే సంస్కరణలను దృష్టి పెట్టాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు.ఈ విషయంలో అధికారులు ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టుతున్నారు. ప్రపంచ పర్యాటకరంగంలో ఏపికి తగిన స్థానం కల్పించాలన్నారు.రాష్ట్రాన్ని ఢీటుగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పర్యాటక రంగానికి ఏపీ చిరునామాగా మారాలని సిఎం జగన్ అధికారులను సూచించారు. ఆతిధ్యరంగంలో సుప్రసిద్ధ కంపెనీల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 12నుండి 14 ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, అరకులో ప్రపంచస్థాయి మలిక సదుపాయాలు కల్పించాలని సిఎం జగన్ సూచించారు. ఇతర ప్రాంతాలనుంచి వచ్చేవారికి చక్కటి ఆతిథ్యం,అంతకు మించి ఆయా ప్రాంతాలకు సంబంధించిన విశేషాలను వివరంగా తెలియ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు హాస్పిటాలిటీలో శిక్షణ అవసరం ఉందన్నారు.ఆయా దేశాలు, రాష్ట్రాలనుంచి వచ్చిన వారి అభిరుచులను, మానసిక ఆసక్తిని గమనించి తదనుగుణంగా వారిని ఆహ్వానించాల్సి వుంటుందన్నారు. ఇందు కోసం హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ కోర్సులతో కూడిన మంచి కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కళాశాలలో చదివి బయటకు వచ్చే తప్పనిసరిగా ఉద్యోగం వస్తుందనే విశ్వాసం, నమ్మకం విద్యార్థులకు ఉండాలన్నారు. కచ్చితంగా ఈ కోర్సు పూర్తి చేసి బయటకు వచ్చే వారికి పర్యాటకశాఖలో ఉద్యోగాల కల్పనకు అన్ని విధాలుగా అవకాశాలుంటాయన్నారు.

మన పుణ్యక్షేత్రాలు తిరుపతి, శ్రీశైలం, విజయవాడలకు సంబంధించిన ఆగమాన్ని కల్పించాల్సి వుందన్నారు. విజయవాడ నగరంలో పర్యాటక రంగాన్ని ఆకర్షించే అంశాలతో పాటుగా సమీపంలోని కొండపల్లి తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయడం కీలకంగా తీసుకోవాలని,ఆయా ప్రాంతాలకు విజయవాడ నగరం నుంచి ప్రత్యేక టూరిజం సర్వీసులను ఏర్పాటు చేయడం కీలకంగా తీసుకోవాలని సిఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం. విజయవాడ నగరంలో అంబేద్కర్ 125 విగ్రహంఏర్పాటు,దానితోపాటు స్మృతివనం ప్రపంచ పర్యాటకులను కీలకంగా బౌద్ధులను ఆకర్షించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు. మనం పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే ప్రతి చోట అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. విజయవాడ,విశాఖనగరాలను మరింత సుందరంగా తీర్చిదిద్దాల్సి వుందన్నారు.విజయవాడ భవాని ద్వీపాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు సఫారీ ఏర్పాటు ప్రతిపాదనలకు తగిన సదుపాయాలు, అవకాశాలు గమనించి నివేదికను ఇవ్వాలన్నారు.మనం అనుకున్నట్లుగా రాజస్థాన్‌కు పోటీనిచ్చేరీతిలో రాష్ట్రాన్ని పర్యాటక ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు టూరిస్టు ప్యాకేజీని అందుబాటులోకితీసుకుని రావాలన్నారు. బోటింగ్ సదుపాయాలున్న ప్రాంతాల్లో ఇప్పటికే మంచి అనేక కట్టుబడ్డమైన ఏర్పాటు చేపట్టాలన్నారు. విజయవాడ నగరంలో కృష్ణాతీరాన్ని వేగవంతంగా సుందరీకరణ చాల్సి వుందన్నారు. మనకు గుర్తింపులో వున్న బీచ్‌లను గుర్తించి అభివృద్ధి చేస్తునే ఇతర బీచ్‌లను గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి మనం ఇంకామెరుగైన రీతిలో వ్యయాం చేపట్టాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



అరుణాచల్ ప్రదేశ్‌లోని తేజ్‌పూర్ నుండి తవాంగ్ వరకు నిర్మించిన 'సెలా టన్నెల్'ను శనివారం ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించిన చిత్రం

## 30 అసెంబ్లీ, 8 లోక్‌సభ!

>> ఈ సమావేశంలో సీట్ల సర్దుబాటుపైస్పష్టత వచ్చింది. రాష్ట్రంలో 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అయితే లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా బిజెపి ఎక్కువ సీట్లు అడగటంతో చర్చలు ఒకింత సుదీర్ఘంగా సాగాయి. తుదకు బిజెపి, జనసేన కలిసి 8 లోక్‌సభ, 30 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. మిగిలిన 17లోక్‌సభ, 145 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి పోటీచేస్తుందని అధికారికంగా ప్రకటిస్తున్నారు. అయితే బిజెపి స్వయంగా 6 లోక్‌సభ, 6 అసెంబ్లీస్థానాల్లో పోటీచేసే అవకాశం ఉందని తెలిపారు.

**బిజెపి, జనసేన పోటీచేసే లోక్‌సభ స్థానాలు:** అరకు, రాజమండ్రి, నర్సాపురం, తిరుపతి, హిందూ పూర్, రాజంపేట లోక్‌సభస్థానాలకు బిజెపి; అనకాపల్లి, కాకినాడ, మచిలీపట్నం మూడింటిలో రెండుచోట్ల జనసేన.

## రేవంత్ రెడ్డి

>> టారు. తెలంగాణా అధికారం చేపట్టిన తర్వాత రేవంత్‌రెడ్డి విశాఖపట్నంకు రావడం ఇదే తొలిసారి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. విశాఖ ఉక్కు పరిరక్షణకోసం కార్మిక సంఘాలు దాదాపు రెండేళ్లు నుంచి చేస్తున్న ఉద్యమం పలచబడిపోతున్న సమయంలో రేవంత్‌రెడ్డి రావడాన్ని విశాఖ ప్రజలు, ఉక్కు కార్మికులు హర్షిస్తున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం కాకుండా కాపాడే విషయంలో వైఎస్సార్సీ, టిడిపి, జనసేనపార్టీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయలేక పోయాయి. ఈ మూడు పార్టీలు బిజెపితో సఖ్యతగా ఉండడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ కష్టసమయంలో రేవంత్‌రెడ్డి రావడాన్ని కొండంత అండగా ఉత్తరాంధ్ర ప్రజలు, ఉక్కు కార్మికులు,కార్మిక సంఘాల నాయకులు భావిస్తున్నారు.

## ఎన్డీయేలో తిరిగి చేరుతున్నందుకు సంతోషిస్తున్నా..
### అభివృద్ధిలో నూతన శకానికి నాంది పలుకుతాం: చంద్రబాబు

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, తెలుగు ప్రజల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని టిడిపి అధ్యక్షుడుచంద్రబాబు ట్వీట్‌చేశారు.. ఎపికి మంచి చేసేందుకే టిడిపి, జనసేన, బిజెపి మధ్య పొత్తు అనిపేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు తమకు సేవ చేసేందుకు కలిసిన మూడుపార్టీల పొత్తును ఆశీర్వదిస్తారని, రాష్ట్ర బంగారు భవిష్యత్‌కు మేం కలిసి బాటలువేస్తామని తెలిపారు. ఎన్డీఎలో తిరిగి చేరుతున్నందుకు సంతోషిస్తున్నానని తెలిపారు. ప్రధాని మోడీ, అమిత్‌షా, జెపి నడ్డాలతో నేను, పవన్‌కళ్యాణ్ కలిసి పనిచేసి అభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలుతుతామని తెలిపారు.

## 11న సిఎం జగన్ కడప జిల్లా పర్యటన

**కడప ప్రభాతవార్తబ్యూరో మార్చి 9:** ఈనెల 11వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కడప జిల్లా పర్యటనకు రానున్నారు. సోమవారం ఉదయం 9గంటలకు తాడేపల్లి నివాసంనుంచి బయలుదేరి పులివెందుల చేరుకుంటారు. ముందుగా డాక్టర్ వైఎస్ఆర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ప్రారంభించారు. తర్వాత బనాన ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్ ప్రారంభించారు. అక్కడి నుంచి బయలుదేరి డాక్టర్ వైఎస్ఆర్ మినీ సెక్రెటేరియేట్ కాంప్లెక్స్‌కు చేరుకుని ప్రారంభిస్తారు. అనంతరం డాక్టర్ వైఎస్ఆర్ జంక్షన్‌కు చేరుకుని ప్రారంభిస్తారు. అక్కడే సెంట్రల్ బౌల్‌వార్డు ప్రారంభించిన తర్వాత వైయస్ జయమ్మ షాపింగ్ కాంప్లెక్స్‌ను చేరుకుని ప్రారంభిస్తారు. అక్కడి నుంచి గాంధీ జంక్షన్‌కు చేరుకుని ప్రారంభించిన అనంతరం డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌వద్దకు చేరుకుని ప్రారంభిస్తారు. తర్వాత ఆదిత్యా బిర్లా యూనిట్‌కు చేరుకుని ఫేజ్-1 ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అక్కడి నుంచి బయలుదేరి నంయూ గ్లాస్ వద్దకు చేరుకుని, అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఇడుపులపాయ చేరుకుంటారు. వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం వైయస్ఆర్ ఎస్టేట్‌లోని గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం తాడేపల్లి చేరుకుంటారు.

## ప్రధాని మోడీ

>> సూచించారు..

**పొత్తుపై ఎలాంటి గందరగోళం లేదు:**
భాజపా,జనసేన పార్టీలతోకలిసి పొత్తుతో ఎన్నికలకు వెళ్తున్నామని టిడిపి అధినేత చంద్రబాబు మరోసారి పార్టీశ్రేణులకు స్పష్టం చేశారు. శనివారం ఆయన నేరుగా ఢిల్లీ నుంచి పార్టీశ్రేణులతో టెలికాన్ఫరెన్స్‌లోపలు విషయాలను ప్రస్తావించారు. సీట్ల సర్దుబాటుపై చర్చలు సఫలం అయ్యాయని, ఈవిషయంపై స్పష్టత వచ్చిందని అన్నారు. అయితే పోటీ చేసే స్థానాలపై మరోసారి సమావేశం తర్వాత నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. అయితే మా మధ్యఎలాంటి గందరగోళం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ప్రజల ఆకాంక్షలు రూపుదాల్చేలా ఎన్డీఏ కూటమి: పవన్

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు జనసేన, ఎన్డీఏ కూటమి భాగస్వామ్యం అయ్యాయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపితో కలిసిముందడుగు వేయనున్నామని తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మనదేశం పురోగమనంలోఉందని, గత దశాబ్దాకాలంగా మోడీ అవిశ్రాంతంగా చేస్తున్న అవిరళ కృషి ఇందుకు మూల కారమణమన్నారు. భారతీయ జనతా పార్టీతో కలిసి పనిచేయటం ద్వారా ఎపి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజల ముందుకు బిజెపి, టిడిపి,జనసేన కూమి వస్తుందన్నారు. ఈకూటమి రాష్ట్ర ప్రజల ఆశలను నెరవేరుస్తుందని అన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:09/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 718927
2nd Prize Rs.7000/- 68971
3rd Prize Rs.3500/-
22089 22945 32383 40842 60773
70942 75263 76758 85221 87834
4th Prize Rs.200/-
0153 1526 1892 3513 3674 4346 6483
7478 8792 9577
5th Prize Rs.100/-
2587 4259 4296 4748 4992 5885 6343
6560 8845 9353
6th Prize Rs.50/-
0167 1692 2892 4689 5799 7571 9081
0237 1757 2918 4810 5978 7672 9148
0291 1807 2940 4904 6210 7810 9202
0294 1902 2942 4917 6262 8180 9387
0417 1962 3100 4919 6424 8183 9422
0513 2102 3144 4935 6463 8383 9512
0564 2196 3236 5006 6725 8446 9624
0595 2214 3675 5019 6907 8454 9642
0682 2419 3745 5048 6929 8583 9783
0999 2455 3862 5064 7118 8780 9896
1057 2470 3964 5118 7162 8831
1256 2487 4113 5220 7231 8833
1264 2538 4560 5320 7366 8877
1472 2664 4574 5439 7429 8885
1480 2791 4600 5793 7448 9066

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 643452
2nd Prize Rs.7000/- 71896
3rd Prize Rs.3500/-
10018 11066 13229 20241 42581
53640 73588 87832 90981 92034
4th Prize Rs.200/-
0622 1171 1288 1361 2079 3137 4052
4603 6573 6602
5th Prize Rs.100/-
0662 1584 3072 3291 3598 4246 5789
7419 9650 9785
6th Prize Rs.50/-
0020 1538 3618 5398 6714 8033 9075
0145 1551 3633 5624 7057 8069 9114
0267 1578 3725 5710 7140 8090 9566
0297 1585 3797 5809 7196 8134 9676
0338 1652 3915 6101 7219 8144 9687
0484 1708 4028 6160 7301 8199 9769
0614 2164 4109 6193 7350 8217 9866
0630 2471 4339 6198 7421 8415 9906
0850 2548 4422 6228 7478 8491 9915
0907 2914 4646 6323 7518 8562 9985
1020 2977 4654 6398 7522 8603
1093 3003 4754 6420 7530 8783
1369 3358 4814 6494 7536 8854
1416 3474 5022 6645 7742 8877
1419 3487 5036 6695 7872 9062

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:09/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 973310
2nd Prize Rs.7000/- 79289
3rd Prize Rs.3500/-
21922 34175 37646 41663 43855
75349 81316 82840 87830 93451
4th Prize Rs.200/-
1454 2203 2676 3022 3693 4127 4496
5057 5844 7580
5th Prize Rs.100/-
2543 3417 3865 4582 4936 5027 6348
7172 8795 8905
6th Prize Rs.50/-
0000 0948 2451 3694 5842 7449 9207
0019 1158 2481 3964 5857 7466 9336
0060 1165 2487 4149 5992 7477 9373
0291 1209 2501 4400 6134 7512 9384
0325 1215 2616 4659 6137 7549 9506
0380 1387 3131 4690 6509 7885 9551
0382 1418 3175 4842 6587 8020 9594
0483 1532 3239 4941 6807 8050 9638
0509 1683 3348 5000 7077 8063 9653
0554 1837 3395 5185 7094 8327 9715
0586 1870 3444 5270 7117 8756
0637 1921 3446 5295 7214 8915
0652 2032 3628 5595 7234 8962
0818 2181 3646 5660 7238 8981
0835 2295 3656 5739 7370 9052

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 334864
2nd Prize Rs.7000/- 87282
3rd Prize Rs.3500/-
15366 25998 28084 32467 41715
48126 49227 54193 57698 75654
4th Prize Rs.200/-
1322 1651 2428 2725 2852 4589 4871
6687 8693 9603
5th Prize Rs.100/-
1055 1317 2904 4657 5163 5985 6507
7462 8850 9939
6th Prize Rs.50/-
0075 1222 2603 4377 6603 8130 9261
0128 1268 2647 4418 6640 8138 9274
0248 1341 2687 4463 6745 8182 9303
0485 1575 2746 4539 6766 8325 9369
0487 1617 2781 4711 6793 8385 9397
0508 1657 2812 4742 7113 8414 9482
0642 1691 3005 4744 7616 8518 9745
0661 1786 3290 4812 7722 8623 9924
0699 1864 3479 4851 7727 8703 9926
0737 1917 3492 5206 7905 8816 9960
0825 1949 3585 5253 7927 8845
0856 2239 3843 5296 7929 9179
1027 2333 3910 5578 7954 9183
1079 2493 3939 5780 7957 9186
1092 2502 4344 6506 8030 9201

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:09/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 362367
2nd Prize Rs.7000/- 39387
3rd Prize Rs.3500/-
14085 19950 23644 28203 32984
41357 42526 81209 98646 99577
4th Prize Rs.200/-
1788 1977 2146 3052 4054 4210 5440
5817 5957 6828
5th Prize Rs.100/-
0054 0331 5438 6978 7310 7805 7914
8527 9375 9584
6th Prize Rs.50/-
0135 2051 3879 5016 6081 7562 9057
0390 2081 4065 5142 6198 7688 9213
0884 2170 4110 5265 6205 7892 9295
1007 2190 4241 5376 6285 7910 9306
1066 2196 4270 5417 6316 7935 9364
1139 2425 4364 5429 6506 8163 9488
1165 2765 4403 5549 6827 8192 9537
1212 2846 4464 5615 6884 8194 9549
1278 3020 4474 5635 7004 8197 9687
1354 3110 4610 5649 7049 8251 9711
1428 3320 4635 5664 7124 8286
1739 3502 4679 5807 7184 8558
1745 3547 4707 5926 7274 8620
1846 3637 4717 5972 7370 8814
1863 3759 4723 6054 7488 8891

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 527200
2nd Prize Rs.7000/- 43760
3rd Prize Rs.3500/-
11540 21813 42310 43430 64101
75947 87299 89095 93716 95505
4th Prize Rs.200/-
1397 2026 4029 4061 4966 6126 6787
6843 7821 7840
5th Prize Rs.100/-
1243 1814 2059 2586 2698 2914 3224
4782 6090 7377
6th Prize Rs.50/-
0255 1664 3723 5293 6659 7943 9183
0292 1745 4016 5425 6873 7962 9274
0357 1924 4077 5467 6983 8115 9416
0552 2025 4168 5471 7177 8550 9509
0565 2085 4228 5616 7252 8574 9528
0698 2091 4310 5806 7297 8608 9620
0976 2118 4705 5834 7411 8634 9651
1101 2127 4719 5861 7455 8638 9660
1102 2174 4759 6018 7459 8673 9745
1306 2202 4908 6212 7493 8686 9882
1340 2339 5090 6271 7545 8711
1368 2780 5174 6335 7605 8783
1493 3311 5180 6361 7659 8851
1558 3458 5227 6413 7759 8934
1607 3498 5232 6471 7841 9056

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:09/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 136302
2nd Prize Rs.7000/- 02863
3rd Prize Rs.3500/-
22529 28695 41971 52562 52586
63193 75325 76634 81265 92482
4th Prize Rs.200/-
0207 0695 0923 1604 4021 4295 5342
6231 8581 9157
5th Prize Rs.100/-
2807 3525 3803 4067 4807 5018 5385
6330 7457 9520
6th Prize Rs.50/-
0039 1794 3610 4797 5795 7442 9200
0124 1859 3812 4802 5890 7504 9279
0158 1889 3930 4806 5900 7565 9508
0294 1926 3937 4908 5964 7574 9510
0346 1960 3952 5092 6066 7642 9524
0528 1982 3998 5102 6223 7764 9571
0619 2155 4055 5259 6229 8133 9688
0620 2344 4137 5406 6314 8195 9695
0645 2430 4204 5426 6461 8320 9869
0787 2737 4364 5433 6632 8445 9902
0980 2743 4377 5474 6815 8639
1022 3179 4398 5550 6818 8889
1563 3188 4452 5562 6843 8936
1618 3350 4568 5623 6977 9055
1759 3363 4679 5631 7015 9088

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 262258
2nd Prize Rs.7000/- 37143
3rd Prize Rs.3500/-
00953 22643 44741 54322 54456
56957 74774 83791 92827 93163
4th Prize Rs.200/-
0140 0868 1733 4940 5335 6099 7334
7823 8782 9303
5th Prize Rs.100/-
0112 0275 0586 3471 3884 4299 5750
8051 9748 9846
6th Prize Rs.50/-
0165 1920 3240 4585 6347 7610 9374
0321 1930 3368 4656 6397 7841 9405
0486 1950 3402 4781 6441 7855 9542
0747 1988 3454 4795 6459 8086 9610
1014 2118 3543 4907 6529 8206 9624
1134 2292 3690 4950 6611 8305 9731
1290 2534 3789 4984 6797 8362 9759
1301 2570 3960 5174 6881 8453 9763
1324 2670 3963 5360 6912 8681 9852
1374 2753 4004 5403 7212 8704 9988
1382 2773 4124 5413 7323 8814
1568 2891 4193 5585 7352 8817
1681 3062 4216 6034 7451 9071
1860 3116 4480 6095 7478 9336
1917 3153 4564 6335 7603 9352

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:09/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 825942
2nd Prize Rs.7000/- 75854
3rd Prize Rs.3500/-
06084 09473 12537 17403 35072
45654 46536 50509 60416 99991
4th Prize Rs.200/-
0349 3000 3585 3936 3976 3979 5047
8508 8980 9413
5th Prize Rs.100/-
2240 2404 2898 3211 3601 3952 4632
6265 7722 8902
6th Prize Rs.50/-
0068 1194 2701 4652 6125 7438 8875
0124 1200 2730 4671 6201 7442 9045
0152 1351 2923 4716 6247 7445 9160
0161 1454 3175 5030 6374 7637 9219
0344 1488 3216 5106 6484 7965 9322
0596 1712 3288 5125 6599 8037 9426
0702 1797 3300 5269 6618 8099 9732
0817 1862 3375 5309 6628 8133 9790
0820 1940 3553 5315 6632 8222 9862
0882 1986 3665 5336 6652 8236 9910
0901 1999 4081 5378 6948 8329
0991 2067 4252 5381 7157 8579
1008 2229 4432 5394 7290 8790
1046 2305 4565 5447 7335 8803
1133 2435 4573 5648 7382 8809

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 437919
2nd Prize Rs.7000/- 54522
3rd Prize Rs.3500/-
17909 32050 56324 70607 73500
76486 82926 84424 89829 94098
4th Prize Rs.200/-
0155 1611 3373 3554 4728 4837 5117
5283 7984 8418
5th Prize Rs.100/-
0514 2081 3589 3858 5110 5689 6407
6563 6899 8294
6th Prize Rs.50/-
0019 1691 3118 4777 6382 7473 9315
0044 1777 3438 4884 6484 7588 9388
0090 1810 3671 4993 6512 7704 9454
0166 1824 3688 5018 6678 7970 9487
0261 1923 3703 5020 6692 7975 9538
0505 2012 3753 5021 6711 8027 9580
0580 2252 3783 5219 6735 8089 9745
0587 2490 3855 5398 6835 8610 9856
0652 2502 4067 5422 6970 8613 9874
0750 2510 4189 5541 7148 9070 9948
0758 2589 4475 5775 7236 9076
1077 2644 4608 5777 7290 9138
1313 2676 4664 6306 7317 9239
1370 2759 4696 6343 7410 9253
1615 3088 4717 6376 7439 9275

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:09/03/24

SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 241808
2nd Prize Rs.7000/- 96617
3rd Prize Rs.3500/-
17442 17752 28748 39301 41329
52438 52969 63995 74725 85952
4th Prize Rs.200/-
0182 0916 1078 3541 3630 4578 8075
8082 8937 9796
5th Prize Rs.100/-
1238 2852 3101 3327 6127 6205 7389
7439 8895 9787
6th Prize Rs.50/-
0177 1564 3022 4756 6097 7691 9227
0366 1646 3217 4895 6104 7723 9234
0663 1847 3654 4932 6132 7765 9268
0667 1862 3777 5101 6242 7788 9345
0708 1882 3962 5311 6955 7902 9387
0780 1980 4019 5358 7016 7982 9470
0815 2139 4025 5629 7056 8027 9646
0851 2325 4245 5649 7199 8200 9914
0930 2405 4249 5716 7224 8374 9961
0982 2458 4372 5727 7343 8500 9994
1323 2547 4456 5756 7351 8688
1421 2776 4513 5783 7435 9041
1515 2835 4564 5963 7437 9123
1558 2856 4601 5989 7523 9148
1560 2904 4657 6064 7577 9179

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 527279
2nd Prize Rs.7000/- 84294
3rd Prize Rs.3500/-
16869 38219 49765 51477 62146
73531 84609 95409 95742 95831
4th Prize Rs.200/-
0589 0949 1123 1596 1993 2808 3644
5594 7425 9848
5th Prize Rs.100/-
1597 3414 4197 4439 5766 6661 6921
8440 8757 9957
6th Prize Rs.50/-
0000 1476 3304 4889 6403 7873 9213
0023 1619 3368 5040 6585 7884 9331
0060 1792 3380 5142 6680 8018 9505
0141 1828 3409 5161 6711 8030 9731
0354 1910 3438 5456 6723 8200 9780
0355 1976 3513 5874 6793 8264 9811
0497 2020 3530 5879 7024 8361 9822
0509 2025 3787 5933 7184 8437 9870
0512 2310 4086 6016 7296 8597 9924
1037 2430 4087 6034 7355 8618 9936
1059 2478 4221 6167 7386 8704
1143 2806 4304 6211 7407 8805
1212 2845 4462 6222 7449 8932
1257 2980 4586 6365 7725 9058
1290 3283 4808 6389 7742 9179

# టిడిపి-బిజెపి పొత్తుకు సై

>>చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వరుస భేటీలతో చర్చలు సాగించిన విషయం విదితమే.. కాగా ఈ సుదీర్ఘ చర్చల అనంతరం బిజెపి 'ఉమ్మడి' పొత్తుకు శనివారం సాయంత్రం గ్రీన్ సిగ్నల్ రావటంతో త్వరలో జరగనున్న ఎపి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి-టిడిపి-జనసేన కూటమి కలిసికట్టుగా ప్రజల్లోకి వెళ్లనుంది.

**బిజెపి చేసిన ప్రకటన సారాంశమిది:**
1996లో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏతో కలిసి పనిచేసిందని, సుదీర్ఘకాలం ఆ పార్టీతో కలిసి ముందుకెళ్లామని, అయితే 2014లోటిడిపి-బిజెపి కలిసి అప్పటి ఎన్నికల్లో పోటీచేయటం జరిగిందని, టిడిపి పాతమిత్రపక్షమే అనిపేర్కొంటూ ఒకటి రెండు రోజుల్లో సీట్ల కేటాయింపు, పంపకంపై క్లారిటీ ఇస్తాం. అంటూ రాష్ట్రంలో తాజా పొత్తుల సమావేశాల అనంతరం శనివారం రాత్రి బిజెపి విడుదల చేసిన అధికార ప్రకటనలో పేర్కొంది.. అంతేకాకుండా చంద్రబాబు, పవన్‌ల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామంటూ జెపి నడ్డా ట్విట్టర్ వేదికగా పోస్ట్‌చేశారు. డైనమిక్, దూరదృష్టి కలిగిన ప్రధాని మోడీ నేతృత్వంలో దేశప్రగతికి, ఎపి తెలుగు ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం టిడిపి-జనసేన- బిజెపి కలిసి పనిచేస్తామని నడ్డా పేర్కొన్నారు.కాగా శనివారం సాయత్రం బిజెపి అధిష్ఠానం నుంచి పొత్తుపై అనుకూలంగా స్పందిస్తూ ప్రకటన జారీ చేయటం పట్ల రాష్ట్రంలోని టిడిపి-జనసేన పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు మిన్నంటాయి. మళ్లీ 2014 నాటి సీన్ రిపీట్ అవుతూ తమ ఉమ్మడి కూటమి విజయం ఖాయమంటూ ధీమా వ్యక్తంచేస్తున్నారు.

**ఇక రాష్ట్రంలో 'త్రిముఖ' సుహృద్భావ స్నేహం:**
సుదీర్ఘంగా మూడు రోజులపాటు జరిగిన భేటీల పరంపర అటు బిజెపి, ఇటు టిడిపి-జనసేన కూటమి పార్టీల మధ్య సాన్నిహిత్యాన్ని మరింత పెంచాయనే వ్యాఖ్యలు వినవస్తున్నాయి. దేశ రాజధానిలో బిజెపి అగ్రనేతలు అమిత్‌షా, జెపి నడ్డాలతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ సంయుక్త కీలక చర్చలు పూర్తిగా సఫలీకృతమయ్యాయనిచెప్పవచ్చు.
ఇదిలా ఉంటే తాజాగా ఢిల్లీ పర్యటన చర్చలు ముగిసిన అనంతరం శనివారం సాయంత్రం టిడిపి అధినేత చంద్రబాబు కీలక ప్రకటన చేయటం పార్టీ శ్రేణుల్లో కొత్తఉత్సాహం నెలకొల్పింది.. భేటీల అనంతరం చంద్రబాబు ఢిల్లీ నుంచి నేరుగా రాష్ట్రంలో టిడిపి ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఢిల్లీలోమూడు రోజుల పర్యటనలు, కేంద్ర పెద్దలతో సాగిన భేటీల్లో ఏంజరిగింది? బిపిపికి ఎన్ని సీట్లు కేటా యిస్తున్నామనే విషయాలపై అధినేత తమ పార్టీ ముఖ్యనేతలతో సుదీర్ఘంగా చర్చించారు. అందులో ముఖ్యాంశాలను పరిశీలిస్తే 'మనం ఎన్డీఎలోకి చేరబోతున్నాం.. సీట్ల సర్దు బాటుకూడా కుదిరిందంటూ చంద్రబాబు తమపార్టీనేతలతోపేర్కొన్నారు. పొత్తులపై కూడఅతి త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని తెలిపారు. తాజా సమీకరణల దృష్ట్యా రాష్ట్రంలో బిజపికి 6 అసెంబ్లీ సీట్లు, 5 లోక్‌సభ సీట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చంద్రబాబు ఆయన పార్టీ నేతలతో చెప్పారు. అంతేకాకుండా భాజపా,జనసేనతోకలిసి రానున్న ఎన్నికలకు వెళ్లబోతున్నామని పేర్కొన్నారు.

**రాష్ట్రాన్ని ఐదేళ్లలో దివాళా తీసిన జగన్:**
గడచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ దివాళా తీయించారని, ఈ పరిస్థితుల్లో రాష్ట్రానికి కేంద్రం నుంచి సహాయ సహకారాలు ఎంతో అవసరమని పార్టీశ్రేణులకు వివరించారు..అసమర్థ వైఎస్సార్సీ పాలనతో రాష్ట్రం ఆర్థిక విధ్వంసంలో చిక్కుకుందని దీన్ని నుంచి రాష్ట్రం బయటపడాలంటే కేంద్రంతో కలిసి ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్.. భావితరాల ప్రజల కోసం, అదేవిధంగా విభజన హామీలు నెరవేరటం, అరాచక పాలనను అంతమొందించటం కోసమే బిజెపితో పొత్తు పెట్టుకుంటున్నామనిచంద్రబాబు పార్టీ శ్రేణులకు వివరించారు. శనివారం సాయంత్రానికే ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వస్తున్నానని, సోమవారం నాడు మిగిలిన అభ్యర్థుల రెండో జాబితా ప్రకటన ఉండొచ్చు..అని చంద్రబాబు టెలిక్నాఫరెన్స్‌లో వెల్లడించారు. అయితే 'పొత్తులు, సీట్ల సర్దుబాటు, ఆయా కారణాలతో పార్టీలో టిక్కెట్లురానివారు,. అసంతృప్తితో ఉన్నవారిని వెంటనే పార్టీ సీనియర్లు పిలిపించుకుని వారితో మాట్లాడండి అంటూ పార్టీ సీనియర్ నేతలకు చంద్రబాబు కీలకమైన సూచనలు చేశారు. అయితే ఇప్పటికే ఒక అడుగు ముందుగా శనివారం ఉదయం నుంచే చంద్రబాబు నేరుగా ఢిల్లీ నుంచి పలువురు నేతలతో ఫోన్‌లో మాట్లాడి వారిని బుజ్జగించిన విషయం విదితమే.

**చర్చలు ఫలప్రదం: టిడిపి, జనసేన అగ్రనేతల తిరుగు ప్రయాణం**
ఢిల్లీలో మూడు రోజులపాటు బిజెపి కీలక నేతలతో 'పొత్తుల' భేటీని సఫలీకృతం చేసుకున్న టిడిపి, జనసేన అధ్యక్షులు చంద్రబాబు, పవన్ కల్యాణ్ శనివారం సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. ఇక్కడకు చేరుకున్న తర్వాతి రోజున ఈ ఇరువురునేతలు రాష్ట్ర అభివృద్ధికి, ఉజ్వల భవిష్యత్‌కు, వైఎస్సార్సీని గద్దెదించేందుకు.. తమ కూటమికి ఎందుకు ఓటు వేయాలో రాష్ట్ర ప్రజానీకానికి వివరించనున్నారు. ఈమేరకు మూడుపార్టీల ముఖ్యనేతలు ఇదే విషయాన్ని ప్రస్తావించారు.

## వారం - వర్జ్యం

**తేది: 10-03-2024,ఆదివారం**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**మాఘ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
అమావాస్య మ 2:30 ,
పూర్వాభాద్ర రా 1:54
వ,ఉ 10:31 -11:55,
దు:సా 04:45 - 05:33,
శుభసమయం- లేదు,
రాహుకాలం - సా . 04:30-6:00 వరకు

## వార్తాఫలం

**మేషం:**పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**వృషభ:**ప్రయాణాలు లాభిస్తాయి.ఆరోగ్య సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**మిథునం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. శుభవార్త వింటారు.

**కర్కాటకం:** బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు.కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**సింహం:** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. నూతన బాధ్యతలు పెరుగుతాయి.

**కన్య:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయం కలుగును.శిరో వేదన కలుగుతుంది.

**తుల :** నూతన వ్యాపారం ప్రారంభించి విజయవంతంగా కొనసాగిస్తారు.

**వృశ్చికం:**బంధువులను కలిసి కష్టసుఖాలనుపంచుకుంటారు.నేత్ర వ్యాధులు బాధిస్తాయి.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. పనులలో ప్రయత్న లోపం ఏర్పడుతుంది.

**మకరం :**పనులలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు.కార్యజయం కలుగుతుంది.

**కుంభం:**సోదరుల నుంచి ధనలాభం పొందుతారు.పొగడ్తలకు పొంగిపోవద్దు.

**మీనం :**బంధువులతో ఏర్పడిన వివాదాలుపరిష్కరించుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్

# కనుల విందుగా కాళహస్తి రథోత్సవం

**(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)** 'కైలాస వాసీ భగవాన్ శ్రీకాళహస్తీశ్వరవః కరోతు నిత్యకళ్యాణం కరుణా వరుణాలయః', హర హర మహాదేవ శంభోశంకర,'జై కాళి, జై జై భద్రకాళి' అంటూ గౌరీ శంకరుల రథాలు పురవీధుల్లో ఊరేగాయి. శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగుమాడా వీధుల్లో సుమారు మూడు లక్షల మంది వరకు కైలాసనాధుని రథోత్సవంలో పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా శనివారం రథోత్సవానికి వచ్చిన జనం రాత్రి తెప్పోత్సవం వరకు నిరీక్షించటం కనబడింది. మహాశివరాత్రి జనజాగరణ శుక్రవారం, రథోత్సవం శనివారం రావటంతో జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉత్సవాల్లో యువత అధికంగా కనబడ్డారు. మహాశివరాత్రి జన జాగరణకు వచ్చిన పల్లెల్లోని జనం రథోత్సవం వరకు స్వామి అమ్మవార్ల సేవలో గడిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రథోత్సవానికి సంబంధించి హాలాహలాన్ని సేవించిన గరళకంఠుడు పసర్జన్మ ఎత్తినట్లు తమ ఆరాధ్యదైవాన్ని ఊరేగిస్తూ నిర్వహించే ఉత్సవాన్ని రథోత్సవం అని అంటారని చెబుతారు.

**అలంకార మండపంలో ప్రత్యేకాలంకారం:** శుక్ర వారం అర్ధరాత్రి దాటిన తరువాత నందిసేవలో పాల్గొన్న స్వామి అమ్మవార్లను ఉదయం లింగోద్భవ అభిషేకం అనంతరం ప్రకటించిన వేళ ప్రకారం ఉదయం పదిగంటలకే ముస్తాబు చేసారు. దేవాలయంలో ప్రదక్షిణలు జరిపిన తరువాత శాస్త్రోక్తంగా పాతాళవినాయక ఆలయం ఎదురుగా ఉన్న శివయ్యగోపురం గుండా రాజగోపురం నుంచి నిప్పాళ, మురారి వారి మండపం వద్దకు తీసుకొచ్చారు. మేళ తాళాలు, మంగళవాయిద్యాలు, వివిధ నాట్యాలు చేసే బృందాలు, భారీ ఎత్తున భక్తులకు కనువిందుచేసే అంశాలతో ముందుకు సాగారు. మండపాల వద్ద వేదపండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా ఆలయప్రధార్చకులు డాక్టర్ ఎస్ఎంకె స్వామి నాధన్ గురుకుల్ హోమం పెట్టి పూజలు జరిపి సంకల్పం చేసారు. ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు కోనేటి జగదీశ్వరరావు కుటుంబ సభ్యులు సంకల్పం చేయగా అలాగే అదిథులు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధర్మకర్తల మండలి సభ్యులుతో సంకల్పం చేసి పూజలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు హాజరయ్యారు.

**శాస్త్రోక్త పూజలు - సాగిన గౌరీశంకరుల రథాలు**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించబడుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆరవ రోజు రథోత్సవం ఘనంగా విజయవంతంగా సాగింది.


శ్రీకాళహస్తిలో రథోత్సవం దృశ్యం


వేమూరు ఉజ్వల (ఫైల్)

## ఆస్ట్రేలియాలో విషాదం తెలుగువైద్యురాలు మృతి

**- ట్రెక్కింగ్‌కు వెళ్లి కాలుజారి లోయలో పడి మృత్యువాత**

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆస్ట్రేలియాలో తెలుగు వైద్యురాలు మృతి తీవ్ర విషాదం నింపింది.. తన స్నేహితులతోకలిసి సరదాగా గడిపేందుకు ట్రెక్కింగ్‌కు వెళ్లిన యువ వైద్యురాలు ప్రమాదవశాత్తూ లోయలో పడి మృతిచెందింది.. వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లాకు చెందిన వేమూరు ఉజ్వల (23) ఆస్ట్రేలియా గోల్డ్ కోస్ట్‌లోని బాండ్ విశ్వవిద్యాలయంలో ఎంబిబిఎస్ పూర్తి చేసింది. ప్రస్తుతం రాయల్ బ్రిస్బేన్ ఉమెన్స్ హాస్పిటల్‌లో ఆమె పనిచేస్తుంది. మార్చి 2న సరదాగా తోటి స్నేహితులతోకలిసి ట్రెక్కింగ్‌కు వెళ్లారు.. ప్రమాదవశాత్తూ కాలుజారి లోయలోపడి మృతిచెందింది.. అనుకోకుండా జరిగిన ఈ సంఘటనలో ఉజ్వల మరణించటం తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చింది. ఉజ్వల తల్లిదండ్రులు వేమూరు వెంకటేశ్వర రావు, మైధిలి కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలోనే స్థిర పడ్డారు. కాగా,. ఉజ్వల అంత్యక్రియల నిమిత్తం శనివారం ఆమె భౌతికకాయాన్ని ఉంగుటూరు మండలం ఎలుకపాడులోని అమ్మమ్మ, తాతయ్యల ఇంటికి తీసుకొస్తున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటన గ్రామంలో విషాదం నింపింది.

## విఐపిల సేవలో దేవాదాయశాఖ అధికారులు: తిరగబడ్డ భక్తులు

**లింగోద్భవ అభిషేకంలో సమన్వయ లోపం**

**శ్రీకాళహస్తి,మార్చి 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో రోజు రోజుకు సామాన్యభక్తుల పరిస్థితి దయనీయంగా మారుతుంది. ముఖ్యంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో లింగోద్భవ అభిషేకం ఏ ఏడాది కా ఏడాది వివాదాస్పదంగా మారుతుంది. అదే శనివారం వేకువజామున జరిగిన లింగోద్భవ అభిషేకం దర్శనం సందర్భంగా చోటు చేసుకుంది. సుమారు అర్ధగంట పాటు స్థుపద మండపం వద్ద గల దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు. ఇక్కడ ఓ పోలీసు అధికారి ఓవర్ యాక్షన్‌తో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రతి ఏడాది 'లింగోద్భవ అభిషేకం' దర్శనానికి సంబంధించి ఆలయాధికారులు జాగ్రత్తలు తీసుకోవటం లేదు. దాంతో ఉత్సవాలన్ని విజయవంతంగా నిర్వహించినప్పటికి లింగోద్భవ అభిషేకం దర్శనం సందర్భంగా విమర్శలు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. శనివారం వేకువ జామున లింగోద్భవ అభిషేకానికి సంబంధించి అధికారుల మధ్య సమయస్ఫూర్తి, సమయ పాలన లేనందువల్ల భక్తులు తిరగబడ్డారు. విఐపిల సేవలో తరించారు. దాంతో భక్తులు తిరగబడ్డారు. ఇఓ డౌన్ డౌన్, విఐపిలు ఎవరు? ఇఓ బయటకు రావాలి! ఆలయం విఐపిల కోసమేనా? అంటూ నినాధాలు చేసారు. ఓం నమ:శివాయ: హర హర మహాదేవ అంటూ నినాదాలు చేసారు. అసలు ఏం జరిగిందంటే సాధారణంగా ప్రతి ఏడాది మహాశివరాత్రి పర్వదినాన శివయ్య నందివాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తారు. వేకువ జాము 2గంటల సమయంలో స్వామి అమ్మవార్లు ఆలయానికి చేరారు. సాధారణంగా స్వామి అమ్మవార్లు వచ్చినపుడు లోపల ఉన్న భక్తులందరిని బయటకు పంపి శుద్ది చేసి తరువాత లింగోద్భవ అభిషేకానికి అనుమతిస్తారు. అయితే శుక్రవారం రాత్రి క్యూలైన్లలో నిండుగా భక్తులు ఉండగా వారికి బయటకు పంపలేదు. ఇక లింగోద్భవ అభిషేకానికి నాల్గవ గేటు నుంచి అనుమతిస్తారని తెలుసుకున్న భక్తులు గుమిగూడారు. అయితే అక్కడ డ్యూటీలో ఉన్న ఓ పోలీసు అధికారి ప్రధాన తలుపులు మూసివేసారు. దాంతో భక్తులు తిరగబడ్డారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాల సమయంలో అధికారుల మధ్య సమన్వయ లోప స్పష్టంగా కనబడుతుంది.

## పులికాట్ సరస్సు ముఖద్వారం పూడికతీత పనులకు శ్రీకారం

**- శ్రీహరికోట సమీపంలో పులికాట్‌ను పరిశీలించిన తిరుపతి ఎంపి, కలెక్టర్, ఎమ్మెల్సీ**


పులికాట్ సరస్సులో పడవలపై వెళుతున్న తిరుపతి ఎంపి, కలెక్టర్, ఎమ్మెల్సీ

**- వర్చువల్ పద్ధతిలో 12న సిఎంచే ప్రారంభం**

**తడ, మార్చి 9 ప్రభాతవార్త** ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో 600 చదరపు కిలోమీటర్లు విస్తరించిన పులికాట్ సరస్సు పూడికతీత పనులకు మరోసారి శ్రీకారంచుట్టారు. గతంలో ఈ పనుల ప్రారంభం పలుసార్లు వాయిదా పడ్డాయి. రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు రూ.130 కోట్లను ఇందుకోసం వెచ్చించినట్లు గతంలో ప్రకటించి ఉన్నారు. బంగాళాఖాతం, పులికాట్ సరస్సు కలిసేచోట ముఖద్వారం పూడిక తీత చేయిస్తే వేసవి కాలంలోను పులికాట్‌లో సమృద్ధిగా నీళ్లు నిలిచి వేలాది మత్స్యకార కుటుంబాలకు ఉపయోగం కలుగుతుందని ఈ ప్రాజెక్టును తీసుకొచ్చారు. ఎన్నో దశాబ్దాల కల ఇది. అయితే కొన్ని అభ్యంతరాల కారణంగా పలుమార్లు శంఖుస్థాపన జరగలేదు. గతం ఏడాది నవంబర్ 21న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతి జిల్లా తడ మండలం మాంబట్టు నుంచి ఈ ముఖద్వారం పనులకు శంఖుస్థాపన చేయాల్సి ఉంది. అన్ని ఏర్పాట్లు జరిగిన తర్వాత భారీవర్షంతో ఆ కార్యక్రమం రద్దయింది. మళ్లీ ప్రస్తుతం ఈ నెల 12న ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా పూడికతీత పనులకు శంఖుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీషా, ఎంఎల్‌సి మేరిగ మురళీధర్‌లు ప్రకటించారు. వారు ప్రత్యేక పడవల ద్వారా శ్రీహరికోట తీరప్రాంతానికి వెళ్లి పనులు జరిగే ప్రదేశాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పులికాట్ పూడిక తీత పనులతో సరస్సు సమీపంలోని పులికాట్ జాలర్లు, ఇతర మత్స్యకారులకు ఎంతో ఉపయో గపడు తుందని వీరు పేర్కొన్నారు. ఈ పనులు ఈ సారి ఎటువంటి అవాంతరం లేకుండా ప్రారంభం కావాలని, ముఖ్యంగా తడ మండలంలోని 16 జాలర్ల కుప్పాల వారు కోరుకుంటున్నారు. మత్స్యకార కుటుంబాల ముఖాలలో చిరు నవ్వు లక్ష్యంగా పులికాట్ సరస్సు ముఖద్వారం పూడికతీత పనులు ఉంటాయని తిరుపతి ఎంపి ఎం.గురుమూర్తి అన్నారు. ముఖద్వారం పూడికతీత ద్వారా జాలర్లకు ఉపాధితో పాటు ఈ ప్రాంతం పర్యాటక రంగ అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీషా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ చెప్పారు. గూడూరు, సూళ్లూరుపేట ఆర్డీఓలు కిరణ్‌కుమార్, చంద్రముని, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు, ఎస్ఐలు శంకర నారాయణ, విజయకుమార్, ఇతర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఓటమి జీవిత పాఠాన్ని నేర్పుతుంది

**- మహిళలు తమను తాము నమ్ముకోవాలి - తెలుగు సినీ పరిశ్రమ నన్ను నటిగా నిలబెట్టింది**
**- సినీ నటి రాధిక శరత్‌కుమార్ - ఎఎన్‌యులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ ం**


సినీనటి రాధికకు విశిష్ట మహిళా ప్రతిభా పురస్కారాన్ని అందించి సత్కరించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 9,ప్రభాతవార్త :** నేటి సమాజంలో గెలుపోటములు సహజమని ఓటమి చాలా మందికి జీవిత పాఠాన్ని నేర్పుతుందని ప్రముఖ సినీ నటి రాధిక శరత్‌కుమార్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా మహిళా అధ్యాయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో రాధిక శరతకుమార్ కు 2024విశిష్ట మహిళ ప్రతిభా పురస్కారాన్ని విసి ఆచార్య రాజశేఖర్ అందజేశారు. ముఖ్యఅతిధిగా పాల్గొన రాధిక మాట్లాడుతూ మహిళలు తమను తక్కువ అంచనా వేసుకోవద్దని తమపై నమ్మకం ఉంచుకోవాలన్నారు. జీవితంలో స్థిరపడాలనే భావన ఉన్నప్పుడు నిరంతరం శ్రమిస్తే విజయాలు సాధ్యమవుతాయని సూచించారు. తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని వాటిని తట్టుకొని నిలబడి నేను ఈ స్థితిలో నిలిచారని వెల్లడించారు. నన్ను నేను నమ్ముకుంటూ నేను చేసే వృత్తిని నమ్ముకున్నానని ఆ వృత్తి నన్ను ఈ స్థాయికి తెచ్చిందని గుర్తుచేశారు. మహిళలు గోడవంటి వారని ఏదైనా సాధించే సత్తా వారిలో ఉంటుందన్నారు. అయితే అందరూచేసేపని చేయొద్దని పురుషుడు ఏదైతే సాధించలేడో అది మహిళలు సాధించి చూపించాలన్నారు. పనిని నమ్ముకున్న వాళ్ళు ఎప్పటికి నష్ట పోరని సూచిం చారు. విజేతలు ఎంతమంది ఉన్నా వారు విజేతలుగా పరిగ ణించ బడుతు న్నారంటే వారు శ్రమిం చిన వారేనని, విజేతలు గురించి చెప్పుకోవడం కంటే నిరంతరం కష్ట పడితే ఆ విజయాలు మిమ్ములను ఉన్నత శిఖ రాలవైపు నడిపిస్తా యన్నారు. ముఖ్యంగా మహిళలు ఆత్మవిశ్వాసాన్ని ఎప్పటికీ కోలో ్పవద్దన్నారు. తెలుగు సినీ పరిశ్రమ తనను నటిగా నిలిపిందని తెలుగుతోపాటు, తమిళం, మళయాళం, హిందీ భాషల్లో ఎన్నో చి త్రాల్లో తాను నటించానని పేర్కొన్నారు. వాటితోపాటు టివి సీరియల్లోనూ నటించినట్లు పేర్కొన్నారు. తెలుగులో ఏఎన్నార్, శోభన్‌బాబు, చిరంజీవి అంటే తనకు అభిమానమని చిరంజీవిని ఫైటింగ్ ఫ్రెండ్‌గా భావిస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న తెలుగు హీరోల్లో జూనియర్ ఎన్టీఆర్‌ను అభిమానిస్తానని ఆయన చిత్రాలు ఎక్కువగా చూస్తానన్నారు. నటనలో ఈజ్ ఉన్న హీరోగా ఎన్టీఆర్ ఎదిగారన్నారు. చాలామంది సినీ ఇండస్ట్రీకి రావాలని కోరుకుంటారని ప్రభాస్‌గా, మహేష్‌లాగా నటించాలని ఇలా ఎన్నో కోరికలు ఉన్నా కూడా ఈ స్థాయికి వచ్చి నిలబడాలంటే నిరంతర శ్రమ అనేది తప్పకుండా ఉండాలన్నారు. తనను గుర్తించి నాపై అభిమానం చూబుతూ విశిష్ట మహిళా ప్రతిభా పురస్కారాన్ని అందించిన ఆచార్యన నాగార్జున విశ్వవిద్యా లయానికి సర్వదా రుణపడి ఉంటానని విసి ప్రొఫెసర్ రాజశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విసి రాజశేఖర్ మాట్లాడుతూ సమాజంలో విశిష్ట మహిళలను గుర్తించి సనా ్మనించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.

## రూ.4.8 కోట్లతో కసాపురం ఆర్‌యుబికి ప్రతిపాదనలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 9 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు పట్టణం నుంచి ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కసాపురం వెళ్లే మ ఆర్గంలో ప్రజల సౌకర్యార్థం రైల్వే శాఖ కొత్తగా రోడ్ అండర్ బ్రిడ్జి (ఆర్‌యుబి) నిర్మాణానికి రూ.4.8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణానికి ప్రతిపాదనలను రూపొందించి రైల్వే ఉ న్న తా ధ ి జ కా ర ు ల ఆమోదం నిమిత ంత పంపినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నాటి బొంబాయి- మద్రాసు- బొంబాయి ప్రధాన రైలు వర్గాన్ని మద్రాస్ సదరన్ మరాఠా(ఎంఎస్ఎం) రైల్వే కంపెనీ సంస్థ 1871లో ఈ మార్గాన్ని నిర్మించే సమయంలో.. ఈ ప్రాంతం లోతట్టు ప్రాంతం కావడంతో ఎగువన నుంచి వచ్చే నీటి ప్రవాహంతో రైలు మార్గానికి ఎలాంటి విపత్తు రాకుండా ఈ వంతెనను నీటి ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని మాత్రమే ఏర్పాటు చేశారు. కాలక్రమేనా ఈవంతెన గుంతకల్లు- కసాపురం-పత్తికొండ-కర్నూలు రోడ్ మార్గంగా మారిపోయింది. వాస్తవానికి ఈ వంతెన రైల్వే ఇంజినీరింగ్ నిబంధనల ప్రకారం ఆర్‌యుబి కాదు. నిత్యం పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం ఉ న్న వంతెన వెడల్పు చేయాలని గత రెండు దశాబ్దాలుగా ప్రజా ప్రతినిధులు రైల్వే శాఖను కోరుతున్న విషయం పాఠకులకు విధితమే.


ముంబై-చెన్నై రైలు మార్గంలోని నీటి ప్రవాహిక వంతెన

తాజాగా స్థానిక ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి జనవరి 31ఈ మేరకు మరోసారి రైల్వే అధికారులను కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. ఇందుకు స్పందించిన రైల్వే అధికార యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం/మున్సిపల్, రైల్వే అధికారులు సంయుక్తంగా పరిశీలనలు, సర్వే నిర్వహించి రూ.4.8 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రస్తుతం ఉన్న వంతెన/రోడ్ పకప్కన నుంచి కొత్తగా ఆర్‌యుబి నెంబర్ 871ని నిర్మించేందుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి పై అధికారుల అనుమతులకై పంపారు. అనుమతులు రాగానే వంతెన నిర్మాణానికి సంబంధించిన పనుల ప్రక్రియను చేపడతామని సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు.

## అంగరంగవైభవంగా నేడు ఆదిదంపతుల కళ్యాణోత్సవం

**శ్రీకాళహస్తి, మార్చి 9 ప్రభాతవార్త** నేటి రాత్రి ఆదిదేవుని కళ్యాణోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించనున్నారు. అందుకు దేవస్థానం సమాయత్తమౌతోంది. ఈ ఉత్సవానికి కనీసం లక్షమందికి పైగా భక్తులు పాల్గొంటారని అంచనా. అయితే గత కొన్నేళ్ళుగా బాల్యవివాహాల రభస కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ఆటంకంగా మారింది. అయితే ఈ ఏడాది బాల్యవివాహాలు గ్రామాల్లో జరుగుతున్నాయి కాబట్టి అక్కడ ప్రజల్ని చైతన్యవంతుల్నిచేయటానికి స్వచ్ఛందసంస్థలు, జిల్లా అధికారులు ప్రయత్నిస్తున్నారు. అంతేకాక శివరాత్రిలో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి వచ్చే భక్తుల్ని ఇబ్బంది పెట్టవద్దంటూ ఇటీవల పలు మార్లునిర్వహించిన సమీక్షా సమావేశాల్లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అధికారుల్ని కోరారు. బాల్య వివాహాల గందరగోళంతో అసలు స్వామి అమ్మవార్ల వివాహాలకు వచ్చే భక్తుల సంఖ్య తగ్గిపోతుందని ఆయన వ్యాఖ్యానించటం గమనించదగ్గ విషయం. బాల్యవివాహాలను అరికట్టండి కాని ఉత్సవాలకు వచ్చే భక్తుల్నిభయభ్రాంతుల్ని చేయవద్దంటూసూచించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే అతి పెద్ద ఉత్సవాల్లో స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవం ఒకటి. కొన్ని శతాబ్దలుగా నిర్వహిస్తున్న కైలాసనాధుని కళ్యాణోత్సవాలు ఇటీవల బాల్యవివాహాల ముసుగులో పూర్తిగా పోలీసు కనుసన్నల్లో నిర్వహించునున్నారు. అంతేకాక కొన్ని శతాబ్దలుగా ఇక్కడ పెండ్లిమండపం వద్ద జరుగుతున్న కళ్యాణోత్సవాలకు సంబందించి దేవస్థానం నిర్వాహకులు వివాదాలు మొదలైనప్పటి నుంచి ఒక్కటే సమాధానం. తాము స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవాలు కొన్ని దశాబ్దలుగా నిర్వహిస్తున్నామని బాల్య వివాహాలు అనుమతించడం లేదని ప్రోత్సాహించడంలేదని స్పష్టం చేస్తున్నారు.
ఆర్ధిక స్తోమత లేనందువల్లనే దేవుని పెళ్ళితో వివాహాలు.

**పేదరికంతోనే దేవుని పెళ్ళితో వివాహాలు:**
సామాన్యులుశ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలు వ్యవసాయక ప్రధానమైనవి. పది సంవత్సరాలకు పూర్వం పరిస్దితులు పరిశిలిస్తే కేవలం నాలుగైదువందల వివాహాలు ఇక్కడ జరిగేవి. అంతకుముందు పకిశిలిస్తే దేవుడి పెళ్ళితో కొందరు ప్రేమికులు దొంగ పెళ్ళిళ్లు మొక్కులు కలిగిన వారుగాని నిరుపేదలు వివాహాలు జరుపుకునేవారు. అయితే గత పదేళ్లగా కరువు కాటకాలు, మారుతున్న సామాజిక పరిస్దితులు, మీడియా ప్రభావం పిల్లలపై అధికంగా పడడంతో తల్లిదండ్రులు తమ బిడ్డలను సురక్షితంగా అత్తవారింటికి పంపడానికి చొరవ చూపుతున్నారు. గతంలో నాలుగైదు సంవత్సరాలు విపరీతంగా వివాహాలు జరగడానికి ఆర్ధికపరిస్దితి ప్రదానకారణమని చెప్పవచ్చును. అయితే వివాహాలకు సంబందించి దేవస్దానం ఎలాంటి రిజిస్టర్ నిర్వహించడం లేదు. స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవంలో కళ్యాణం జరుపుకోవాలని పిలుపునివ్వడం లేదు. కాని హిందూ సాంప్రదాయం మేరకు పురాతన కాలం నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలు, నమ్మకంతో స్వామి అమ్మవార్ల శుభగడియలు శుభప్రదమని పలువురు భావిస్తున్నారు. అందుకే తమ పిల్లలకు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సంధర్భంగా వివాహాలు జరుపుకుంటారు. కాని ఇటీవల ఈవ్యవస్త విమర్శల పాలయింది. దీంతో దేవస్దానం కూడా అపవాదు నుంచి ఎలా తప్పించుకోవాలనే మీమాంసతో తన వంతు చర్యలు తీసుకుంటుంది.



సాంప్రదాయ ముసుగులో ఎక్కడా పలువురు బాల్యవివాహాలను నిర్వహిస్తున్నారన్న విమర్శలు చోటు చేసుకున్నాయి. వీటిని అరికట్టాల్సి న భాద్యత పోలీసు రెవెన్యూ యంత్రాంగాలదే అని మానవహక్కుల కమీషన్ కూడా అభిప్రాయపడింది.

కైలాసనాధుని కళ్యాణోత్సవానికి ఈ బాల్యవివాహాలు జరుగకుండా భారీ ఎత్తున పోలీసులు మోహరిస్తున్నారు. వాస్తవంగా ప్రస్తుతం బాల్యవివాహాలు స్వామి అమ్మవార్ల కళ్యాణంతో కాదు గ్రామాల్లోని దేవాలయాల్లోనే జరుగుతున్నాయి.

# తిరుమల సమాచారం

## పురుషమృగవాహనంపై కపిలేశ్వరుడు



**తిరుపతి,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** కపిలేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం సోమస్కంధమూర్తి పురుషమృగ వాహనంపై శైవభక్తులకు దర్శనమిచ్చాడు. ఉదయం వాహనంపై అధిరోహించి ఆలయ మాఢవీధుల్లో భక్తులను కటాక్షించాడు. ఓంనమ:శ్శివాయ నామస్మరణతో ఆలయం మారోమోగింది. వాహనాల ముందు భక్తజన బృందాల కోలాటలు, చెక్కభజనలు వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. ఈ వాహనసేవల్లో ఆలయ డిప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఎఈఓ సుబ్బరాజు, ఆలయ సూపరింటెండెంట్ భూపతి, ఆలయ అర్చకులు ,ఆలయ ఇన్‌స్పెక్టర్‌లు రవికుమార్, బాలకృష్ణ, భక్తులు పాల్గొన్నారు. నేటితో కపిలేశ్వరుని బ్రహ్మోత్సవాలు ముగుస్తున్నాయి.

## శ్రీవారి అనుగ్రహంతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**- జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్‌సిన్హా**



**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు, జమ్మూకాశ్మీర్ ప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ఆ రాష్ట్ర గవర్నర్ మనోజ్‌సిన్హా తెలిపారు. శనివారం ఉదయం తిరుమల ఆలయంలోనికి కటుంబసభ్యులతో కలసి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభం మొక్కారు. టిటిడి డిప్యూటీ ఇఒ పి.హారీంధ్రనాథ్ స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో మాజీక్రికెటర్ గౌతమ్‌గంభీర్

**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణా కటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో మాజీక్రికెటర్ గౌతమ్ గంభీర్, తెలుగురాష్ట్రాల ఆదాయపుపన్నుశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మధుస్మిత, మద్రాసు లెఫ్టినెంట్ జనరల్ కరంబీర్‌సింగ్ ,సినీ దర్శకుడు గోపీచంద్ మలినేని తదితరులు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తిరు మలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## శ్రీవారిని దర్శించుకున్న తారకరత్న కుటుంబం



**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం దివంగత సినీనటుడు తారకరత్న కుటుంబం దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన తండ్రి మోహనకృష్ణ కుటుంబసభ్యులు ఆలయం వద్దకు విచ్చేశారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నేడు అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై నేడు ఆదివారం ఉదయం 18వ విడత అయోధ్యఅఖండపారాయణం జరగనుంది. ఉదయం 156 శ్లోకాలు నిరంతరాయంగా పండితులు పారాయణం చేయనున్నారు. ఈ అఖండపారాయణంలో 26వ సర్గనుండి 30వసర్గ వరకు 156 శ్లోకాలు, యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు వేదపండితులు పఠించనున్నారు.

రెండువేల ఇరవైమూడులో వర్షాభావ పరిస్థితుల కారణంగా కర్ణాటకలో అత్యంత తీవ్రమైన నీటి ఎద్దడి నెల కొంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య నివాసంలో కూడా వాటర్ ట్యాంకర్లతో నీరు రవాణ చేయాల్సిన పరిస్థితి దాపురించింది. బెంగుళూర్‌లో ఒకప్పుడు 7వందల నుంచి 8వందల వరకు తీసుకునే ట్యాంకర్ ధర నీటి కొరత కారణంగా 15 వందల నుంచి 18 వందలకు పెరిగింది. నీరు ప్రకృతి ప్రసాదం. మానవ నాగరికత జలంతో ముడిపడి ఉంది. నీటిని కొత్తగా సృష్టించలేం. నీటి వనరులు కాలుష్య కాసారాలుగా మారినాయి. తాగునీటి ఎద్దడి గండం నుంచి తప్పించుకోవాలంటే జలసిరులతో రాజకీయాలు చేయడం మానుకోవాలి. బహుళార్థక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ చేసే (శవపరీక్ష) ఆధారంగా గణన చేసి ప్రయోజనం వ్యయ నిష్పత్తికి (బిసిఆర్) పరిమితం చేసి పంచభూతాల్లో ఒకటైన జలం విలువను కించపరచడం తగదు. జలమే జీవమన్న స్పృహ ప్రతి ఒక్కరిలో రావాలి. ఎండలు ముదురుతుండడంతోనే తెలుగు రాష్ట్రాలలో గొంతులు ఎండుతున్నాయి. రిజర్వాయర్లు, భూగర్భజలాలు అడుగంటి తరిగిపోతున్నాయి. ఖమ్మం జిల్లాలో గత ఏడేళ్లుగా ఏ నీటిఇబ్బందులు ఎదుర్కొని రైతాంగం వరిపైరు ఎండి మాడిపోవడంతో పొట్ట దశలో ఉన్న వరిపంట కాపాడటానికి పాలేరు జలాశయంపై దండెత్తి గేట్లు ధ్వంసం చేసి ఎత్తినీటి విడుదల చేసుకొనడం తీవ్రకలకలం రేపింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా తాగునీటి సాగునీటి గండం పాలకులను ఇరుకున పెడుతున్నది. హైదరాబాద్, విశాఖపట్నం కర్నూల్ అనంతపురం, నిజామాబాద్ ఆదిలాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ముప్పైఏడు పట్టణ, నగరాల్లో తాగునీరు కొరత మెడపై కత్తిలా వేలాడుతోన్నది.

# తెలుగు రాష్ట్రాలకు జల 'గండం'

'నీళ్ల లేని ఎడారిలో కన్నీళ్ళైనా తాగి బ్రతకాలి " సి. నారాయణరెడ్డి అన్నట్లు వేసవి వాకిట్లోనే జనం తాగు నీటికి మైళ్ళు నడిచే పరిస్థితి దాపురించింది. భారతదేశం మొత్తం దాహార్తిలో ఉంది. తెలుగురాష్ట్రాలలో జలాశయాలలో నీరు నిండుకోవడం మరోవైపు భూగర్భజలాలు పాతాళంలోకి పడిపోవడంతో కోటి 43లక్షల మంది ఉభయ రాష్ట్రాలలో తాగునీటి కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా కాంపోజిటివ్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ 2018లో వెల్లడించిన నివేదిక ఇప్పుడు యథార్థం అని కళ్లకుకట్టినట్లు మనకు అనుభవపూర్వకంగా తెలుపుతోంది. దేశచరిత్రలోనే అత్యధిక తాగు నీటి సంక్షోభాన్ని 2024వేసవి నుంచి చవిచూడబోతున్నామని వారి నివేదిక తెలిపింది. రక్షిత మంచి నీరు లభించక దేశంలో రెండులక్షల మంది ఏటా మరణిస్తారని వారు నివేదికలో పేర్కొన్నారు. దేశంలో 60కోట్ల మంది తాగునీరు దొరకక మలమలా డిపోతారని భవిష్యత్ చిత్రీకరణ చేశారు. ప్రభుత్వాలు తేరుకోవాలని లేకపోతే 2025 నాటికి కోట్లాది మంది తీవ్రమైన నీటి ఎద్దడిబారిన పడి జీవన్మరణ సమస్య ఎదుర్కొంటారని ఆ సంస్థ హెచ్చరికలు చేసింది. ముఖ్యంగా భూగర్భజలాల నీటి మట్టాలు ప్రమాదకరంగా పడిపోకుండా చర్యలు చేపట్టాలని తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలవైపు రైతులను మళ్ళించాలని ప్రభుత్వాలకు సలహాలు ఇచ్చింది. విద్యుత్ రాయితీలు, సాగు నీటిరాయితీలపై పునఃసమీక్ష చేసుకోవాలని లేకపోతే ఇప్పటికే ప్రపంచంలో 180 దేశాలలో రక్షిత మంచినీటి వాటా సూచికలో 141స్థానంలో ఉన్న భారత దేశం మరింత దిగజారేపరిస్థితి నెల కొంటుంది. తెలుగు రాష్ట్రాలలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. అందుబాటులో ఉన్న నీటి నిల్వలలో దాదాపు 73శాతం కలుషితమైన నీరే మన చుట్టు ఉంది. దీనికి తోడు కృష్ణాబేసిన్‌లో ఈ యేడు వర్షాపాతం తగ్గడంతో దక్షిణ తెలంగాణ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కర్నూల్, ఉమ్మడిప్రకాశం, ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో నీటి కటకట ఫిబ్రవరి రెండో వారం నుంచి ఏర్పడింది. 2023అక్టోబర్ 6న కృష్ణా నదియాజమాన్య బోర్డు త్రిసభ్యకమిటీ సమావేశంలో ఈ యేడు

భాగ్యనగర్ భాస్కర్‌కుమార్

కృష్ణాజలాలను సాగునీటికి వినియోగించకూడదని తీర్మానం చేసినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులను నియంత్రించలేకపోయింది. ఫలితంగా ఇప్పటికే 51 టిఎంసిలను కృష్ణాబేసిన్ బయటకు తరలించడంతో తాగునీటి కటకట మొదలైంది, కర్నూల్ జిల్లా గోనెగండ్ల మండలంలోని హెచ్‌కైరావడి గ్రామంలో తీవ్రనీటి ఎద్దడి ఉండటంతో అక్కడి సర్పంచ్ సువర్ణమ్మ కూడా గ్రామం విడిచి వలసవెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. గ్రామ అవసరాల



కోసం హంద్రీనదిలో వేసిన తొమ్మిది బోర్లలో ఐదు ఎండిపోయాయి. మిగిలిన నాలుగు బోర్లు రోజుకు గంటకంటే ఎక్కువ నీటిని తోడుకోలేని పరిస్థితి దాపురించింది. ఈ గ్రామంలో ఆరు వేల జనాభా వుంటే ఫిబ్రవరి రెండోవారం నుంచే నాలుగు రోజులకొకసారి తాగునీటిని విడుదల చేస్తున్నారు. జిల్లా పంచాయతీ అధికారులు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తక్షణమే సమస్య పరిష్కరించాలనుకున్నా నీటివనరుల లభ్యత ఇబ్బందిగా మారింది. కృష్ణా జిల్లా కూడా తాగునీటి సమస్య పరిష్కారం కోసం జడ్పీచైర్‌పర్సన్ ఉప్పాల హారికతో కలిసి కలెక్టర్ పి రాజాబాబు తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రాంతాలలో పర్యటించి సమస్య పరిష్కారం కోసం కార్యాచరణ చేస్తున్నారు. బంటుమిల్లి మండలం మల్లేశ్వరం మెగా రక్షిత మంచినీటి చెరువు కృత్తివెన్ను మండలం శీతనపల్లి మెగా రక్షిత మంచినీటి చెరువు, పల్లెపాలెం చెరువులపై విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసి సాగునీటికి వినియోగించడంతో తాగునీరు అందక ప్రజలు దాహార్తితో విలవిలలాడుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధిలో పంచాయతీ చిన్న అగ్రహారం ఆదివాసిలు తాగునీటికి అల్లాడిపోతున్నారు. కిలోమీటర్లు పొలాలగట్లపై నడిచి దూరంగా ఉండే ఊటగెడ్డకు పోయి నీళ్లు తెచ్చుకుంటున్నారు. సత్యసాయి జిల్లా ఆగళి మండలంలో ఆరునెలలుగా ఎన్టీఆర్ సుజల స్రవంతి నీరు రాకపోవడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. ఇనగలూరులో తాగునీటిసమస్య తీవ్రంగాఉంది. వేసవి ప్రారంభంలోనే సత్యసాయి జిల్లా మడకశిర మండలంలోని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తీవ్రమవుతోంది నీకంతాపురం, దాసప్పపాళ్యం కదిరేపల్లి, కంబాలపల్లి, వైబీహళ్ళీ కోడిగానిపల్లి, టిడిపల్లి, డిరామగిరి అచ్చంపల్లి యురంగాపురం గ్రామాలలో తీవ్రవర్షాభావ పరిస్థితి కారణంగా భూగర్భజలాలు బాగాతగ్గాయి. చాలా గ్రామాలలో బోర్లు కూడా ఎండిపోయాయి. బిందెడు నీటి కోసం చాలా సేపు వేచి వుండాల్సి వస్తున్నది. పెనుకొండ పట్టణంలో తాగునీటి కొరత బాధను చూడలేక ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శితెలిపారు. శ్రీశైలం నాగార్జునసాగర్ జలాశయాలలో నీరు అడుగంటడంతో హైదరాబాద్ మహానగరంతోపాటు మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల్లో కూడా తాగునీటికి ఇబ్బంది నెలకొంది. నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 518 అడుగుల మేరకు నీటి మట్టం ఉన్నది. ఎన్ఎస్‌పిలో డెడ్‌స్టోరేజి లెవల్ 510 అడుగులకు చేరితే హైదరాబాద్ నీటి సరఫరాపై ప్రభావం చూపుతుంది. సాగర్ ఫోర్‌షోర్‌లో అత్యవసర మోటార్లు ఏర్పాటు చేసి తాగునీరు హైదరాబాద్‌కు అందించాల్సి వుంటుంది. జూన్‌లో వర్షాకాలం మొదలవుతుంది. నాగార్జునసాగర్‌కు జులై ఆగస్టులో వరద వచ్చే అవకాశం ఉంటుంది. అంటే వచ్చే ఆరునెలలు ప్రస్తుతం ఉన్ననీటితో దాహార్తి తీర్చుకోవడం దక్షిణ తెలంగాణ జిల్లాలకు కష్టమే. జూరాలనుంచి 0.4 టిఎంసి తాగునీరు, రామనపాడు నుంచి 0.208టి.ఎం.సి శ్రీశైలం ఎల్లవేరు రిజర్వాయర్ నుంచి 1.765టి. ఎం.సిలు, పాలేరు రిజార్వాయర్ నుంచి 1.443 టిఎంసిలు, ఉదయసముద్రం నుంచి 0.35, అక్కమ్మపల్లి నుంచి 7.584, పెండ్లిపాక నుంచి 0.0191టిఎంసిలు మొత్తం 11.769 టిఎంసిలు తాగు నీరు అవసరం ఉంది. దీనికోసం పొరుగున ఉన్న కర్ణాటక నుంచి నీరు తెచ్చుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారు. ఆ దిశగా చర్యలు కూడా చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం భీంపూర్, బొజ్జ కొలాంగూడలో గిరిజనులు తీవ్రంగా తాగునీటి ఇబ్బంది పడుతున్నారు. తాంశి తలమడుగు బేలా ఏరియాలో కూడా భూగర్భజలాలు అడుగంటాయి. ఎస్సారెస్పీలో కూడా నీరు అడుగంటడంతో ఉత్తర తెలంగాణలో నీటి ఎద్దడి దశాబ్దం తరువాత మొదలైంది. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంతో అందులో నిల్వ ఉన్న 11 టిఎంసిల నీటిని కిందికి వదిలారు. అదే విధంగా అన్నారం బ్యారేజి, సుందిళ్ల బ్యారేజి నుంచి కూడా నీటిని వదిలిలేశారు. ఎల్లంపల్లిలో 11టి.ఎం.సి నీరు ఉంది పెద్దపల్లికి రోజు 120 ఎంఎల్‌డి, మంచిర్యాల పట్టణం 80 ఎంల్‌డి, ఇది కాకుండా గ్రామాలకు మిషన్ భగీరథ కోసం సరఫరా చేయడం కూడా ఇబ్బందిగా మారింది. కరీంనగర్, జగిత్యాల జిల్లాలో తాగునీటి ఎద్దడి మొదలైంది. ఓదెల జూలపల్లి, కాల్వా శ్రీరాంపూర్, చిన్నరాతుపల్లి, శనిగరం, ఉప్పుల, కమలాపూర్, జమ్మికుంట, హుజురాబాద్, రేగొండ, భూపాలపల్లి, పరకాల బెల్ట్‌లో తాగునీటి సమస్య మొదలైంది. మార్చి మొదటివారం లోనే ఉత్తర తెలంగాణలో 3907 హబిటేషన్‌లలో ట్యాంకర్లతో నీటిని రవాణ చేస్తున్నారు. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో బావులను వ్యవసాయ బావులను అద్దెకు తీసుకొని గ్రామీణుల తాగునీటి అవసరాలు తీర్చేందుకు మిషన్‌భగీరథ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దక్షిణ తెలంగాణతోపాటు హైదారాబాద్ దాహార్తి తీర్చడానికి అలమట్టి నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి నీళ్ల తెప్పించుకుంటామనే ధీమా నానాటికి సన్నగిల్లుతోంది. బెంగుళూర్ నగరంతోపాటు కర్ణాటక రాష్ట్రంలో నానాటికి నీటిసమస్య పెరిగిపోతున్నది. నీటి ఎద్దడి కారణంగా ఇప్పటికే స్కూళ్ళు, కోచింగ్‌సెంటర్లు మూసేసిని ఆన్‌లైన్ విధానంలో క్లాస్‌లు నిర్వహిస్తున్నారు. బెంగూళూర్‌లో నీటిని కార్లు కడగటానికి గార్డెనింగ్‌కు నిర్మాణ పనుల క్యూరింగ్‌కు, వాటర్ పౌంటెన్లకు రోడ్ల నిర్మాణంకు ఉపయోగించకూడదని నిషేధం విధించింది. ఒకవేళ ఎవరైనా నిషేధంను ఉల్లంఘిస్తే ఐదువేల రూపాయల జరిమాను ప్రకటించింది. బెంగుళూర్‌లో వేలాది బోర్‌వెల్స్ ఎండిపోయాయి. ●

# 'న్యాయ' రాజకీయం!

పశ్చిమబెంగాల్

ఒక రాజకీయ నాయకుడు పార్టీ మారితే అది ఆశ్చర్యపోవలసిన విషయమేమీ కాదు. కానీ సమాజంలో 'మూడవ పిల్లర్'గాఉండే న్యాయవ్యవస్థకు చెందిన ఒకఉన్నత స్థాయి వ్యక్తి హఠాత్తుగా రాజకీయాల్లోకి ప్రవేశిస్తే? అది సంచలనమేకాదు, అనేక అనుమానాలు కూడా కలిగిస్తుంది. కోల్‌కతాలో అభిజిత్ గంగోపాధ్యాయ్ అనే హైకోర్టుజడ్జిరెండు రోజుల క్రితం తన భవిష్యత్ దిశను మార్చుకుంటూ తీసుకొన్న చర్య దేశం యావత్తు ఆయనపై దృష్టిని కేంద్రీకరించేట్లు చేసింది. గతమంగళవారం ఆయన పదవికి రాజీనామా చేసి, తర్వాత రెండు రోజుల్లోనే గురువారం (7, మార్చి) బిజెపిలో చేరారు. రాజీనామా చేయడం, ఓ రాజకీయ పార్టీలో చేరడం ఆయన వ్యక్తిగత విషయమే కావొచ్చు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఆయన ఇచ్చిన కొన్ని తీర్పులు రాజకీయంగా వివాదస్పదం కావడంతో, ఇప్పుడు చేసిన రాజకీయ అరంగేట్రం అందరికి ఆశ్చర్యం కలిగించింది. రాజకీయ పార్టీలలో అవినీతిపరులు ఎక్కువనీ, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌లో అవినీతి మరింత ఎక్కువనీ ఆయన అభిప్రాయం. గతంలో వివిధ కేసులకు సంబంధించి ఆయన ఇచ్చినతీర్పులు కూడాఅటువంటివే. టిఎంసికి వ్యతిరేకంగా తాను ఎంత పోరాటమైనా చేస్తానని రెండు నెలలక్రితం ఒక సందర్భంలో అన్నప్పుడే ఆయన కదలికలపై చాలామందికి అనుమానం కలిగింది. ప్రధాని మోడీని ప్రశంసిస్తూ కొన్నిసమావేశాలలో ఆయన చేసినవ్యాఖ్యలు అటువంటి అనుమానాలకు బలం చేకూర్చాయి. అంతలోనే ఆయన రాజీనామా చేయడం, బిజెపిలో చేరడం కూడా జరిగిపోయాయి. ఉపాధ్యాయ భర్తీ కుంభకోణంపై గతంలో ఆయన ఇచ్చినతీర్పు చాలా సంచలనం కలిగించింది. ఆ తరువాత కూడా ఆ మూసలోనేఆయన మరికొన్ని తీర్పులు ఇచ్చారు. తృణమూల్ కాంగ్రెస్‌ను, ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఇరుకున పెట్టే విధంగా ఆయన చేస్తున్నవ్యాఖ్యలతో ఏం జరగబోతున్నదో అందరూ గ్రహించినా, ఇంత త్వరగా పదవి నుంచి తప్పుకొని బిజెపిలో చేరతారని ఎవరూ అనుకోలేదనే చెప్పాలి. జస్టిస్ గంగోపాధ్యాయ కోల్‌కతా హైకోర్టులో 2018 మే 2న అడిషనల్ జడ్జిగా చేరారు. తర్వాత రెండేళ్లకే పర్మినెంట్ జడ్జిగా ఆయన పదోన్నతి పొందారు. ఆయన ఇచ్చే తీర్పులు తరచుగా వివాస్పదమైనా, ధైర్యంగా తీర్పులు చెబుతారనే పేరుండడంతో, 'రాజకీయ ఆశ్రయం' రక్షాకవచంగా ఉంటుందని ఆయన భావించిఉండవచ్చుననుకొంటున్నారు. తృణమూల్ కాంగ్రెస్‌లో 'రెండోబాస్'గా ఉన్న అభిషేక్ బెనర్జీతోగలతగాదా వల్లనే అభిజిత్ రాజకీయాలలోకి వచ్చి ఉంటారని కూడా పలువురు భావిస్తున్నారు. మరో ఇద్దరు అరెస్టయితే టిఎంసియే ఇక ఉండదని అభిజిత్ తరచుగా వ్యాఖ్యానించడం అందుకేననీ, వ్యక్తిగతభద్రత పెంచుకొనడానికే రాజకీయాల్లోకి వచ్చారనీ వారు పేర్కొంటున్నారు. జస్టిస్ అభిజిత్ ఇచ్చిన తీర్పుల వల్ల గతంలో పలువురు టిఎంసి నేతలు అరెస్టవడంతో ఒక జడ్జిగా ఆయనకు తగినంత భద్రత ఉన్నా, ప్రమాదం ఎదురవబోతుందనే అనుమానం కూడాఉంది. తృణమూల్ సర్కార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి 14 ఉదంతాల్లో సిబిఐ దర్యాప్తునకు ఆయన ఆదేశించడంతో 'రాజకీయ శత్రువులు' అధికంగా ఉండడంలో ఆశ్చర్యంలేకపోయినా, ఆయనే రాజకీయాల్లోకి ప్రవేశించడం అందరికి ఆశ్చర్యంకలిగిస్తోంది. ముల్లును ముల్లుతోనే తీయాలనే విధానం ఆయనలో ఎక్కువగా కనిపిస్తోంది. ఆయన ఉత్తర్వులకారణంగానే, 2022లో ఉన్నత విద్యాశాఖమంత్రిగా ఉన్న పార్థా ఛటర్జీతోపాటు మరికొందరు అరెస్టయ్యారని చెప్పుకొన్నారు. అవినీతికి వ్యతిరేకంగా జరిపే పోరాటంలో తాను ముందుటానని ప్రకటించిన అభిజిత్ సొంతంగా ఉద్యమం నడిపితే బాగుండేదని కూడా కొందరు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. గతంలో అటువంటి ఉద్యమాలు నడిపిన ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల తర్వాత అధికారంలోకి వచ్చి ఎలా మారారో అందరూ చూస్తూనే ఉన్నారు గనుక అభిజిత్ కూడా అదేదారిలో వెళ్తారని వారు అనుకున్నారు. కానీ ఆయనసొంత ఉద్యమమో, సంస్థనో నడపడంగాక ఏకంగా బిజెపిలో చేరడంతో ఆయనచాలా వ్యూహాత్మకంగానే ముందుకు వెళ్తున్నారని కూడా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. చాలా అత్యున్నతస్థానంలో ఉన్న అభిజిత్ రాజకీయాల్లోకివచ్చి ఎన్నికలలో పోటీచేస్తే దానిప్రభావం ఇతరులపై అధికంగానేపడే అవకాశం ఉంది. గతంలో జస్టిస్‌రంగనాథ్ మిశ్రా, జస్టిస్‌కోకాసుబ్బారావు, జస్టిస్ ఫాతిమా, జస్టిస్ రంజన్ గొగొయ్ వంటి కొందరు కీలక వ్యక్తులు కూడా రాజకీయ ప్రవేశం చేసినా, వారు ఇలా పదవిని మధ్యలోనే వదిలిరాలేదు. తాము అధిష్టించిన పదవులలో రిటైర్ అయిన తర్వాత, కాలక్షేపంగా రాజకీయ ప్రవేశంచేసినావారు ఎక్కువ ప్రభావం చూపలేదు. కానీ అభిజిత్ ఇంకా కొంత సర్వీసు ఉండగానే దానిని త్యజించి రాజకీయాలలోకి రావడంతో ఆయనపై ఎలాంటిఒత్తిడులు పనిచేసి ఉంటాయనే కోణంనుంచి కూడా పలువురు ఆలోచిస్తున్నారు. జడ్జిల వంటి రాజ్యాంగ పదవులనధిష్టించినవారు ఎన్నోఅధికారిక రహస్యాలను గోప్యంగా ఉంచవలసి ఉంటుంది. అందువల్ల వారు రాజకీయాలలోకి రాకుండా ఉండడమే మంచిదని పలువురు నిపుణులు అంటున్నారు. అభిజిత్ వంటి వారు రాజకీయపదవులు పొంది అధికారంలోకి వస్తే దాని ప్రభావం న్యాయవ్యవస్థపై ఏవిధంగా ఉంటుందనే అంశం కూడా చర్చనీయాంశమవుతోంది. రాజ్యాంగ పదవి, రాజకీయ పదవి ఏది లాభసాటిగా ఉంటుందనేవిషయం పక్కన పెడితే, ఏది ఎక్కువ ప్రభావం చూపుతుందనేది ఆలోచించవలసి ఉంది. ఆయన లోక్‌సభకు తమ్లుక్ లేదా తూర్పు మిద్నపూర్ నుంచి బిజెపి తరపున పోటీ చేయవచ్చునని కూడా తెలుస్తోంది. అదే నిజమైతే రానున్న ఎన్నికల్లో మమత ప్రభుత్వానికి గడ్డు పరిస్థితి ఎదురవుతుందనే అంతా భావిస్తున్నారు. మమతా బెనర్జీ పార్టీకి చెందిన పలువురు నేతలు ఇప్పటికే అరెస్టయ్యారు. అభిజిత్ ప్రచారంలోకి దిగితే చాలా మంది రంగులే బయటపడవచ్చు. ●

ఎ.వి.వి ప్రసాద్



అభిజిత్ గంగోపాధ్యాయ

# ఎన్నికలకు 'కన్సర్వేటివ్' ఉక్కుమహిళ గుడ్‌బై!

బ్రిటన్

బ్రిటన్ రాజకీయాల్లో ఆమె పేరు తెలియనివారుండరు. ఆమె తీసుకునే సంక్లిష్ట నిర్ణయాలు కొంత మందికి రుచించకపోయినా మద్దతివ్వక తప్పని అనివార్యపరిస్థితులను సైతం ఆమెసృష్టించే శక్తిమంతురాలు. అత్యంత కీలకమైన సమయంలో బ్రెగ్జిట్ ఒప్పందాలను అమలుచేయాల్సిన తరుణంలో ఆమె బ్రిటన్ ప్రధానిగా వచ్చారు. ఉన్నట్టుండి ఒక్కసారిగాతాను క్రియాశీలక రాజకీయాల నుంచి నిష్క్రమించదలుచుకున్నానని, వచ్చే ఎన్నికల్లో తాను పోటీచేయబోవడంలేదని కన్సర్వేటివ్ పార్టీ ఎంపి వెల్లడించడం బ్రిటన్ రాజకీయాలను ఒక్కకుదుపు కుదిపింది. బ్రిటన్ పార్లమెంటు హౌస్ ఆఫ్ కామన్స్‌కు 27 ఏళ్లపాటు కన్సర్వేటివ్‌పార్టీ ఎంపిగా కొనసాగిన ఆమె ఒక్కసారిగా రాజకీయాలనుంచి నిష్క్రమిస్తున్నట్లుచేసిన ప్రకటన ఎవ్వరికీ అంతుబట్టడంలేదు. ఇలా అత్యవసర నిర్ణయాలకు దారితీసిన పరిస్థితులు ఏమిటి? థెరిస్సామేకు ఒత్తిళ్ల అధికం అయ్యాయా? ఎవరి ఒత్తిడితో ఆమె ఈ నిష్క్రమణ నిర్ణయం తీసుకున్నారన్నది ఇప్పుడు బ్రిటన్ రాజకీయాల్లో ప్రధాన చర్చగానడుస్తోంది. 1997 నుంచి ఏడు పర్యాయాలు అధికార కన్సర్వేటివ్‌పార్టీ ఎంపిగా కొనసాగుతూ వచ్చిన ఆమె మార్గరెట్ థాచర్ తర్వాత బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రెండో మహిళగా రికార్డు నెలకొల్పారు. 2016 సంవత్సరం జూన్‌లో జరిగిన రెఫరెండమ్ నేపథ్యంలో కుదిరిన బ్రెగ్జిట్ ఒప్పందాన్ని పార్లమెంటు తిరస్కరించడంతో అప్పటినుంచి బ్రిటన్ రాజకీయాలే మారిపోయాయి. రాజకీయాల నుంచి వైదొలుగుతున్నా తన మద్దతు ప్రస్తుత ప్రధాని రిషిసునక్‌కు కొనసాగుతుందని ఆమె స్పష్టంచేసారు. 2016నుంచి2019 వరకూ ప్రధానిగా పనిచేసిన మెయిడెన్‌హెడ్ నియోజకవర్గ ఎంపి థెరిస్సా మొక్కవోని ధైర్యంతో ముందుకు నడిచిన మహిళగా పేరుంది. బ్రిటన్ ఐరన్‌లేడీగా పేరుతెచ్చుకున్నారు. 1997 నుంచి బెర్క్‌షైర్ ఎంపిగా కొనసాగుతూవచ్చారు. పదవినుంచి వైదొలిగినా తాను బ్యాక్ బెంచ్ మహిళగానే ఉంటానని అందుకు బాధపడాల్సిన అవసరం లేదని వెల్లడించారు. మానవ అక్రమ రవాణా, ఆధునిక బానిసత్వానికి వ్యతిరేకంగా ఆమె తన కార్యాచరణను ప్రారంభించారు. వీటిపై మరింతగా కష్టపడి పనిచేసేందుకు ఎంపిగా తన సమయం వినియోగించలేకపోతున్నానని అందువల్లనే వైదొలగడం సరైన నిర్ణయమని భావించినట్లు వెల్లడించారు. 2010నుంచి 2016 వరకూ డేవిడ్ కేమరూన్ కేబినెట్‌లో అంతర్గత వ్యవహారాల మంత్రిగాకూడా పనిచేసారు. కేమరూన్‌యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ వేరుపడాలన్న రిఫరెండమ్ ఫలితాలతో రాజీపడలేక2016లో రాజీనామా తర్వాత నెలరోజులకే ఉక్కు మహిళగా పేరుతెచ్చుకున్న థెరిస్సామే ప్రధానిగా బాధ్యతలు చేపట్టి సంక్లిష్టమైన బ్రెగ్జిట్ తీర్మానం ఆమోదింపచేసుకునేందుకు ఎనలేని కృషిచేసారు. తీరా హౌస్‌ఆఫ్ కామన్స్‌లో తీర్మానం ఆమోదం పొందకపోవడం వల్లనే ఆమె రాజీనామా చేసి హుందాగా దిగిపోయారు. 1986నుంచి1994వరకూ డర్బ్స్ పోర్డ్ వార్డుకు ఎన్నికయ్యారు. 1992లో పోటీచేసినా విజయవంతం కాలేదు. అయినా కూడా పట్టువీడకుండా మెయిడెన్‌హెడ్ నియోజకవర్గం నుంచే పోటీచేసి గెలిచారు. 1997నుంచి అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. షాడో కేబినెట్‌లో కొనసాగారు. విద్య, ఉపాధి, రవాణ పోర్టుఫోలియోల్లో విశేష కృషిచేసి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక లివ్వడంలో కీలకపాత్ర పోషించారు. 2002లో ఏకంగా కన్సర్వేటివ్ పార్టీకి తొలి ఛైర్‌పర్సన్‌గా ఎంపికయ్యారు. ఆ తర్వాత నుంచి కూడా 2003, 2004 సంవత్సరాల్లోకూడా పర్యావరణం, రవాణా, హోంశాఖ, కుటుంబ సంక్షేమం వంటి వాటికిషాడో మంత్రిగానే వ్యవహరించారు. మహిళల సమానత్వశాఖలో కూడా ఆమె 2007వరకూ కొనసాగారు. 2010లో అత్యంత కీలకమైన హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మహిళల సమానత్వ హక్కుల శాఖనుసైతం నిర్వహించారు. గడచిన 60 ఏళ్లలో సుదీర్ఘకాలం హోంశాఖలోకొనసాగిన మహిళా మంత్రిగా ఆమెకు పేరుంది. లేబర్‌పార్టీ ప్రభుత్వాల్లో చేసిన చట్టాలను సవరించారు. యాంటిసోషల్ బిహేవియర్ చట్టాన్ని పునఃసమీక్షకు ఆమోదించారు. ఔషధాల దుర్వినియోగం, డ్రగ్స్ దుర్వినియోగంపై ఉన్న సలహా మండలిలో గంజాయి సాగును తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే పెరుగుతున్న అక్రమ వలసలను కట్టడి చేసేందుకు థెరిస్సా ఎంతో కృషిచేసారు. ఐరోపాయేతర దేశాలేకాకుండా ఈయూ సభ్యదేశాల నుంచి కూడా బ్రిటన్‌కు వలసలు ఒక్కసారిగా పెరిగాయి. 43వేలకు తక్కువ ఉండే వలసలు ఒక్కసారిగా 2.51 లక్షలకు పెరగడంతో థెరిస్సా తన ఫోకస్‌ను పెంచి లక్షకు మించకుండా కట్టడి చేసారు. అలాగే తప్పనిసరిగా శరణార్థుల కోటా ఉండాలన్న యూరోపియన్ యూనియన్ ప్రతిపాదనను నిష్కర్షగా తిరస్కరించారు. ఎన్నో కీలకమైన నిర్ణయాలను అలవోకగా అమలు చేసిన ఉక్కుమహిళ ఇప్పుడు హఠాత్తుగా తానుక్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని, వచ్చే ఎన్నికల్లో పోటీచేయబోనని ప్రకటించడం వెంటాడుతున్న వయోభారమా? లేక అంతకుమించిన పార్టీలో వచ్చిన ముసలమా అన్నదే అంతుబట్టకుండా ఉంది. ఇప్పటికే 60 మంది ఎంపిలు వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు మాజీ ప్రధానితోపాటు మాజీకేబినెట్ మంత్రులు బెన్‌వాలెస్, సాజిద్ జావిద్, డొమినిక్‌రాబ్, క్వాసి క్వార్టెంగ్‌లు కూడా గుడ్‌బై బాటలోనే కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఎంతయినా బ్రెగ్జిట్ పరిణామాల తర్వాత బ్రిటన్‌లో రాజకీయాలు కూడా శరవేగంగా మారిపోయాయి. డేవిడ్ కామెరూన్ నిష్క్రమణ తర్వాత నుంచే శరవేగంగా మార్పులు సంభవించాయి. మొత్తంగా చూస్తే ఇప్పుడు బ్రిటన్‌లో సుదీర్ఘకాలం పాలించిన కన్సర్వేటివ్ పార్టీ ఎంపిలు ఇలా ఒక్కొక్కరుగా ఎన్నికల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడాన్ని చూస్తే టోరీలకు చీకటిభవిష్యత్తు తప్పదన్న సంకేతాలను పంపిస్తున్నాయి. ●

గన్ని మోహన్



థెరిస్సామే

# రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, పంటల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని ఇంకా అనేక డిమాండ్లతో 2021లో దేశవ్యాప్తంగా 18నెలల పాటుసాగిన రైతాంగ ఉద్యమం కేంద్ర ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టించింది. ఢిల్లీ, హర్యానా సరిహద్దుల్లో కదంతొక్కిన రైతాంగం కేంద్ర ప్రభుత్వ పాలననే స్తంభింపచేసింది. ఈ ఉద్యమంలో 700 దాకా రైతులు ప్రాణత్యాగం చేశారు, వేలాదిమంది రైతులు పోలీసు నిర్బంధానికి గురై అరెస్టులు, అక్రమ కేసులకు గురైయ్యారు. నిర్బంధానికి భయపడకుండా సాగిన రైతాంగ ఉద్యమానికి కేంద్ర ప్రభుత్వం లొంగక తప్పలేదు. మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి, పార్లమెంట్‌లో వాటిని ఉపసంహరించుకుంది. రైతుల ప్రధాన డిమాండ్ అయిన పంటల మద్దతు ధరల చట్టబద్ధత విషయం పరిశీలించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తానని ప్రకటించింది. రైతాంగ ఉద్యమానికి భయపడి మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకున్నా దొడ్డిదారిన కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు జరుపుతూనే ఉంది. మద్దతు ధరలకు చట్టబద్ధత గురించి కమిషన్ ఏర్పాటు చేస్తానని చెప్పి సంవత్సరాలు గడిచినా దాని ఊసే ఎత్తలేదు. చట్టబద్ధత గురించి రైతాంగం దాన్ని సాధించుకునేందుకు తిరిగి ఉద్యమబాట పట్టక తప్పలేదు. ఈ మేరకు కార్యాచరణ ప్రకటించి కేంద్ర ప్రభుత్వానికి కూడా తెలియజేశారు. రైతు సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక నిర్ణయం ప్రకారం రైతాంగఆందోళన ప్రారంభించారు. పంజాబ్, హర్యానా సరిహద్దుల వద్దకు రెండు రాష్ట్రాలకు చెందిన రైతాంగం వేలాది ట్రాక్టర్లతో ముందుకు సాగారు. రైతులను అడ్డుకునేందుకు వేలాది మంది పోలీసులను హర్యానా ప్రభుత్వం సరిహద్దుల వద్దకు పంపింది. రైతుల ఉద్యమ నేపథ్యంలో కేంద్రం కుట్ర పూరితమైన ప్రకటన చేసింది. పప్పు ధాన్యాలు, నూనె గింజలు, మొక్కజొన్న, పత్తి వంటి వైవిధ్య పంటలు పండిస్తే ప్రభుత్వరంగ సంస్థలు ఐదు సంవత్సరాల వరకు మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించింది. ఇది చట్టబద్ధత అంశాన్ని మరుగుపర్చటమే. పైన పేర్కొన్న పంటలకు కేంద్రం మద్దతు ధరలను ప్రకటించినప్పుడు ప్రభుత్వరంగ సంస్థలు ఆ పంటను కొనుగోలు చేయాలి గదా! అలా ఎందుకు చేయలేదు. వాటిని ఇప్పటికే పండిస్తున్నారు గదా! దీన్ని గమనిస్తే మద్దతు ధరల పేరుతో రైతులను మభ్యపెట్టడమే గదా! ప్రభుత్వం కొంటామన్న పంటను కూడా కొంటుందన్న గ్యారంటీ ఏమిటీ? వీటిని తప్ప మిగతా పంటలను కొనుగోలు చేయమని చెప్పటమే గదా! ఏ పంట కూడా చట్టబద్ధత కల్పిస్తామన్న హామీ ఎందుకు ఇవ్వటంలేదు. అందుకే ప్రభుత్వ ప్రతిపాదనను రైతు సంఘాలు వ్యతిరేకించాయి. వ్యవసాయ నిపుణుల పేరుతో కొందరు ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తున్నారు. 1960 కాలంలో దేశం తీవ్ర ఆహారధాన్యాల కొరత ఎదుర్కొంటున్న సమయంలో ఉత్పత్తులను పెంచటానికి ఎంఎస్‌పీ ప్రకటించవలసి వచ్చిందని, ఇప్పుడు ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించి ఎగుమతి చేసే స్థాయికి దేశం చేరిందని, అందువల్ల కనీస మద్దతు ధరలు చట్ట బద్ధత చేయాల్సిన అవసరం లేదని, జాతీయ ఆహార భద్రతా చట్టం కింద సేకరించాల్సిన దానికన్నా ఎక్కువ సేకరణ జరుగుతున్నదని, దేశంలో ఆహారధాన్యాలకు నిల్వకు, అందుకు తగ్గ సౌకర్యాలు లేకపోవటం వలన పెద్ద మొత్తంలో ధాన్యం వృధాఅవుతున్నదని వారు మాట్లాడుతున్నారు. రైతుల నుంచి ధాన్యసేకరణ చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ రైతు వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ధాన్య నిల్వకు కావాల్సిన ఏర్పాటు అనేది ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యత నిర్వహణలో విఫలమైన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించకుండా రైతల నుంచి ధాన్య సేకరణను ఈ కుహనా మేధావులు వ్యతిరేకిస్తున్నారు. దేశంలో ఆకలి కేకలు వీరికి కనిపించటం లేదు. వినిపించడం లేదు. విదేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుమతులు ఎందుకు జరుగుతున్నాయో చెప్పటానికి వీరినోరు మూగపో

బొల్లిముంత సాంబశివరావు



తున్నది. అసలు ప్రభుత్వమద్దతు ధరల నిర్ణయమే వంచన పూరితమైంది. సేద్యపు ఖర్చు అంటే, అందుకు బ్యాంకులు ఇచ్చే 25 వేలనే ప్రామాణికంగా తీసుకున్నది. ఈ ప్రామాణికం రైతులకు నష్టదాయకమైంది. సేద్యపు ఖర్చుల్లోకుటుంబ శ్రమ, భూమి అద్దె, అప్పులకు వడ్డీలు కలసి ఉంటాయి. కాని ప్రభుత్వం అలా సేద్యపు ఖర్చులను పరిగణనలోకి తీసుకోకుండా ప్రకటించే మద్దతు ధరలు రైతులను నష్టదాయకంగాను, బడా వ్యాపారులకు లాభసాటిగా మారింది. ఇలా ప్రకటించే ధరలకు కూడా చట్టబద్ధత లేకపోవడం వల్ల వ్యాపారులు పంటల ధరలను తమ ఇష్టానుసారంగా ప్రకటిస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరల మోసాన్ని గ్రహించిన రైతాంగం న్యాయమైన మద్దతు ధరలు ప్రకటించి వాటికి చట్టబద్ధత కల్పించాలని కోరటం న్యాయమైనది. దీన్ని ప్రజలు గుర్తించి మద్దతు ఇవ్వాలి. మద్దతుధరలకుచట్టబద్ధత కల్పిస్తే తన ఇష్టులైన బడావ్యాపారుల లాభాలు తగ్గుతాయనిఅందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నది. పంటకు చట్టబద్ధత కల్పిస్తే ఆహార ధాన్యాల ధరలు పెరిగి వినియోగదారులపై భారం పడుతుందని కుహనా మేధావులు చెబుతున్నారు. పంటకు న్యాయమైన ధరలు లభించక రైతులు నష్టపోతుంటే, వినియోగదారులు అధిక ధరలకు ఎందుకు కొనుగోలు చేయాల్సి వస్తున్నది. బడా వ్యాపారులు రైతులను, వినియోగదారులను దోచుకుంటున్నారు. రైతుల పంటకు చట్టబద్ధత కల్పిస్తే ధరలు పెరగవు, సేద్యానికి కావల్సిన వాటి ధరలు తగ్గిస్తే ఉత్పత్తి ఖర్చులు తగ్గిమార్కెట్లో వినియోగదారులకు అవసరమైన ధరలకే ఆహార ధాన్యాలు లభిస్తాయి. బడా పారిశ్రామిక వేత్తలకు లక్షలు కోట్లు మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీలు పెంచితే ధరలు పెరగాల్సిన అవసరం ఉండదు. ఈ వాస్తవాన్ని కుహనా మేధావులు ఎందుకు గుర్తించరు. ప్రస్తుతం మద్దతు ధరలకు కూడా పది శాతం మంది రైతులు మాత్రమే పంటను అమ్ముకోగలుగుతున్నారని వ్యవసాయ ఉత్పత్తుల ధరల మాజీ చైర్మన్ అశోక్ గులాటీ ఇటీవల జర్నలిస్టు థాపర్‌తో 'దివైర్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. 23 పంటలకు చట్టపరంగా మద్దతు ధరలు అడుగుతున్నారని, అవి కేవలం వ్యవసాయ ఉత్పత్తిలో 22.8% మాత్రమేనని గులాటి పేర్కొన్నారు. 2022లో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరల లభించక వారికి 14లక్షల కోట్ల రూపాయల నష్టం వచ్చిందని ఒక రిపోర్టు చెబుతున్నది. పప్పుల ధాన్యాలు, నూనె గింజలు, మొక్కజొన్న, పత్తి పంటల వైపు ఎక్కువగా మళ్లమని కేంద్ర ప్రభుత్వం రైతులకు చెప్పటమంటే ఆహార ధాన్యాలను తమ దేశం నుంచి దిగుమతి చెసుకోమని అమెరికా చెప్పేదానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించటమే. మొక్కజొన్న, నూనె గింజల, పత్తి వంటి పంట సాగుకి రైతులు ఎందుకు వెనకాడుతున్నారో మంత్రి పీయూష్ గోయల్ చెప్పాలని, పప్పులు నూనె గింజలు అమ్మటం వలన రైతులకు ఎక్కువ లాభంవస్తే వరి గోధుమలు రైతులు ఎందుకు పండిస్తారని కేంద్రమంత్రుల చర్చల్లో పాల్గొన్న భారతీయ కిసాన్ యూనియన్ ఎక్తాఅధ్యక్షుడు జగ్జిత్ సింగ్ డల్లె వాల్ మంత్రులను ప్రశ్నించాడు. గతంలో ఇచ్చిన మాటలను నిలబెట్టుకోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ కోర్కెల సాధన కోసం తిరిగి ఉద్యమ బాట పట్టాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడింది. రైతుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా ఉద్యమ అణచివేతకు కేంద్ర ప్రభుత్వం పూనుకుంటున్నది. పంజాబ్‌లోని రైతులు తమ ఢిల్లీ యాత్రను ప్రారంభించటంతో సరిహద్దుల్లో బలగాల మోహరింపుతో ఢిల్లీకి వెళ్లే రహదారులన్నీ వాహనాలతో నిండిపోయాయి. ఉద్యమాన్ని ముందుకుసాగనీయకుండా రోడ్లపై ముళ్ల కంచెలను, పెద్ద మేకులను నాటారు. రైతులు ముందుకు రాకుండా అడ్డు కోవటానికి హర్యానా పోలీసులు మూడుసార్లు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీసుల దాడిలో శుభకరణ్ సింగ్( 22సం) అనే రైతు యువకుడు మరణించాడు. పలువురు రైతుల వీపులు చిట్లి గాయాలతో ఎర్రబారాయి. మమ్మలను ఢిల్లీ వెళ్లనీయకపోతే రాజకీయ నాయకులను గ్రామాలకు రానీయమని రైతులు రైతుసంఘాల నాయకులు హెచ్చరికలు చేశారు. యువరైతు మరణం, పలువురు రైతుల గాయాలతో పరిస్థితి ఉద్రిక్తంగా మారటంతో మరోసారి చర్చలకు కేంద్ర ప్రభుత్వం రైతులను ఆహ్వానించింది. కేంద్రప్రభుత్వం చర్చలపేరుతో కాలయాపన చేస్తూ రైతుల ఉద్యమాన్ని పక్కదారి పట్టించాలనేప్రయత్నం చేస్తున్నది. ఇంతకు ముందు ఇలానే చేసింది. ●

# అరుణాచల్‌కు వస్తే మోడీ గ్యారంటీ ఏమిటో తెలిసేది!

## రాహుల్‌పై ప్రధాని మోడీ పరోక్ష విసుర్లు



**ఇటానగర్, మార్చి 9:** ఎన్డీయేప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని చేయాలంటే కాంగ్రెస్ పార్టీకి 20 ఏళ్లు పట్టేదని ప్రధాని నరేంద్రమోడీ ఎద్దేవాచేసారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో పలు అభివృద్ధిపనులకు ప్రారంభోత్సవాలుచేసిన ప్రధాని అనంతరం రాజధాని ఇటానగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొని ప్రసంగించారు. దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో మన వాణిజ్య పర్యాటక తదితర సంబంధాలకు ఈశాన్య భారత దేశం బలిమైన లింకుగా మారబోతున్నదని ప్రధానిచెప్పారు. ఇవాళ అక్కడ 55,600 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగిందన్నారు. ఒకసారి అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటిస్తే ఒకాయనకు మోడీ గ్యారంటీ ఏమిటో స్పష్టంగా అర్థం అవుతుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధాని వ్యాఖ్యలు చేసారు. మోడీ గ్యారంటీ ఎలా పనిచేస్తోందో యావత్ ఈశాన్య భారత్‌దేశం చూస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు. మేం దేశం అభివృద్ధికోసం పనిచేస్తుంటే ప్రతిపక్ష కూటమి మాపై దాడులుచేస్తోందని ప్రధాని విమర్శించారు. అరుణాచల్ పర్యటనలో భాగంగానే అదిపెద్ద టన్నెల్‌ను ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్లలో చేయలేని పనులను తాను ఐదేళ్లలో చేసి చూపించానన్నారు. ఎన్నికల్లో విజయం కోసం పనిచేయనని, ప్రజలకోసం మాత్రమే పనిచేస్తానని అన్నారు. యుపిఎ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ఈశాన్యరాష్ట్రాల్లో నేడు అభివృద్ధికోసమే 55వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసామన్నారు. అష్టలక్ష్మీపథకం ద్వారా ఈశాన్య రాష్ట్రాలను అభివృద్ధిచేయడమే నా లక్ష్యమని, పర్యాటకరంగం పరంగా దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో ఈశాన్యరాష్ట్రాలకు ఎంతో ధృఢమైన సంబంధాలున్నాయని పర్యాటకరంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 400 స్థానాలు గెలవడం కూడా సాధ్యమేనని మోడీ మరోసారి గుర్తుచేసారు. అంతకు ముందు మోడీ అసోంలోని కజిరంగా నేషనల్ పార్కులో పర్యటించారు. ఏనుగుపై సవారీచేసారు. నేషనల్ పార్కులో తిరుగుతూ కొద్ది సమయం అక్కడే గడిపారు.

# ధరలు పెంచబోమని మోడీ తన మేనిఫెస్టోలో చెపుతారా?

## కేంద్ర మాజీ మంత్రి చిదంబరం సూటిప్రశ్నలు



**చెన్నై,మార్చి 9:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఎల్పీజీ సిలిండర్‌ధరను రూ. 100 తగ్గిస్తూ కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, అయితే తమ పార్టీ అధికారంలోకి వస్తే ధరలు పెంచబోమని ప్రధాని మోడీ హామీ ఇవ్వాలని కాంగ్రెస్‌సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి చిదంబరం డిమాండ్ చేసారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీ అధినేత రాహుల్ గాంధీ దేశానికి ఐదు హామీలు ఇచ్చారు. వాటన్నింటినీ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేరుస్తున్నట్లు చెన్నైలో సత్యమూర్తి భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. 30 లక్షల ఉద్యోగాలను భర్తీచేయడం ద్వారా నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికికాంగ్రెస్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రశ్నాపత్రం లీక్ వంటి చర్యలు అరికట్టేందుకు కూడా కొత్త చట్టాలు చేయనున్నట్లు తెలిపారు. ఇవన్నీ జరగాలంటే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. గ్యాస్‌ధరలను వంద తగ్గించిన బిజెపి ప్రభుత్వం ఇంధన ధరల తగ్గింపు యువతకు రెండుకోట్ల ఉద్యోగాలు, 15 లక్షల రూపాయలు ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని చిదంబరం మండిపడ్డారు. ఫిబ్రవరి 22నుంచి మార్చి ఏడువరకూ తమయిళనాడుకు రూ.17,300 కోట్లతో సహ దేశానికి 5.90 లక్షలకోట్ల ప్రాజెక్టులను ప్రధాని ప్రకటించారు. వీటి ప్రస్తావన నాకు కనిపించలేదని అన్నారు.

# 'న్యాయానికి మొదటి అడుగు' కులగణన

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ



**పాట్నా, మార్చి 9:** దేశంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే హామీలన్నీ నెరవేరుతాయని రాహుల్‌గాంధీ శనివారం అన్నారు. బీహార్ కుల గణనను దేశానికి 'ఎక్స్‌రే'గా అభివర్ణించారు. పేదలు ఎవరని మనం ఎప్పుడైనా ఆలోచించామా? ఎంతమంది పేదలు ఉన్నారు. వారంతా ఏ స్థితిలో ఉన్నారు. వీటన్నింటిని తెలుసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. బీహార్‌లో నిర్వహించిన కుల గణనలో 88శాతం మంది పేదలు (దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాలు) ఉన్నట్లు తెలిసిందని రాహుల్‌గాంధీ వెల్లడించారు. బీహార్ కులగణన నివేదిక కేవలం చిన్న సంగ్రహావలోకనమే అని రాహుల్‌గాంధీ అన్నారు. కాబట్టి 'క్యాస్ట్ కౌంటింగ్, ఎకనామిక్ మ్యాపింగ్' అవసరమని, దీని ఆధారంగా 50 శాతం రిజర్వేషన్ పరిమితిని నిర్మూలిస్తామని ఆయన అన్నారు. దీని ద్వారా రిజర్వేషన్‌లు, హక్కులు వంటి వాటిని ప్రతి ఒక్కరికి కల్పించడానికి వీలుంటుందని అన్నారు. ఈ కులగణన మిమ్మల్ని కష్టాల చీకట్లోంచి వెలుగువైపు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందని, ఇది 'న్యాయానికి మొదటి అడుగు' అని రాహుల్‌గాంధీ పేర్కొ న్నారు. అంతేకాకుండా సాధారణ కుటుంబ నేపథ్యాల నుంచి వచ్చిన యువత కూడా తమ సొంత వ్యాపారాలను ప్రారంభించేందుకు వీలుగా వారిలో వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక కార్పస్‌ను రూపొందిస్తామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు.

# అరుణాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నబామ్ టుకి రాజీనామా



**ఇటానగర్, మార్చి 9:** అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నబామ్ టుకీ రాజీనామా చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి బిజెపిలో చేరడంతో అందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్నట్లు నబామ్ టుకీ తెలిపారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను ఎఐసిసి కార్యాలయానికి పంపించారు. బిజెపిలో చేరిన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీ మారకుండా నిలువరించలేకపోయినందుకు నైతిక బాధ్యత వహిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నబామ్ టుకీ రాజీనామా చేశారని ఆ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గ్యామార్ తానా చెప్పారు. ఈనెల మొదట్లో సీనియర్ ఎమ్మెల్యే, అరుణాచల్ కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత లోంబో తాయెంగ్ బిజెపిలో చేరారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఈస్ట్ సియాంగ్ జిల్లాలోని మెబో నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతకు ముందు అంటే ఫిబ్రవరిలో నినాంగ్ ఎరింగ్, వాంగ్లిన్ లోవాంగ్‌డాంగ్ కూడా కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరారు.



# గాజాలో మరో విషాదం..ఆహార పార్సిళ్ల పారాచ్యూట్ కూలి పలువురు మృతి

**జెరూసలెం, మార్చి 9:** గాజాలో మరో విషాదం చోటు చేసుకొంది. మానవతా సాయం కోసం క్యూలో ఎదురుచూస్తున్న గాజా వాసులపై విమానాల నుంచి జారవిడిచిన ఆహార ప్యాకెట్ల పారాచ్యూట్ కూలింది. భారీ పార్సిళ్లు పడడంతో ఐదుగురు అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. మీడియా కథనాల ప్రకారం, ఇజ్రాయెల్ దాడులతో గాజా వాసుల పరిస్థితి దయనీయంగా మారింది. ఆకలి బాధను తీర్చేందుకు కొన్ని దేశాలు ముందుకొచ్చి ఎయిర్‌డ్రాప్‌ల ద్వారా ఆమార పొట్లాలను జారవిడుస్తున్నాయి. వీటిలో అమెరికా,జోర్డాన్, బెల్జియం, ఈజిప్ట్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ ఉన్నాయి. ఉత్తర గాజాలోని ఒక శిబిరం వద్ద ఆహారప్యాకెట్ల కోసం ఎదురుచూస్తున్న పౌరులపై పారాచ్యూట్ కూలింది. సమయానికి అది తెరుచుకోకపోవడమే ఈ ప్రమాదానికి కారణం. దీంతో ఐదుగురు మృతి చెందగా, పది మంది గాయపడ్డారు. క్షతగాత్రులను ఆల్-షిపా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పాలస్తీనా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌డ్రాప్ ఆకటి సమస్యకు పరిష్కారం కాదని, ఇది పనికిరాని చర్య అంటూ మండిపడింది. వాయు మార్గాన చేసే సాయం ప్రజలకు ముప్పు కలిగిస్తుందని హెచ్చరించినట్లు తెలిపింది.

మానవతా సాయం పేరిట ప్రచారం పొందుతున్నాయంటూ ఆరోపించింది. ఎయిర్‌డ్రాప్ ప్రమాదానికి దారి తీస్తుందని రఫా సరిహద్దు నుంచి మరిన్ని ఆహార ట్రక్కులను అనుమతించాలని ఇజ్రాయెల్‌ను ఐక్యరాజ్యసమితి కోరిన విషయం విదితమే. కూలిన పారాచ్యూట్ తాము జారవిడిచింది కాదంటూ జోర్డాన్, అమెరికా సైన్యాలు ప్రకటించాయి. బెల్జియం, ఈజిప్ట్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ కలిసి చేపట్టిన సాయంలో ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నాయి. ఇటీవల ఆహారం కోసం ట్రక్కుల వద్ద గుమిగూడిన వారిపై ఐడిఎఫ్ విచక్షణా రహితంగా కాల్పులు జరిపిన సంగతి విదితమే. ఈ ఘటనలో 100మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. తాజాగా జరిగిన ప్రమా దంలో ఐదుగురు మరణించడం బాధాకరం.

# కాంగ్రెస్‌కు మరో షాక్.. బిజెపిలో చేరిన కేంద్ర మాజీ మంత్రి

**భోపాల్, మార్చి 9:**కాంగ్రెస్‌కు మరోషాక్ తగిలింది. మధ్యప్రదేశ్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి సురేశ్ పచౌరీ బిజెపిలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, మాజీ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పాటు ఎంపీ గజేంద్ర సింగ్ రాజ్‌ఖేడి కూడా బిజెపిలో చేరారు. చేరిక అనంతరం సురేశ్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'దేశానికి నా వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టా. కుల,వర్గ భేదాలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యం. కానీ గత కొన్నిరోజులుగా కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆమోదయోగ్యంగా లేవు. బాల రాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకను తిరస్కరించడానికి పార్టీ ఉపయోగించిన భాష ఎంతో నిరాశపరిచింది. అసలు కేంద్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని తిరస్కరించాల్సిన అవసరం ఏంటి? కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆందోళన కలిగిస్తున్నాయి' అని విమర్శించారు. గాంధీల కుటుంబానికి సురేశ్ పచౌరీ సన్నిహితుడు. కాంగ్రెస్ హయాంలో ఆయనకేంద్ర రక్షణ శాఖ సహాయమంత్రిగా వ్యవహరించారు. నాలుగుసార్లు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. సురేశ్ పచౌరీ బిజెపిలో చేరడంపై శివరాజ్ సింగ్ చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ నాయకత్వంతో ఆపార్టీ నేతలు విసిగిపోయారు. హస్తంపార్టీ అంతరిచే దశకు చేరుకుంది. దాన్ని పూర్తిగా నాశనం చేసిన తర్వాతే రాహుల్ గాంధీ ఊపిరి పీల్చుకునేలా ఉన్నారు' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ మాజీఎమ్మెల్యేలు సంజయ్‌శుక్లా, విశాల్ పటేల్, అర్జున్ పాలియా, రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ మాజీ అధ్యక్షుడు అతుల్ శర్మ, భోపాల్ కాంగ్రెస్ శాఖ మాజీ అధ్యక్షుడు కైలాష్ శర్మ మరికొందరు బిజెపిలో చేరనున్నట్లు తెలుస్తోంది.

# కమల్‌హసన్ పార్టీ డీఎంకే కూటమిలో చేరిక

**చెన్నై, మార్చి 9:** లోక్‌సభ ఎన్నికల వేళ ప్రముఖ నటుడు,రాజకీయ నాయకుడు కమల్ హాసన్ నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడులోని అధికార డీఏంకే సారధ్యంలోని కూటమి కమల్ పార్టీ 'మక్కల్ నీధి మయ్యం' శనివారం నాడు చేరింది. పొత్తులో భాగంగా 2025 రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్‌ఎంకు ఒక సీటు కేటాయించనున్నారు. డీఎంకేతో సమావేశానంతరం కమల్‌హసన్ మాట్లాడుతూ, తమ పార్టీ కానీ, తాను కానీ ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అయితే కూటమి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. డీఎంకే కూటమితో చేరడం పదవుల కోసం కాదని, దేశం కోసమని చెప్పారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణాచలం మాట్లాడుతూ, ఎంఎన్‌ఎం పార్టీ ఈ ఎన్నికల్లో పోటీచేయడం లేదన్నారు. ప్రచారంలో పాల్గొంటామని చెప్పారు. కూటమిలో భాగంగా 2025లో రాజ్యసభలో ఎంఎన్‌ఎస్‌కు ఒక సీటు కేటాయింపు ఉంటుందని చెప్పారు.

# రూ.2వేల కోట్ల డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో సినీ నిర్మాత అరెస్టు



**చెన్నై, మార్చి 9:** అంతర్జాతీయ డ్రగ్స్ దంతాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాఫర్ సాదిక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అంతర్జాతీయ డ్రగ్స్ దందాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాఫర్ సాదిక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. రూ.2వేల కోట్ల విలువైన డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో జాఫర్‌ను అరెస్టు చేసినట్లు ఎన్‌సీబీ అధికారులు శనివారం వెల్లడించారు. దేశంలో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టైన విషయం తెలిసిందే. ఢిల్లీ పోలీసులు, ఎన్‌సీబీ అధికారులు గత నెలలో సంయుక్త ఆపరేషన్ చేపిట్టి అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌ను చేధించారు. ఈ కేసులో ఇప్పటికే అధికారులు కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 50కిలోల సూడో ఎఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దందాలో జాఫర్ సాదిక్ కీలకసూత్రధారిగా గుర్తించిన పోలీసులు అతడికోసం గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు అతడిని అదుపులో తీసుకున్నట్లు ఎన్‌సీబీ అధికారులు ఇవాళ వెల్లడించారు.కాగా, ఈ డ్రగ్ నెట్‌వర్క్ భారతదేశం, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, మలేషియాలకు విస్తరించినట్లు పోలీసులు తెలిపారు. హెల్త్ మిక్స్ పౌడర్, ఎండు కొబ్బరి వంటి ఆహార పదార్థాల ముసుగులో కొన్ని సరకుల ద్వారా దీనిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. గత ఏళ్లలో మొత్తం 45 సరకులు పంపారని, అందులో సుమారు 3,500కిలోల సూడో ఎఫెడ్రిన్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.దాని విలువ అంతర్జాతయా మార్కెట్‌లో రూ.2000 కోట్లకు పైగా ఉంటుందని చెప్పారు.

# సార్వత్రిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం

## బిఎస్పీ అధినేత్రి మాయావతి

**ఉత్తరప్రదేశ్,మార్చి9:** రానున్న లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత్రి మాయావతి తేల్చిచెప్పేశారు. తమ పార్టీ పొత్తుతో వెళ్తుందని వస్తున్న వదంతులన్నీ అబద్ధమని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ఎ ఫ్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఈ మేరకు మాయావతి పోస్ట్ చేశారు. రానున్న లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలలో బీఎస్పీ తన సొంత బలంతో పోటీచేస్తుంది. ఇందుకోసం పార్టీ పూర్తి సన్నద్ధత, బలంతో ఉంది. ఇటువంటి పరిస్థితి



లో పొత్తులు, మూడవ ఫ్రంట్ ఏర్పాటు గురించి వస్తున్నవి తప్పుడు వార్తలు. ఇలాంటి వార్తలతో మీడియా తన విశ్వసనీయత కోల్పోకూడదు. ప్రజలు కూడా జాగ్రత్తగా గమనించాలి' అని తన రాసుకొచ్చాడు. ఉత్తరప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రణాళికల గురించి మాయావతి పేర్కొంటూ 'ముఖ్యంగా యూపీ బీఎస్పీ ఒంటరిగా ఎన్నికలలో పోటీ చేస్తుండటంతో ఇతర పక్షాలు అసహనానికి గురవుతున్నాయి. అందుకే రోజూ రకరకాల పుకార్లు పుట్టిస్తూ ప్రజలను తప్పుతోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే బహుజనవర్గాలు ప్రయోజాల దృష్ట్యా ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేయాలని నిశ్చయమైంది అన్నారు.

# హిమాచల్‌లో కూలనున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## రిసార్ట్‌లకు చేరిన 11 మంది ఎమ్మెల్యేలు



**సిమ్లా, మార్చి 9:** ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల సందర్భంగా తలెత్తిన రాజకీయ సంక్షోభం హిమాచల్ ప్రదేశ్‌లో మరింత ముదురుతోంది. కాంగ్రెస్ హై కమాండ్ రంగంలోకి దిగి రంగంలోకి దిగి పరిస్థితిని చక్కబెట్టే ప్రయత్నాలు చేసినా అవి ఆగడం లేదు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉన్న ఒకే ఒక్క రాజ్యసభ స్థానాన్ని దక్కించుకోలేక బిజెపికి అప్పంగించేసిన తరుణంలో త్వరలోనే ఆ రాష్ట్రంలో అధికారం కూడా బిజెపి వశం కానుందనే ఊహాగానాలు నెలకొన్నాయి. ఇప్పటికే రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి మద్దతుగా క్రాస్ ఓటింగ్ చేసిన ఆరుగురు ఎమ్మెల్యేలతో పాటు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు సహా మొత్తం 11 మంది ప్రస్తుతం బిజెపి పాలిత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లోని రిసార్టులకు వెళ్లడం పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్ హిమాచల్‌ప్రదేశ్ నుంచి కాంగ్రెస్ పార్టీ బరిలో ఉంచిన అభిషేక్ మను సింఘ్వి కాకుండా బిజెపి నిలిపిన హర్ష్ మహాజన్ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు, బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు ఓటు వేశారు. అయితే ఇప్పుడు ఆ ఆరుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. దీంతో హిమాచల్‌ప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తింది. ఆ ఆరుగురు ఎమ్మెల్యేలు బిజెపికి మద్దతుగా ఉన్నట్లు వార్తలు రావడం పెను దుమారానికి కారణం అయింది. తాజాగా ఆ ఆరుగురు శాసనసభ సభ్యులతోపాటుమరో ఐదుగురు ఎమ్మెల్యేలు శనివారం ఉత్తరాఖం డ్‌లోని రిషికేష్ సమీపంలో ఉన్న ఓ రిసార్టుకు వెళ్లడంతో హిమాచల్ ప్రదేశ్‌లోని సుఖ్వీం దర్‌సింగ్ సుఖు ప్రభుత్వం కూలిపోనుందని వార్తలు గుప్పుమంటున్నాయి. వీరికి మరికొంత మంది ఎమ్మెల్యేలు కూడా కలిసి వారంతా బిజెపిలో చేరే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. దీంతో త్వరలోనే హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయి ఆ స్థానంలో బిజెపి సర్కార్ కొలువుదీరే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక హిమాచల్ ప్రదేశ్ బడ్జెట్‌పై ఓటింగ్‌కు దూరంగా ఉన్న ఆ ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజిందర్ రాణా, సుధీర్ శర్మ, దేవీందర్ కుమార్ భుత్తు, ఇందర్ దత్ లఖన్‌పాల్, రవి ఠాకూర్, చైతన్యశర్మలను ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్‌సింగ్ పఠానియా సస్పెండ్ చేశారు. వీరితోపాటు మరో ముగ్గురు స్వతంత్ర్య ఎమ్మెల్యేలు హోషియార్ సింగ్, కెఎల్‌ఠాకూర్, ఆశిష్‌శర్మ ఫిబ్రవరి 27వ తేదీన జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు మద్దతుగా ఓటు వేశారు. బిజెపి హైకమాండ్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ ఆరోపించారు. ఆరుగురు ఎమ్మెల్యేలు సొంత రాష్ట్రానికి తిరిగి రావాలని వారి కుటుంబ సభ్యులు కోరు కుంటున్నారని సుఖ్వీందర్ తెలిపారు. హిమా చల్‌ప్రదేశ్ అసెంబ్లీలో మొత్తం 68 స్థానాలు ఉండగా కాంగ్రెస్ పార్టీకి 40 మంది ఎమ్మెల్యేలు ఉండగా బిజెపికి 25 మంది ఎమ్మె ల్యేలు, ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు ముగ్గురు ఉన్నారు. మ్యాజిక్ ఫిగర్ 35 కాగా రాజ్యసభ ఎంపి అభ్యర్థి ఓడిపోవడంతో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో బలంలేదని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు.

# రామేశ్వరం కేఫ్ కేసులో అనుమానితుడి కొత్త ఫొటోలు

## దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఎ




**న్యూఢిల్లీ:** బెంగళూరు రామేశ్వరం కేఫ్ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ శనివారం కీలక ప్రకటన చేసింది. అనుమానితుడి కొత్త పొటోను విడుదల చేసి.. ఆచూకి తెలిస్తే తమకు సమాచారం అందజేయాలని ప్రజలను కోరింది. ఇందుకు గానూ రూ.10 లక్షల రివార్డు కూడా ఉంటుందని ఫోన్ నెంబర్లు, మెయిల్ అడ్రస్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. మార్చ్ 1వ తేదీ మధ్యాహ్నం రామేశ్వరం కేఫ్‌లో పేలుడు జరిగింది. బస్సులో వచ్చిన ఓ వ్యక్తి తన బ్యాగ్‌ను కేఫ్‌లో వదిలివెళ్లడం.. కాసేపటికే అది పేలడం సీసీటీవీల్లో రికార్డు అయ్యింది. ఈ పేలుడు ఘటనలో 10మందికి గాయాలయ్యాయి. అయితే పుటేజీల ఆధారంగా అనుమానితు సంచరించినట్లు పేర్కొంటూ ఓ పుటేజీని నిన్న జాతీయ దర్యాప్తు సంస్థ విడుదల చేసింది. ఈ ఘటన తర్వాత తుమకూరు, బళ్లారి, బీదర్, భట్కాల్, ఇలా బస్సులు ప్రాంతాలు మారుతూ మధ్యలో దుస్తులు మార్చుకుంటూ పోలీసులు దొరక్కుండా తప్పించుకు తిరగాడని దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. చివరకు అతను పుణే వెళ్లి ఉండొచ్చని భావిస్తు న్నారు. వీలైనంత త్వరలో అతన్ని పట్టుకుని తీరతామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అనుమానితుడికి సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా సరే తమకు తెలియజేయాలని ఎన్ఐఏ ప్రజల్ని కోరుతుంది. పేలుడు జరిగిన రెండ్రోజులకు .. అంటే మార్చి 3వ తేదీన రామేశ్వరం బాస్ట్ కేసులోకి యాంటీ టెర్రర్ ఏజెన్సీ దిగింది. ఈ కేసును బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్‌తో కలిసి సంయుక్తంగా దర్యాప్తు చేస్తోంది. ఎన్ఐఏ. రెండేళ్ల కిందటి బళ్లారి బాంబు పేలుడుతో పోలిక ఉండేసరికి.. ఆ పేలుడికి కారణమైన నిందితుడ్ని జైల్లోనే అదుపులోకి తీసుకుని ఎన్ఐఏ ప్రశ్నిస్తోంది. ఇక మరోవైపు బెంగళూరులో స్కూళ్లకు బాంబు బెదిరింపు సంబంధించిన కేసుల్ని సైతం పరిశీలిస్తోంది. అంతేకాదు నిషేధిత పాపుల్ ఫ్రంట్ ఆప్ ఇండయాతో సంబంధాలున్న ఓ గ్రూప్‌ను సైతం ఎన్ఐఏ అరెస్టు చేసింది. ఇక ఇప్పుడు రామేశ్వరం కేఫ్‌లో అనుమానితుడి చిత్రాలు విడుదల చేసి ఆచూకీ తెలిపిన వారి వివారాల్ని గోప్యంగా ఉంచడంతోపాటు పదిలక్షల రివార్డు ప్రకటించింది ఎన్ఐఏ.

# కుటుంబ శ్రేయస్సుకోసమే పనిచేసిన కాంగ్రెస్, ఆర్జేడీలు

## సోనియా గాంధీ, లాలూ లక్ష్యాలివే: పాట్నాలో అమిత్‌షా



**పాట్నా,మార్చి 9:** కేంద్ర మంత్రి అమిత్ షా నేడు బీహార్‌లో పర్యటించారు. తమ బీజేపీ ప్రభుత్వమే ప్రజలకు మేలు చేస్తుందని వెల్లడించారు.కాంగ్రెస్, ఆర్జేడీ అగ్రనాయకులు తమ కుటుంబాల ఎదుగుదల కోసమే పాటుపడ్డారని, పేదలకోసం ఏమీ చేయలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దుయ్యబట్టారు. ప్రధాని మోడీ బీజేపీ మాత్రమే పేదలకు మంచి చేయగలవన్నారు. శనివారం బీహార్‌లో పర్యటించిన ఆయన బీజేపీ ఓబీసీ మోర్చా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్‌లోని అగ్రనాయకులు ఎప్పుడూ వారి కుటుంబం కోసమే పని చేశారు. వెనబడిన వర్గాల పేరు చెప్పి.. లాలూతన జీవితమంతా కుటుంబం కోసమే పాటుపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధానిని చేయడం సోనియాగాంధీ ఏకైక లక్ష్యం. మరోవైపు లాలూజీ లక్ష్యం తన కుమారుడి తేజస్వీయాదవ్‌ను సీఎం చేయడం. పేదలకు మంచి చేయగలిగేది కేవలం మోడీ, బీజేపీ మాత్రమే. పేదల నుంచి భూమిని లాగేసుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయి. ఆ దిశగా ప్రభుత్వం ఒక మకిటీని ఏర్పాటు చేస్తుంది. లాలూ యాదవ్‌ను హెచ్చరించేందుకు ఇక్కడికి వచ్చాను.

మరోసారి ఇక్కడ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతుంది. ల్యాండ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటుంది. అని అమిత్‌షా అన్నారు. అలాగే సుదీర్ఘకాలం కాంగ్రెస్-ఆర్జేడీ రాష్ట్రంలో అధికారం ఉన్నప్పటికీ బీహార్ మాజీ సీఎం,దివంగత నేత కర్పూరీ ఠాకూర్‌ను గౌరవించలేదని విమర్శించారు. మోడీ ఆయనకు భారత రత్న పురస్కారం ప్రకటించారు.

# నాడు టివి యాంకర్..నేడు అసెంబ్లీ స్పీకర్!

**ఐజ్వాల్, మార్చి 9:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఈశాన్య రాష్ట్రం మిజోరాం రాజకీయాల్లో చరిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది. 40మంది సభ్యులున్న మిజోరాం రాష్ట్ర అసెంబ్లీకి మొట్టమొదటిసారిగా, ఎమ్మెల్యే బారిని వన్నెహసాంగి మార్చి 7న జిరిగిన అసెంబ్లీ సేషన్‌లో స్పీకర్ స్థానాన్ని అధిష్టించారు. మిజోరాం మహిళా అసెంబ్లీ స్పీకర్‌గా నియమితులయ్యారు. రాష్ట్రంలో మరింత మంది మహిళలు రాజకీయాల్లోకి వచ్చేందుకు మార్గం చూపారు. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు మహిళలు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. వీరిలో జోరెమ్ పీపుల్స్ మూవ్‌మెంట్‌కి చెందిన వన్నెహసంగి ఒకరు. మిజో నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి ఎఫ్ లాల్నున్మావియాపై ఆమె9,370 ఓట్లతో తేడాతో గెలుపొందారు. రాష్ట్రంలో అత్యంత పిన్నవయస్కురాలైన ఎమ్మెల్యేగా కూడా 32 ఏళ్ల బారిల్ వన్నెహసాంగి చరిత్ర సృష్టించారు. రాజకీయ రంగంలోకి అడుగు పెట్టక ముందు వన్నెహసాంగి ఐజ్వాల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్‌గా పని చేశారు. మేఘలయలోని షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్టర్న్ హిల్ యూనివర్శిటీ నుండి ఆర్ట్స్‌లో మాస్టర్స్ డిగ్రీచేసిన ఆమె టెలివిజన్ యాంకర్‌గా పనిచేశారు. వన్నెహసాంగికి ఆకట్టుకునే సోషల్ మీడియా ఫాలోయింగ్ ఉంది.


పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## విరి కేదారం పుస్తకావిష్కరణ- చిలకమర్తి కలం నుంచి

# సుబ్రహ్మణ్య శాస్త్రి దంపతులకు సత్కారం



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం పట్టణానికి చెందిన కవి, రచయిత చిలకమర్తి సుబ్రహ్మణ్యం శాస్త్రి స్వీయ రచనలో రూపుదిద్దుకున్న 'విరి కేదారం' పుస్తకావిష్కరణ శనివారం మండలంలోని వేములదీవి గ్రామం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగింది. ఆలయ కమిటీ సభ్యుడు చెన్నాప్రగడ చక్రధర రాజు పుస్తకాన్ని ఆవిష్కరించారు. కవి ఇందుకూరి లక్ష్మీపతి రాజు పుస్తక సమీక్ష నిర్వహించారు. చిలకమర్తి సుబ్రమణ్య శాస్త్రి ఇప్పటివరకు ఆమని, వెన్నెల వాన, హరివిల్లు పాంచజన్యం వంటి ఖండకావ్యాలను రచించారు. అలాగే అష్టావధానం, శతవధానం కార్యక్రమంలో పాల్గొన్నారు. భువన విజయం సాహిత్య రూపములో ధూర్జటి, మాదయ్య గారి మల్లన్న, అయ్యల రాజు రామభద్రుడు తదితర పాత్రలు పోషించి ప్రేక్షకుల నుండి ప్రశంసలు పొందారు. అంతేగాక ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి, అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి, అన్నవరం సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కేదారం పద్య కావ్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి మీద 20 పద్యాలను రచించి చిలకమర్తి సుబ్రమణ్య శాస్త్రి తన భక్తి ప్రవర్తలు చాటుకున్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్య శాస్త్రిని ఘనంగా సత్కరించారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉంగరాల రమేష్, వేములదేవి మాజీ సర్పంచ్ అడ్డాల శ్రీనివాస్, కోటిపల్లి ఆనందరావు, చాగంటి ఆనంద్, అడ్డాల నాగేశ్వరరావు, దేవి రెడ్డి రామకృష్ణ ఇంటి మోహనరావు, బల్ల ప్రసాద్, అడ్డాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పాలకోడేరులో ప్రత్యేక అలంకరణలో ముక్తేశ్వర స్వామి

- రుద్రాక్ష అలంకరణలో ముక్తేశ్వర స్వామి
- ఘనంగా అన్నదాన కార్యక్రమం..





పాలకోడేరు, ప్రభాత వార్త (మార్చ్ 9 ) : పాలకోడేరులోని సుబ్రహ్మణ్యపురం వద్ద వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి సమేత ముక్తేశ్వర స్వామిస్వామివారిని రుద్రాక్షలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలను పురస్కరించుకుని శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. స్వామివారిని రుద్రాక్షలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించి శివరాత్రి మరుసటి రోజు అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, గ్రామంలోని భక్తులు సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన పెద్దలకు, దాతలకు, భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 20 ఏళ్లుగా అన్యాయానికి గురవుతున్నాం

## - తాడేపల్లిగూడెం టిడిపి శ్రేణులు ఆవేదన

### - అధినేత టికెట్ లేదని చెప్పడంతో భవిష్యత్ కార్యాచరణ పై తర్జన భర్జన

తాడేపల్లిగూడెం,మార్చి 9, ప్రభాత వార్త: పొత్తుల్లో భాగంగా తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ పోటీ చేసే అవకాశం లేదని తేలిపోవడంతో ఆ పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నాయి. గత 20 ఏళ్ళుగా ఇదే అన్యాయానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితమే తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు టిక్కెట్ ఇవ్వలేనని నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న వలవల బాబ్జికి తేల్చి చెప్పేసారు. దీంతో ఆయన శనివారం స్థానిక మాగంటి ఫంక్షన్ హాల్ లో తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడిన పలువురు నాయకులు, కార్యకర్తలు బాబ్జికి టిక్కెట్ దక్కకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పొత్తులో భాగంగా తాడేపల్లిగూడెం సీటును తెలుగుదేశం పార్టీ త్యాగం చేయవలసిన పరిస్థితి రావడం పట్ల వారంతా ఆందోళనకు గురయ్యారు. గత నాలుగేళ్ళుగా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ని బ్రతికించడానికి వలవల బాబ్జి ఎంతో వ్యయ ప్రయాసలు కూర్చారని పేర్కొన్నారు. చివరకు వచ్చేసరికి టికెట్ లేదని చెప్పడం చాలా దారుణమని ఖండించారు. నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు తనకున్న ఇబ్బందులను, ఒత్తిళ్ళను తనకు సమగ్రంగా వివరించారని చెప్పారు. తనకు టికెట్ ఇవ్వకపోవడం అన్యాయమేనని చంద్రబాబు కూడా అంగీకరించారన్నారు. అయితే తనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని మాట ఇచ్చారని చెప్పారు. అయితే తాను మాత్రం తనకు పదవి ముఖ్యం కాదని, పార్టీని, తనను నమ్ముకుని ఉన్న నాయకులు, కార్యకర్తలకు న్యాయం చేయాలని చెప్పడం జరిగిందన్నారు. ఆ మేరకు 2029 వరకు కార్యకర్తలను కాపాడాలని చంద్రబాబు చెప్పారని, అయితే దానికి తాను గత ఐదేళ్లుగా పార్టీని, కార్యకర్తలను కాపాడినందుకు ఇవాళ టికెట్ లేదని, మళ్లీ 2029 లో కూడా ఇదే పరిస్థితి రాదని గ్యారెంటీ ఏముందని తాను చంద్రబాబునే అడగడం జరిగిందన్నారు. అయితే తాను పార్టీ లైనుకు కట్టుబడి ఉండే వ్యక్తిని అన్నారు. నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో తాను మిళితమై పోయానని, మనమంతా ఒక కుటుంబ సభ్యులుగా ఉంటున్నామని, ఇటువంటి పరిస్థితుల్లో తాను చంద్రబాబుకు ఎటువంటి మాట ఇవ్వలేదని వలవల బాబ్జి స్పష్టం చేశారు. నియోజకవర్గానికి వెళ్లి పార్టీ సమావేశం నిర్వహించి నాయకులు, కార్యకర్తలు అభిప్రాయాలు సేకరించి ఆ తర్వాతే తన నిర్ణయం చెబుతానని చంద్రబాబుకు స్పష్టం చేశానన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





## మావుళ్ళమ్మ ను దర్శించుకున్న మెగా స్టార్ సతీమణి సురేఖ, కుమార్తెలు





**భీమవరం మార్చి 9 ప్రభాతవార్త : భీమవరం ఇలవేల్పు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని పద్మ విభూషణ్ డాక్టర్ చిరంజీవి సతీమణి సురేఖ పెద్ద కుమార్తె సుస్మిత చిన్నకుమార్తె శ్రీజ శనివారం దర్శించుకున్నారు. ముందుగా అమ్మవారికి సురేఖ పట్టుచీర సమర్పించారు. అనంతరం చిరంజీవి పేరు మీద జనకుల గోత్రం తో పూజ కార్యక్రమాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కమిటీ భీమవరం చిరంజీవి ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షులు చల్లా రాము, చిరంజీవి ఫాన్స్ జిల్లా పూర్వఅధ్యక్షుడు బండి రమేష్ కుమార్, మగాపు భగత్ సింగ్, యాతం స్వామి, కొప్పర్తి కోటి, మాదాసు శివ, తదితరులు పాల్గొన్నారు.**

## పేకాట స్థావరం పై దాడి భారీగా నగదు స్వాధీనం?

పెనుమంట్ర, మార్చి-09, ప్రభాతవార్త:: మండల కేంద్రం పెనుమంట్ర పరిధిలో జిల్లా ఎస్పీ అజిత ఆదేశాలతో స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు శనివారం పేకాట స్థావరంపై దాడి చేసినట్లు సమాచారం. ఈ దాడిలో 27 మందిని అదుపులో తీసుకుని, సుమారు రూ. 23.00 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ దాడిలో ప్రముఖులు, రాజకీయ నాయకులు ఉన్నట్లు సమాచారం. పేకాటపై దాడికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జంగారెడ్డిగూడెంలో 13వ తేదిన వైసీపీ మహాసభ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని దండమూడి కళ్యాణ మండపంలో ఈ నెల 13న వైసీపీ మహాజభను ఏర్పాటు చేశామని చింతలపూడి వైసీపీ అభ్యర్థి కంభం విజయరాజు, వైసీపీ నాయకులు జెట్టి గుర్నాథరావు శనివారం మీడియాకు తెలిపారు. స్థానిక గుర్నాథరావు క్యాంపు కార్యాలయంలో వారు ఇరువురు మీడియాతో మాట్లాడారు. జంగారెడ్డిగూడెంలో 13న జరగనున్న వైసీపీ సభ చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లో వైసీపీ గెలుపునకు నాంది కావాలని వారు తెలిపారు. ఆ రోజున పెద్ద సంఖ్యలో నాయకులు వైసీపీలో చేరనున్నారని తెలిపారు. ఈ సభలో వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ మిథున్‌రెడ్డి, జిల్లా వైసీపీ నాయకులు పాల్గొంటున్నారని వివరించారు. మద్ది ఆంజనేయస్వామి వారి దేవాలయం వద్ద నాయకులకు ఘన స్వాగతం పలికిన దండమూడి కళ్యాణ మండపం వరకు ర్యాలీగా తీసుకొని వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి, పోలవరం, నియోజకవర్గాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని విజయరాజు, గుర్నాథరావు పిలుపునిచ్చారు.

## రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ఎన్నికల పై స్పష్టత అవసరం.

### - నియమావళిని ఉల్లంఘించరాదు. - జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్.



భీమవరం: మార్చి 9 ప్రభాతవార్త రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికలు -2024 పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రవర్తన నియమావళి పరిధిలోకి వస్తారన్నారు.ఎన్నికల కమీషన్ ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వడం జరుగుతోందని, వాటిని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయడం జరుగుతుందని, సూచనలపై అవగాహన ఉండడం ఎంతో కీలకమన్నారు. ఏదైనా సందేహాలు ఉన్నా తమ దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ఎన్నికల్లో ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అన్న అంశాలపై పూర్తి స్పష్టత ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఎట్టిపరిస్థితుల్లోనూఉల్లంఘించరాదన్నారు.ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రియ చాలాముఖ్యమైనదని,వీలైనంతవరకు ముందుగానే నామినేషన్ వేసుకునేలా అభ్యర్థులకు తెలియ జేయాలన్నారు. సంబంధిత ఆర్ఓ ముందుగానే చెక్ చేసుకుని ఏదైనా వివరాలు అవసరమైతే సమాచారం అందిస్తారన్నారు. రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల కమీషన్ సూచనలు, ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన ఉన్నవారిని పోలింగ్ ఏజెంట్లుగా నియమించుకోవాలన్నారు. ఈవీఎం డెమోనిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టామని, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈ ప్రక్రియను చేపట్టడం జరిగిందని, ఈవీఎంలపై కూడా పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఈవీఎంలు, మాక్ పోల్, ప్రొసీజర్స్, పోల్ డే రోజు ఏం చేయాలి అనే దానిపై సందేహాలు లేకుండా పూర్తి స్పష్టతతో ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల కోసం సెంట్రలైజ్డ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, సోషల్ మీడియా సెల్, మీడియా మానిటరింగ్ సెల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి 95 లక్షల రూపాయలు, అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 40 లక్షల రూపాయలు అభ్యర్థులు వ్యయ ఖర్చు చేయాలని ఎన్నికల కమీషన్ సూచించడం జరిగిందని, అందుకు లోబడి అభ్యర్థుల వ్యయ ఖర్చు జరిగేలా చూడాలన్నారు. ర్యాలీలు, సమావేశాలు, పబ్లిక్ మీటింగ్స్, హోర్డింగ్స్, భోజనాలకు ఎంత ఖర్చవుతుంది అనేది రేట్ చార్ట్ ఫిక్స్ చేస్తారని, ఎన్నికల్లో వ్యయ ఖర్చు అనేది చాలా సెన్సిటివ్ పార్ట్ అని, ఏమైనా మిస్ అయినా నియమించిన టీమ్ ల దృష్టికి వెళ్తాయన్నారు. అభ్యర్థులకు ఫైనాన్షియల్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్ చాలా ముఖ్యమైన దన్నారు. పోలింగుకు 48 గంటల ముందు చేయాల్సిన పనులపై, అన్ని రకాల అంశాలపై పూర్తిగా అవగాహన అవసరం అన్నారు. ఎలాంటి విమర్శలు గొడవలు రాకుండా చూసుకోవాలని, మద్యం, డబ్బు పంపిణీ జరగకుండా చూడాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, సువిధ, సివిజల్ యాప్ ల గురించి, ఐటి అప్లికేషన్స్ పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగు రోజు ఓటు వేయడంపై ఓటర్లకు అవగాహన కల్పించాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని చెప్పాలన్నారు. అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులను బలోపేతం చేశామని, సీజర్స్ నమోదు చేస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలు అన్ని తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్సూచించారు .ఈకార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, విశ్రాంతి ఆర్డీవో, మాస్టర్ ట్రైనర్ యం.చక్రపాణి, భీమవరం ఆర్డీవోలు కె.శ్రీనివాసులు రాజు, తాడేపల్లి గూడెం కె.చెన్నయ్య, జిల్లా శిక్షణ నోడల్ అధికారి కె.సి.హెచ్. అప్పారావు, ఆచంట నియోజక వర్గం ఆర్ఓ వి.స్వామి నాయుడు, తణుకు నియోజకవర్గం ఆర్ఓ జెడ్.వెంకటేశ్వర రావు, ఎలక్షన్స్ సుపర్డెంటు సి.హెచ్. దుర్గా ప్రసాదు, ఎలక్షన్స్ డిప్యూటీ తహాశీల్దారు యం.సన్యాసి రావు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు గూడూరి జగదీష్, కామన నాగేశ్వర రావు వైస్సార్సిపి, మరపట్ల శ్యాంబాబు, కొట్టి. నరసింహా మూర్తి(పండు) టిడిపి, బి. బలరామ్ సిపియం, అరేటి మృత్యుంజయ రావు సిపిఐ, వై.దేవేంద్ర ఫణికర్ జనసేన, గంజి మురాజ్జీ రాజు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్), కొలుకులూరి క్ఏఅర్జునరావు కాంగ్రెసు, పి.నాగేశ్వరరావు బిజెపి, కాటూరి కరుణాకర్, గొట్టుముక్కల శివాజీ బీఎస్పీ, తదితరులు పాల్గొన్నారు.



**నరసాపురంలో ప్రముఖ విద్యాసంస్థ జె సికిలే స్కూల్లో వార్షికోత్సవం సందర్భంగా పాల్గొన్న ముదునూరి ప్రసాద్ రాజు. ఆయనకు మెమెంటో అందిస్తున్న కరస్పాండెంట్ సికిలే పెర్సిపాల్. నరసాపురం ప్రభాతవార్త**



## సార్వత్రిక ఎన్నికల్లో చీకటి పాలనకు స్వస్తి పలకాలి : ఉమ్మడి పార్టీ అభ్యర్థి బడేటి చంటి పిలుపు

ప్రభాతవార్త-ఏలూరు : త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల ద్వారా రాష్ట్రంలో నెలకొన్న చీకటి పాలనకు స్వస్తి పలికేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి పిలుపునిచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఏలూరు 20వ డివిజన్ నరసింహారావు పేట, ఏలూరు మార్కెట్ యార్డుల్లో శనివారం నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్రలో బడేటి చంటి ప్రజలను కలుసుకుని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హమాలీలను ఆప్యాయంగా పలకరిస్తూ ఎదుర్కొంటున్న ఇబ్బందులను, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీశారు. టిడిపి జనసేన కూటమి అధికారులకు వస్తే అమలు చేసే ఉమ్మడి మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరకు వస్తున్న కొద్దీ ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని, వైసిపి ప్రభుత్వ ధమనకాండపై ప్రతి ఒక్కరూ చైతన్య వంతులయ్యారని చెప్పారు. జగన్ రాక్షస పాలన మళ్లీ రాకూడదన్న దృఢ నిశ్చయం ప్రజల్లో కనపడుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతృప్తిగా లేదని బడేటి చంటి విమర్శించారు. వ్యాపారస్తులను కూడా బెదిరిస్తూ వారు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే అవకాశం లేకుండా చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల కార్మికుల జీవితాలను ఛిద్రం చేశారని, కష్టపడే వారికి కూడా పని లేకుండా చేశారని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రతి ఒక్కరూ జీవించేలా పరిస్థితులు మారాలంటే టిడిపి- జనసేన అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మహిళలకు టిడిపి తొలి నుంచి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రస్తుతం మహిళల కోసం కలలకు రెక్కలు పేరుతో సరికొత్త పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ ఆడబిడ్డ ఇంటికి పరిమితం కాకూడదనే ఉద్దేశంతో చదువు కోసం ఈ కొత్త పథకాన్ని టిడిపి జనసేన కూటమి ప్రకటించిందన్నారు. ఇంటర్ పూర్తి చేసుకున్న మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకుంటే ఉన్నత చదువులకు బ్యాంకు రుణానికి టిడిపి-జనసేన కూటమితో ఏర్పడే కొత్త ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న



నియంత పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బడేటి చంటి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ఎన్ఆర్ నాగేశ్వరావు, డివిజన్ ఇంచార్జ్ కప్పా ఉమా, ఏఎంసి మాజీ చైర్మన్ పూజారి నిరంజన్, క్లస్టర్ ఇంచార్జ్ అమరావతి అశోక్,రెడ్డి నాగరాజు, గవ్వ నారాయణరావు, అక్కయ్య చౌదరి, ఆర్కే ప్రసాద్, బాబ్జి, శ్రీరామ్, వాసు, రామక్రిష్ణ, కొండలరావు, గాంధీ, సాగర్, రాజా మరియు టీడీపీ నాయకులు, మార్కెట్ యార్డ్ వర్తకులు, హమాలీలు పాల్గొన్నారు.

## తేతలి లో పోలీస్ కవాతు



అత్తిలి – మార్చి 9( ప్రభాత వార్త ):రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి తణుకు మండలం తేతలిలోని ఓటర్లు స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోనే విధంగా పోలీసులు కవాతు నిర్వహించారు. ఓటువేసుకొనేందుకు ప్రజలు, ఓటర్ లలో ధైర్యం, భద్రత భావాన్ని నింపేందుకు సాయుధ బలగాలచే కవాతు నిర్వహించారు. రురల్ సి.ఐ జివివి నాగేశ్వరరావు , ఎస్.ఐ ఏ . అప్పారావు తదితరులు పాల్గొన్నారు .

## అంగన్వాడి వర్కర్స్ కు శిక్షణ.



అత్తిలి– మార్చి 9( ప్రభాత వార్త):అత్తిలి మండలంలో అంగన్వాడి వర్కర్స్ , హెల్పర్స్ యూనియన్ హెల్పర్స్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు అత్తిలి మండలం యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ శిక్షణ కు ప్రిన్సిపల్ మమత, శాంతి కుమారి వ్యవహరించారు . శిక్షణ లో కే ఝూన్సీ పోరాటాలు, ఉద్యమాలు ప్రాముఖ్యతను వివరించారు. సిఐటి యు నాయకులు పి వి ప్రతాప్ కార్మికులకు రాజకీయాలకు మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి డి కళ్యాణి , హసీనా , కౌలు రైతు నాయకులు కేత గోపాలం, సిఐటియు మండల కార్యదర్శి ధర్మేంద్ర , పి మాధవి, సత్యవతి పాల్గొన్నారు.

## పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించండి



అత్తిలి– మార్చి 9 ( ప్రభాత వార్త): ప్రతి తల్లి తన బిడ్డకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఐసిడిఎస్ మంచిలి సెక్టార్ పర్యవేక్షకురాలు పి. మహాలక్ష్మి అన్నారు . అత్తిలి మండలం ఆరవల్లి అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలను ప్రారంభించారు. పౌష్టికాహారం వాళ్ళ పిల్లల్లో మేధోశక్తి చురుకుదనం పెరుగుతుందని అన్నారు. గర్భవతులకు , బాలింతలకు , కిశోరబాలికలకు పౌష్టికాహార ప్రాధాన్యతను వివరించారు. పాఠశాలా ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, కార్యకర్తలు ఉండ్రాజవరపు రాణి ,సంధి విజయ, వి ఎల్. ఎం. కుమారి ,సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ మహిళా సిబ్బందికి పోటీలు



. అత్తిలి – మార్చి 9( ప్రభాత వార్త ):మహిళా దినోత్సవ కార్యక్రమం లలో భాగంగా తణుకు డిపో గారేజ్ ఆవరణలో మహిళా ఉ ద్యోగులకు లెమన్ , స్పూన్ , మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు . మ్యూజికల్ చైర్ లో కండక్టర్ జాగు నాగ కుమారి, లెమన్ , స్పూన్ లో ఆర్. టీ. సి. కానిస్టేబుల్ మడికి దుర్గ విజేతలు గా నిలిచారు. ఈ కార్యక్రమం లో ఉత్సాహం గా పాల్గొన్న మహిళా ఉద్యోగులను డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ అభినందించి విజేతలకు 12 న భీమవరం లో జిల్లా ప్రజా రవాణాధికారి అడ్డగడ వీరయ్య చౌదరి బహుమతులు అందచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తన్నీరు పున్నయ్య, గారేజ్ ఇంచార్జి శ్రీనివాస్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా, డిపో క్లర్క్ కుమారి, ఎస్ డి ఐ. రాజు, డి యమ్ ఈ షేక్ లాల్, గారేజ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరేగింపుతో బయలుదేరిన శివపార్వతులు



చాట్రాయి, మార్చి9, ప్రభాతవార్త : శివరాత్రి సందర్భంగా అనేక విశేష పూజలు అందుకున్న చాట్రాయిలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి శుక్రవారం రాత్రి కళ్యాణం జరుపుకొని శనివారం సాయంత్రం ఊరేగింపుతో బయలుదేరారు. చాట్రాయి గ్రామంలోని ప్రధాన రహదారులలో శివపార్వతులు ఊరేగింపుతో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు శివపార్వతులను దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ సురేష్, గోళ్ళ గురునాథరావు, గోళ్ళ కృష్ణ, కృష్ణ బాబు, వీసం నరసింహారావు, రంగనాథ్, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవేపై మట్టి టిప్పర్లను అడ్డుకున్నరైతులు

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** మండలంలోని పేరంపేట గ్రీన్ ఫీల్డ్ హైవేపై శనివారం మట్టి టిప్పర్లను రైతులు అడ్డుకున్నారు. మట్టి రవాణా చేస్తున్న టిప్పర్లు రోడ్లకు తడపకుండా పంట పొలాలు మధ్యలో నుంచి తిరగడంతో వర్జీనియా పొగాకు బ్యారన్ తోటలు నాశనమైపోతున్నాయని రైతులు ఆగ్రహంతో టిప్పర్లను అడ్డుకున్నారు. కాంట్రాక్టర్లకు ఎన్నిసార్లు చెప్పినా తూతూమంత్రంగా తడిపి వదిలేస్తున్నారని రైతులు ఆరోపించారు. తమ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లితే ఆందోళన ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

# వేల్పూరు లో ఆరిమిల్లి పాదయాత్ర



అత్తిలి – మార్చి 9( ప్రభాత వార్త ):సకల జనుల చైతన్యం కోసం నిర్వహించిన రేపటికోసం పాదయాత్ర లక్ష్యం నెరవేరిందని తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. వైసీపీ అసమర్థ, అరాచక పాలన మీద అన్ని వర్గాల ప్రజల్లోనూ అవగాహన కలుగుతోందని ఆయన వివరించారు. పాదయాత్ర చివరి రోజు తణుకు మండలం వేల్పూరు గ్రామంలో నిర్వహించారు. ఎన్టీయార్ విగ్రహం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్ కోసం, తణుకు ప్రజల వికాసం కోసం పాదయాత్ర చేసినట్లు వెల్లడించారు. అన్ని వర్గాల ప్రజలూ వైసీపీ పాలనతో విసిగిపోయారని వివరించారు. నాలుగున్నర ఏళ్ల పరిపాలనలో ప్రగతి అంతా పడకేసిందని, పరిస్థితులు అస్తవ్యస్తం గా ఉన్నాయని ఆరిమిల్లి రాధాకృష్ణ వివరించారు. నియోజకవర్గం అంతటా రోడ్లు సక్రమంగా లేవని ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడించారు. డ్రైనేజీ పరిస్థితి పూర్తిగా అదుపు తప్పిందని పేర్కొన్నారు. అన్ని చోట్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని, సమస్యల గురించి పట్టించుకొనే నాథుడు లేదని వివరించారు. రాబోయే కాలంలో తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. చివరగా గ్రామంలో భారీ కేక్ ను తీసుకొని వచ్చి కేక్ కటింగ్ చేయించారు. ఉత్సాహంగా పాదయాత్ర ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తణుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పితాని మోహన్ , తణుకు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్ ,వేల్పూర్ గ్రామ సర్పంచ్ విశ్వనాథం వేల్పూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రెడ్డి కేశవ, వేల్పూరు గ్రామం ఉప సర్పంచ్ గున్నం రాజారావు ,మాజీ ఉపసర్పంచ్ రెడ్డి నరేంద్ర ప్రసాద్, సప్పవరపు నాగేశ్వరరావు, పెన్నాడ సత్యనారాయణ, సాదే శామ్యూల్ రాజు, పోలవరపు అనంతలక్ష్మి, రెడ్డి శివ, గడిగట్ల జయచంద్, సుంకర వెంకట్రావు, బొమ్మాడ ప్రదీప్ ,గొల్ల రామాంజనేయులు, కాసాని సత్యనారాయణ, టేకు ప్రసాద్, మండ నాగ వెంకటకుమార్, వల్లూరి రమేష్ వల్లూరి మోహన్ తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## టీడీపీలో భగ్గుమంటున్న నాయకులు, కార్యకర్తలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : పోలవరం అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీ – జనసేన పొత్తులో భాగంగా ఎమ్మెల్యే సీటు జనసేనకు కేటాయించారన్న సమాచారంతో టీడీపీ పార్టీలోని నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. బుట్టాయగూడెంలో శనివారం నియోజకవర్గ టీడీపీ కన్వీనరన్ బొరగం శ్రీనివాసులు కార్యాలయం వద్ద టీడీపీ శ్రేణులు అత్యవసరంగా సమావేశమయ్యారు. బొరగం శ్రీనివాస్‌కు పోలవరం సీటు ఇవ్వాలని నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. పోలవరం సీటు జనసేనకిస్తే సీటు పోతుందని నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను బాహాటంగానే వెలిబుచ్చారు. సీటు టీడీపీకి కేటాయించకపోతే తెలుగుదేశం పార్టీకి రాజీనామాలు చేస్తామని నాయకులు, కార్యకర్తలు సమావేశంలో ప్రకటించారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి పలువురు టీడీపీ శ్రేణులు హాజరయ్యారు.

## సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### - బిజెపి మండల కన్వీనర్ నాగమోహన శర్మ




చాట్రాయి,మార్చి9, ప్రభాతవార్త : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినం సూర్య ఘర్ యోజన పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని చాట్రాయి మండల కన్వీనర్ ఆదిమూలం నాగమోహన్ శర్మ చెప్పారు. శనివారం చాట్రాయి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నందు ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం వల్ల కరెంటు బిల్లు పూర్తిగా తగ్గే అవకాశాలు ఉన్నాయని రెండు కిలో వాట్స్ విద్యుత్ కోసం సోలార్ పరికరాన్ని అమర్చుకుంటే 60 వేలు ఖర్చు అవుతుందని దీనిలో కేంద్ర ప్రభుత్వం 30,000 సబ్సిడీ అందిస్తోందని మిగిలిన పైకాన్ని బ్యాంకుల్లో రుణం తీసుకునే విధంగా పథకాన్ని రూపొందించారని చెప్పారు. కావున ప్రతి ఒక్కరూ ఈ పథకం వివరాలు తెలుసుకొని పోస్ట్ ఆఫీస్ లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ముందుగా ఇటువంటి పైకం కట్టే పని లేదని స్పష్టం చేశారు. చాట్రాయి మండలం%శ్రీశీ% ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ఆన్లైన్ చేయించుకొనుటకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి పథకం యొక్క వివరములు వివరించి ఆన్లైన్ చేయించుకొనుటకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. బద్వేల్ ఇంకా చనిపోయిన పోస్ట్ ఆఫీస్ లో బుర్రి శ్రీకర్, నెక్కలపు వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఓబిళ్ళ నేని రాజా, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కనమత రెడ్డి ముత్తారెడ్డి, బిజెపి చాట్రాయి మండల జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు తుమ్మల జగన్,సవిరి దుర్గాప్రసాద్, పోస్టుమాస్టర్ ఏ సుకన్య పాల్గొన్నారు మొహరంపూడి శ్రీహరి బజ్జూరి గోపి, బాబ్జీ, శెట్టి శ్రీనివాసరావు, మండల కొ కన్వీనర్ కలవల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపల్లె అభివృద్ధి చెందటమే జగనన్న లక్ష్యం.. ఎమ్మెల్యే.దూల నాగేశ్వరరావు.



ముదినేపల్లి. మార్చ్ 9( ప్రభాతవార్త). రాష్ట్రం బాగుండాలి అంటే పల్లెలు అభివృద్ధి చెందాలి అన్నదే జగనన్న లక్ష్యం అని ఆ పార్టీ నాయకులు కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించబడిన సచివాలయం శనివారం అంగరంగ వైభవంగా ముఖ్య అతిథులు ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించి. మరొక్కసారి రాష్ట్ర అభివృద్ధి మరింత జరగాలంటే మన ప్రియతమా ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదేవిధంగా గ్రామంలో ఇప్పటికే అన్ని రకాల వసతులతో నాడు నేడు అనే కార్యక్రమంలో పాఠశాలల అభివృద్ధి చేసి రాష్ట్రాలకి ఆదర్శంగా నిలిచిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలిదిండి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, ఎంపీపీ రాంశెట్టి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, జడ్పిటిసి సభ్యులు వెంకటేశ్వరమ్మ, గ్రామ సర్పంచి శ్రీలం రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సతీష్ బాబు, గ్రామస్తులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## పాలి ప్రసాద్ మృతికి పలువురు సంతాపం



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పాలి ప్రసాద్ మృతి టీడీపీ తీరని లోటని పలువురు టీడీపీ నాయకులు శనివారం తీవ్ర సంతాపం ప్రకటించారు. టీడీపీ ఆవిర్భాం నుంచి పాలి ప్రసాద్ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించి పార&ఈట రాష్ట్ర నాయకుల అభిమానం చూరగొన్నారు. ఏలూరులోని పార్టీ కార్యాలయానికి కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. పాలి ప్రసాద్ మృతికి ఆయనకు ఆత్మీయుడైన టీడీపీ సీనియర్ నాయకుడు మండవ లక్ష్మణరావు, పట్టణ, మండల పార్టీ నాయకులు పలువురు సంతాపం ప్రకటించారు.

## శ్రీనివాస కళ్యాణం... కమనీయం....

### -పట్టు వస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం కొట్టు దంపతులు



తాడేపల్లిగూడెం, మార్చి 9: ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జరుగుతున్న ధర్మ ప్రచార మహోత్సవంలో భాగంగా శనివారం రాత్రి తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కనుల పండుగగా జరిగింది. స్వామివారు అమ్మవార్లు భక్తులకు కళ్యాణమూర్తులుగా దర్శనమిచ్చారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, సౌదని కుమారి దంపతులు స్వామివారికి



అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. వేలాదిమంది భక్తులు హాజరై శ్రీనివాస కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. మంత్రి కొట్టు సారథ్యంలో దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ధార్మిక పరిషత్తు నిర్వహణలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం మహోత్సవం జరిగింది. టిటిడి ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, తాళ్లపాక అన్నమాచార్యులు వంశస్థులు, టీటీడీ నుంచి వచ్చిన వేద పండితులు, అర్చక స్వాములు అత్యంత వైభవంగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ప్రఖ్యాత వేద పండితులు వేదాంతం రాజగోపాల చక్రవర్తి పర్యవేక్షించారు. మంత్రి కొట్టు దంపతులతో పాటు కొట్టు తాతాజీ, కొట్టు విశాల్, ఇంకా పలువురు కొట్టు కుటుంబీకులు పాల్గొన్నారు. సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, ద్వారకాతిరుమల దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ గంటి చిన్న సర్వేశ్వరరావు, బలుసులమ్మ గుడి దేవస్థానం చైర్మన్ కొట్టు అంజిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు వట్టిప్రోలు రాము, గార్లపాటి వీరకుమార్, పెదప్రోలు వెంకట భాస్కరాచార్యులు, అప్పన రమేష్, నున్న శ్రీ రంగనాయకులు, గుంటుపల్లి రామస్వామి, తదితరులు పాల్గొన్నారు. శ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులందరికీ శ్రీవారి లడ్డుతో పాటు తిరుచానూరు పద్మావతి అమ్మవారి లడ్డు ప్రసాదాలను డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అందజేశారు.

# ప్రజా కోర్టులో జగన్ ఓటమి ఖాయం

## మాజీమంత్రి పితాని





పెనుమంట్ర, మార్చి–09, ప్రభాతవార్త: జగన్ దుర్మార్గమైన పాలనకు ప్రజాకోర్టులో ఓటమి ఖాయమని ఆచంట టిడిపి, జనసేన అభ్యర్థి పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం పెనుమంట్ర మండలం పొలమూరులో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించారు. వాలంటీర్ వ్యవస్థను అడ్డు పెట్టుకొని కొందరు వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. నియోజకవర్గంలో ఒక ట్రైనర్ వాలంటీర్లకు నిర్దేశిస్తుందని ప్రజాధనాన్ని తీసుకుని వాలంటీర్లు పార్టీ కార్యకర్తల వ్యవహరించడం సరికాదన్నారు. వాలంటీర్లు ఎన్నికల్లో డబ్బు పంపిణీ, మద్యం పంపిణీ భాగస్వాములయితే అనర్హులను చేస్తామన్నారు. రాత్రికి రాత్రే వైసీపీ నేతలు పెనుమంట్ర మండలం బ్రహ్మణచెర్వులో పేదల స్థలాల దురాక్రమణ చేశారన్నారు. రెవెన్యూ అధికారులను సైతం లెక్క చేయకుండా ఎమ్మెల్యే రంగరాజు తాబేదాలు ఇష్టారాజ్యంగా భూ దందాలు అక్రమాలు అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే రంగనాథరాజు అధికార దుర్వినియోగం, నియోజకవర్గంలో స్థలాలు అమ్మకాలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలనీరుద్రరాజు,పొలమూరు గ్రామంలోని నాగళ్ళదిబ్బలో 26 మంది అనర్హులకు పట్టాల మ్ముకున్నారని అన్నారు. గ్రామంలో చెత్త సేకరించలేని చెత్త ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. పొలమూరులో గ్రామ పంచాయతీలో రూ. 50 లక్షల నిధులు దుర్వినియోగంపై జనసేన నేతలు ఫిర్యాదు చేసినా అధికారులు కనీస చర్యలు తీసుకో లేదని, మా ప్రభుత్వం రాగానే సమగ్ర విచారణ చేసి నిగ్గు తేలుస్తామని అన్నారు. పితాని వెంట నియోజకవర్గ పరిశీలికలు రుద్రరాజు వెంకటరామరాజు, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు వెంగళదాసు దానయ్య, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వెలగల బులిరామరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కార్యదర్శులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి, గూడూరి మురళీమోహన్, జనసేన మండల అధ్యక్షులు కోయా వెంకట కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీలపై హింసకు వ్యతిరేకంగా ఉద్యమించాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : స్త్రీలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా నాయకుడు కేవీ.రమణ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 1 నుంచి 15వ తేది వరకు జరపాలని ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు జంగారెడ్డిగూడెం ముత్రాసీ పేటలో శనివారం సభ జరిగింది. ఈ సభలో రమణ మాట్లాడుతూ మహిళల హక్కులు గురించి సవివరింగా తెలిపారు. వాసుబోయిన సాయమ్మ, వి.దుర్గ, అక్కల అన్నపూర్ణ, రొయ్యల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం - నిమ్మల సూర్యకుమారి

### - పాలకొల్లు పట్టణ 7,8 వార్డుల్లో లో ఇంటింటి ప్రచారం



పాలకొల్లు ప్రభాతవార్త: అధికారంలోకి రాబోయే టిడిపి,జనసేన కూటమి ప్రభుత్వంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం అమలవుతుందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సతీమణి సూర్య కుమారి తెలిపారు. ఆమె శుక్రవారం మన పాలకొల్లు మన రామానాయుడు ఇంటింటి పాదయాత్రలో భాగంగా పాలకొల్లు పట్టణ 7, 8 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలతో కలిసి ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల కోసం పనిచేసే ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. రాబోయే టిడిపి జనసేన హయాంలో ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ 1500 చొప్పున లబ్ధి చేకూరుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలైన పథకాలు అమలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షురాలు కర్నేన రోజారమని,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కర్నేన గౌరునాయుడు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పేచ్చెట్టి బాబు, పట్టణ టిడిపి అధ్యక్షులు %స్త్రజ%, తమ్మినిడి సత్యనారాయణ,వరద శేషు,పొడకలపల్లి కృష్ణమోహన్,మజ్జి మహాలక్ష్మి,రెల్లి రమాదేవి,పైలా లక్ష్మణ్ జనసెనా నాయకులుపట్టణ అధ్యక్షుడు సిడగం సురేంద్ర. ఉ పాధ్యక్షుడు పినిశెట్టి శ్రీనివాసరావు. ఉపాధ్యక్షుడు విన్నకోట గోపి. కార్యదర్శి బిట్టా లక్ష్మీనారాయణ. కార్యదర్శి బోద్దని శిరీష్. ప్రధాన కార్యదర్శి కొమ్ములు దినేష్. కార్యదర్శి ముచ్చర్ల శ్రీనివాస్. పెనుమాదం ఎంపీటీసీ మానేపల్లి శ్రీధర్. సుంకర గణేష్ వీర మహిళ విభాగం మై గాపుల పద్మ .7 వార్డ్ ప్రెసిడెంట్ మద్ది కానీ అనిల్ కుమార్. 8 వార్డ్ ప్రెసిడెంట్ కునప రెడ్డి లక్ష్మీనారాయణ. మరియు జన సైనికులు పాల్గొన్నారు.

## అందరినిర్ణయం మేరకే ఎమ్మెల్యేగా పోటీ చేస్తా

### - అధికారం కావాలంటే రాజకీయంగా ఎదగాలి

### - దళిత ఆత్మీయ సమావేశంలో బొడ్డు నోబుల్



కైకలూరు మార్చి 9 (ప్రభాతవార్త) గత 13 ఏళ్లుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని లక్షలు ఖర్చుపెట్టినా తనకు గుర్తింపు లేదని తన సామాజిక వర్గానికి న్యాయం చేయలేకపోయానని కాబట్టి త్వరలో మీ అందరి నిర్ణయం మేరకు ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బొడ్డు నోబుల్ తెలిపారు. శనివారం కైకలూరు పట్టణంలోని సిఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన దళిత ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రథమంగా బొడ్డు నోబుల్ నివాసం నుండి తాలూకా సెంటర్ వరకు 500 మంది బైక్ ర్యాలీ గా తరలివచ్చి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. అక్కడ నుండి సభా ప్రాంగణం వరకు ర్యాలీగా డీజే స్టెప్పులతో బాణ సంచాలతో తరలి వెళ్లారు. ర్యాలీలో నోబుల్ హుషారుగా ప్రజలకు అభివాదాలు చేసారు. సభా ప్రాంగణంలో బొడ్డు నోబుల్ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో 50 వేల ఓట్లు కలిగి ఉన్న దళితులు వివక్షతకు గురవుతున్నారన్నారు. దళితులకు అధికారం కావాలంటే ముందు రాజకీయ శక్తిగా ఎదగాలన్నారు. తాను రాజకీయంగా ఉన్నానని పేరే గాని ఉపయోగం లేదన్నారు. స్థానిక శాసనసభ్యులు ఒక సభలో వార్డు సభ్యుడుగా గెలవలేని వ్యక్తిని రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా ఎంపిక చేశానని దుర్భాషలాడినట్లు ఒక ఆడియో విడుదల చేశారు. జరగనున్న ఎన్నికల్లో దళితులంతా ఐకమత్యంగా ఉండి సత్తా చాటాలన్నారు. తాను ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్ని పార్టీలు సీట్లు కేటాయించిన అనంతరం తాను ప్రకటిస్తానని పేర్కొన్నారు. అవసరమైతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి నియోజవర్గం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పార్టీలకతీతంగా నియోజకవర్గంలోని దళితులంతా పాల్గొన్నారు.



## వైసీపీ నాయకులకు అభినందనలు



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** వైసీపీలో ఇటీవల సీఎం జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో చేరిన స్థానిక రాజకీయ ప్రముఖులు జెట్టి గుర్నాథరావు, చింతలపూడి వైసీపీ అభ్యర్థి కంభం విజయరాజు, మాజీ జెడ్పీటీసీ ముప్పిడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీలకు శనివారం మర్యాదపూర్వకంగా మండలంలోని పంగిడిగూడెం గ్రామ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. గుర్నాథరావు వైసీపీలో చేరడంతో పార్టీకి ఎంతో బలం చేకూరినట్లయిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంగిడిగూడెం ఎమ్పీటీసీ రవి, మాజీ ఎమ్పీటీసీ మాండ్రు బాలవర్ధన్, సీనియర్ నాయకులు లింగ స్వామి, గంజి వినోద్, మాండ్రు బాలకృష్ణ, పవన్, పెద్దిరాజు తదితరులు ఉన్నారు. జిల్లా రజక సంఘం అధ్యక్షుడు చాటపర్తి పోశిబాబు గుర్నాథరావుకు శుభాకాంక్షలు అందజేశారు.

# అభివృద్ధి సంక్షేమమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారు

- నూజివీడు ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు
- ఎంతమంది పొత్తు పెట్టుకున్నా జగనన్నను ఓడించలేరు
- ఓటమి భయంతోనే పొత్తుల కోసం వెంపర్లాడుతున్నారు



చాట్రాయి, మార్చి9, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్ర రాష్ట్రంలో చేసిన అభివృద్ధి,సంక్షేమమే తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారులకు వస్తుందని నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు అన్నారు. శనివారం చాట్రాయి మండలంలోని చనుబండ, చాట్రాయి, పోలవరం, మర్లపాలెం, కొత్తగూడెం, తుమ్మ గూడెం, చిత్తపూరు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. చాట్రాయిలో నిర్మాణం చేసిన సిమెంట్ రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం పోలవరంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించబోయే పెట్రోల్ బంకుకు శంకుస్థాపన చేశారు. పోలవరం సహకార సంఘంలో నిర్మాణం చేసిన అదనపు గదులను ఆయన ప్రారంభించారు. ఎంపీ నిధులతో నిర్మాణం చేసిన కమ్యూనిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఎన్నో ఏళ్ల నుండి ప్రజలు ఎదురు చూస్తున్న పోలవరం యడవల్లి రోడ్డు నిర్మాణంతో పాటు కాజ్ వే నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలుగా నవరత్నాలు పేరుతో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని దీనివల్ల ప్రతి కుటుంబంలో లబ్ధి చేకూరిందని చెప్పారు. పార్టీలకతీతంగా పథకాల అమలు చేస్తున్నారని విధులు తిరిగి ఆశీర్వదిస్తాననే నమ్మకంతోనే ఎన్నికలకు సిద్ధం అంటూ బయలుదేరారని చెప్పారు. చంద్రబాబు నాయుడు ఓటమి భయం పట్టుకొని పొత్తు పెట్టుకోమని బిజెపి పెద్దలు ఢిల్లీలో ఎన్నిసార్లు తరిమి కొట్టినా ఓటమి భయంతో బిజెపి పెద్దల వద్ద ప్రాధేయ పడుతున్నారనిఆరోపించారు. ఎంతమందితో పొత్తు పెట్టుకుని చంద్రబాబు ఎన్నికలకు దిగినా జగన్మోహన్ రెడ్డి మాత్రం ఒంటరిగా ఎదుర్కొంటారని ఆ సత్తా ఆయనకు ఉందని చెప్పారు. 40 సంవత్సరాలు సీనియర్ నాయకుడు అని చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు ఒంటరిగా ఎన్నికల్లో ఎదుర్కొనే ధైర్యం లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. కేవలం అధికార దాహం తోనే ముఖ్యమంత్రిపై విమర్శలు చేస్తున్నారని ప్రజలు వాటిని పట్టించుకునే పరిస్థితిలో లేరని ఆయన అభిప్రాయపడ్డారు. జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న సిద్ధం సభలకు ప్రజలు తండోపతండాలుగా హాజరవుతున్నారని దీనితో చంద్రబాబు నాయుడుకు మరింత భయం పట్టుకుందని ఆరోపించారు. ప్రతి ఇంట్లో ప్రభుత్వం అందించిన పథకం వల్ల లబ్బి పొందారని ఓటు వేసే సమయంలో వాటిని గుర్తు చేయాల్సిన బాధ్యత వాలంటీర్ల పైన ఉందని చెప్పారు. పారదర్శక పాలన అందించేందుకు గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి పాలన సాగించారని ఎక్కడ ఎటువంటి అవినీతి ఆరోపణలు రాలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, కెడీసిసి చైర్మన్ తాతినేని పద్మావతి, ఎంపీపీ లంకా నిర్మల, పోలవరం సహకార సంఘం అధ్యక్షులు చెలికాని సత్య ధర్మారావు, జడ్పిటిసి చెలికాని అనూష, దామెర ప్రసాద్ బాబు, కారంగుల శ్రీనివాసరావు, మిద్దె బాలకృష్ణ, చీకటి శ్రీనివాసరావు, పర్సా చెన్నారావు, పుచ్చకాయల సుబ్బారెడ్డి, ఉప్పాల శోభన్ బాబు, చల్లగుళ్ళ వెంకటేశ్వరరావు, చల్లగుళ్ల రాజా, మాదాల నరసింహారావు, చెలికాని శ్రీరామ్, సత్తెనపల్లి లక్ష్మీతదితరులు పాల్గొన్నారు.

# డైమండ్ జూబ్లీ వేడుకలో ప్రజలందరినీ భాగస్వాములు చేయాలి



నిడదవోలు మార్చి 9 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పురపాలక సంఘం ఏర్పడి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 11వ తేదీన గణపతి సెంటర్లో డైమండ్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కౌన్సిల్ ఏకపక్షంగా ప్రకటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సిపిఎం నాయకులు మాజీ కౌన్సిలర్ జువ్వాల రాంబాబు అన్నారు. 1964 నుండి పురపాలక సంఘంలో అనేకమంది చైర్మన్లు కౌన్సిలర్లు వివిధ పార్టీలకు ప్రాతినిధ్య వహించి ప్రజల సహకారంతో పట్టణాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని అలాంటి వారందరినీ పట్టణ ప్రజానీకాన్ని భాగస్వాములను చేస్తూ పూర్తిస్థాయిలో డైమండ్ జూబ్లీ వేడుకలు నిర్వహించాలని ఆయన కోరారు. ఏకపక్ష నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మున్సిపల్ గేట్ వద్ద సిపిఎం బీఎస్పీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ టిడిపి జనసేన పార్టీలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు బయ్య మునీంద్ర ఈమని గ్రీష్మ కుమార్ కైకారపు సత్యనారాయణ ప్రకాష్ భాయ్ అంబటి పుల్లారావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చెప్పాడంటే చేస్తాడంటే కార్యక్రమం



అత్తిలి – మార్చి 9( ప్రభాత వార్త ):అత్తిలి పట్టణంలో గల సచివాలయం – 1లో బూత్ కన్వీనర్లు,సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులతో "చెప్పాడంటే చేస్తాడంటే" కార్యక్రమం నిర్వహించారు. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ గారు, జిల్లా పరిషత్తు కోఆప్షన్ సభ్యులు హబిబుద్దీన్ , జెసియస్ కన్వీనర్ పెన్మెత్స రామరాజు ,ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్ ,మండల బూత్ కన్వీనర్లు అధ్యక్షులు గారపాటి నాగరాజు మండల సేవదళ అధ్యక్షులు కంకటాల సత్యనారాయణ వైసీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

# మండలంలో జోరుగా జనసేన ప్రచారం బొమ్మడి నాయకర్



మొగల్తూరు మార్చి 9 ప్రభాతవార్త : రానన్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ఎంపికలో భాగంగా జనసేన నేతలు ఎవరికివారు మండలంలో జనసేన జోరుగా ప్రసారం ఊపందుకుంది మొగల్తూరు మండలం కేపీ పాలెం సౌత్ గ్రామం అల్లవారి మెరకనుండి కేపీ పాలెం హై స్కూల్ వద్ద వరకు జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నరసాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళతో కలిసి ప్రతి గ్రామం వెళ్లి తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడి మేనిఫెస్టోలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి రానున్న రోజులలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బొమ్మిడి నాయకర్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు ఆయనకు గ్రామంలో మహిళలు ముందుగా నుదుటన తిలకం దిద్ది మెడలో పూలమాల వేసి ఆరతల్లి ఇచ్చి గ్రామములో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా నాయకుడు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బలపర్చిన అభ్యర్థికి భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ప్రజలని అభ్యర్థించారు అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ ఉమ్మడి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో మూడు పార్టీలకు సంబంధించి ఘన విజయం సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి, వలవల నాని, కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, నిప్పులేటి తారకరామారావు, బొక్కా చంటి, తోట నాని, ఒడుగు ఏసుబాబు, అందే దొరబాబు, అందే వెంకటలక్ష్మి, వట్టిప్రోలు సతీష్, ఉప్పులూరి రాంబాబు, కూనపరెడ్డి రామకృష్ణ, లక్కు బాబీ, పసుపులేటి అభి, పులపర్తి రాంబాబు, చింతా ప్రసాద్, కందులపాటి బాలాజీ, ఒడుగు గంగరాజు, ఒడుగు శ్రీను, కందులపాటి రామకృష్ణ, మల్లిపూడి బాలు, బొబ్బిలి నాగరాజు, బొబ్బిలి శ్రీను, అందే వెంకటకృష్ణ, అందే కిషోర్, ఎం జలంధర్, దాసరెడ్డి దుర్గాజీ, బొడ్డు ముత్యాల రాజు మరియు నియోజకవర్గ జనసేన – టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగడవరంలో టిడిపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



.చింతలపూడి ప్రభాతవార్త మార్చ్ 9.....చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల కార్యాలయం జనసేన పార్టీ నాయకులు శనివారం టిడిపి ఎమ్మెల్యేఅభ్యర్థి సొంగ రోషన్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా నాతో పాటు కష్టపడి తిరిగిన ప్రజలకు మేలు చేస్తానని నేను సంపాదించిన మొత్తంలో కొంత ఇవ్వటం అదొక స్టైల్ అని ఆయన అన్నారు నాకు ఎమ్మెల్యేగా రావడం నా అదృష్టమని నాతోపాటు కష్టపడిన తిరిగిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని నాకు తెలుగుదేశం జనం జన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా గానారా చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ అచ్చం నాయుడు లోకేష్ ప్రతి ఒక్కరికి చేతులెత్తి దండం పెడుతున్న అని అన్నారు వైసిపి ప్రభుత్వం లో మీకు ఎటువంటి లాభం జరగలేదని ఇల్లు ఇస్తే బిల్లులు లేవు అంటూ వైసీపీ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ముత్తారెడ్డి జనసేన కన్వీనర్ మేక ఈశ్వరయ్య టిడిపి పార్టీ అధ్యక్షులు మాటూరి వెంకటరామయ్య జనసేన మండల పార్టీ అధ్యక్షులు చేతరాల మధుబాబు నాయకులు తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి రాజారెడ్డి పలువురు టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# పోలవరం నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిగా మొడియంకు అవకాశమివ్వాలి



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త** : బీజేపీ, టీడీపీ జనసేన పార్టీలు రాబోయే సార్వత్రిక ఎన్నికలకు పొత్తు కుదరడంతో పోలవరం, చింతలపూడి నియోజక వర్గాల్లోని ఆ పార్టీల నాయకులు శనివారం హర్షం ప్రకటించారు. ఈ ఎన్నికల పొత్తులో భాగంగా పోలవరం అసెంబ్లీ నియోజకవర్గాన్ని బీజేపీకి కేటాయించాలని, ఆ టిక్కెట్‌ను బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకుడు మొడియం శ్రీనివాసరావుకు కేటాయించాలని నియోజకవర్గ బీజేపీ నాయకులు ఆ పార్టీ అధిష్ఠానవర్గానికి విజ్ఞప్తి చేశారు.

# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో జోష్ పెంచిన సొంగ రోషన్ కుమార్



చింతలపూడి ప్రభాతవార్త మార్చి 9: మండలం వెలముపేట, పాత చింతలపూడిలో లో ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాల కార్యక్రమంలో దూసుకుపోతున్న యువ నాయకులు ఉమ్మడి జనసేన టిడిపి అభ్యర్థి సొంగ రోషన్ కుమార్ ఈ సందర్భంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అందరం విసిగి వేసారి పోయామని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాదని అన్నారు నాకు ఓటు వేసి గెలిపిస్తే మీ సమస్య లు పరిష్కరిస్తానని అన్నారు అడుగడుగునా మహిళలు హారతులు పూల వర్షం కురిపించారు గదిలో వచ్చిన టిడిపి కార్యకర్తలు నాయకులు చూసి టిడిపి అభ్యర్థి రోషన్ కుమార్ కళ్ళల్లో ఆనందం కురిపించింది పాల్గొన్న మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ , మాజీ ఏఎంసి ,చైర్మన్ , జగ్గవరపు.ముత్తారెడ్డి, టిడిపి సీనియర్ టిడిపి సీనియర్ నాయకులు చిట్లూరి ధర్మరాజు టౌన్ పార్టీ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరరావు తీపి నాయకులు అప్పారావు కొత్త పొడి శేషగిరిరావు బోడా నాగభూషణం శివ నాగశ్వరరావు రమణ బోడ అనీష్ కొండ్రు దేవా జనసేన నాయకులు తూము విజయ్ కుమార్ టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వాహనాలు ఢీకొనడంతో వ్యక్తి మృతి.



పోలవరం ప్రభాతవార్త..09 : ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో ఒక వ్యక్తి చెందిన సంఘటన పోలవరం మండలంలో చోటుచేసుకుంది. పోలవరం ఏఎస్ఐ కే నాగేశ్వరరావు కథనం ప్రకారం పోలారు దుర్గాప్రసాద్ (21) తనతోపాటు మరో ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొందన్నారు. దీంతో దుర్గాప్రసాద్ మృతి చెందాడని , మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయినట్టు ఏఎస్ఐ తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# మహిళా సంక్షేమానికి పెద్ద పేట



చాట్రాయి, మార్చి9, ప్రభాతవార్త : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సంక్షేమం కోసం పోట్లాది రూపాయలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేటాయించాలని ఈ విషయాన్ని ఆడపడుచులు గుర్తుంచుకోవాలని నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు అన్నారు. చేయూత నాలుగో విడత నిధులు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేవలం చాట్రాయి మండలంలోనే 6.72 కోట్లు నాలుగో విడత అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు.ఏ గ్రామంలో ఎంత అభివృద్ధి జరిగింది సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు జరిగాయి నన్ను నిమిత్తం ఎన్ని కోట్లు ఖర్చుపెట్టావ్ అనే విషయాన్ని ప్రజలకు తెలుయ చెప్పాల్సిన బాధ్యత ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందని చెప్పారు. నాడు చంద్రబాబు నాయుడు మహిళలను రుణమాఫీ చేస్తానని మోసం చేశారని నేడు ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో జగన్మోహన్ రెడ్డి రుణమాఫీ చేశారని చెప్పారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో జగన్మోహన్ రెడ్డికి సాటి ఎవరూ లేరని ఆయన కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో కొట్లాది రూపాయలు ఖర్చు చేసి సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అమలు చేయడంతో పాటు అభివృద్ధి కూడా జరిగిందని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. సచివాలయ పరిధిలో ఉన్న వాలంటీర్లు తమకు కేటాయించిన 50 కుటుంబాలలో ఏ కుటుంబం ఎంత లబ్ది పొందిందో లిఖితపూర్వకంగా అందజేయాలని తెలిపారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పగ్గాలు చేపట్టిన నాటి నుండి పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేశారని దీనిలో పార్టీ కానీ, కులం గాని,మతం కానీ చూడకుండా పథకాలను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలవరం సహకార సంఘం అధ్యక్షులు చెలికాని సత్య ధర్మారావు ( బాబ్జి ), ఎంపీపీ లంకా నిర్మల, జడ్పిటిసి చెలికాని అనూష, ఏపీఎం శేఖర్, చనుబండ మాజీ శాఖ సంఘ అధ్యక్షులు జల్లేపల్లి పరమేశ్వరరావు, మాజీ సర్పంచ్ వంకిణి వెంకటేశ్వరరావు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిద్దె బాలకృష్ణ, దామెర ప్రసాద్ బాబు, కారంగుల శ్రీనివాసరావు, పుచ్చకాయల సుబ్బారెడ్డి, పర్సా చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాల ఆదాయం 27,86,942

పోలవరం ప్రభాతవార్త 9 : పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాల ఆదాయం 27 లక్షల 86,942 వచ్చినట్లు పట్టిసీమ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయం కార్యనిర్వహణాధికారి ఎస్ సంగమేశ్వర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు అంతరాలయ దర్శనం ద్వారా 4 లక్షల 86 వేల రూపాయలు, శీఘ్ర దర్శనం ద్వారా 3 లక్షల 90వేల700 రూపాయలు, ప్రత్యేక దర్శనం ద్వారా 2 లక్షల 62 వేల 820 రూపాయలు, కేశఖండనం ద్వారా 1,100 రూపాయలు, హుండీల ఆదాయం ద్వారా 12 లక్షల 48 వేల 252 రూపాయలు, కొబ్బరి చెక్కల ద్వారా 1 లక్ష 17 వేల 900, రూపాయలు, తలనీలాల ద్వారా 6600, అన్నదాన విరాళాల ద్వారా 2 లక్షల 73 వేల 570 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది వెంకటరాజు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# ఇందిరమ్మ అభయ పథకం

## ప్రతి కుటుంబానికి నెలకు 5000 రూపాయలు



నిడదవోలు మార్చి 9 (ప్రభాతవార్త): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం కార్యాలయం నందు ఇందిరమ్మ అభయ పథకం ప్రతి నెల పేద కుటుంబానికి 5000 రూపాయలు ఇచ్చే మహోత్తర పథకం పోస్టర్ను పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. నియోజకవర్గ ఇన్చార్జి పెద్దిరెడ్డి సుబ్బారావు ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కారింకి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే మొదటి సంతకం ప్రత్యేక హోదా పైన అని అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని,ఈ రాష్ట్రంలో పూర్వ వైభవం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యంఅని అన్నారు. ఈ దేశంలో రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని దీనిని ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు. దేశానికి రక్షణ, ప్రజలకు భద్రత ఒక్క కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, స్థానాపతి ఉషారాణి, సత్యనారాయణ, పెచ్చేటి కోటేశ్వరరావు,మండ శారదా,పడాల అచుతా బొద్దన లక్ష్మణరావు, జిలాని, జహా, కాసిం, కిషోర్,పులుగు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇండ్ల పట్టాలు అందించాం : మంత్రి కారుమూరి



అత్తిలి – మార్చి 9( ప్రభాత వార్త ): తణుకు నియోజకవర్గంలో అర్హతగల ప్రతీ ఒక్కరికి ఇండ్ల పట్టాలు అందచేసినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు , ఇరగవరం మండలంలో పలు అభివృద్ధి పనులను మంత్రి నాగేశ్వరరావు ప్రారంభించారు. తణుకు పట్టణంలో 1వ వార్డు నందు వై వైఎస్ఆర్ పార్క్ నందు నిర్మించిన కోడి రామ్మూర్తి నాయుడు విగ్రహాన్ని ఆవిష్కరించారు. పట్టణంలో 20వ వార్డు నందు గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.21.00 లక్షలతో యర్రమిల్లి వారి వీధి లో నిర్మించిన సి సి డ్రెయిన్ ,సి.సి రోడ్డు ను ప్రారంభోత్సవం చేశారు. వెంకట్రాయపురంలో 3 కోట్లు వ్యయంతో నూతనంగా నిర్మించిన అక్కమాంబ టెక్స్టైల్స్ నుంచి రైల్వే స్టేషన్ సి.సి. రోడ్డును మంత్రి వెంకట నాగేశ్వరరావు ప్రారంభించారు.వెంకట్రాయపురంలో 3 కోట్లు వ్యయంతో నూతనంగా నిర్మించిన యూనియన్ బ్యాంకు నుంచి మండపాక వెళ్ళు రోడ్డును మంత్రి కారుమూరి ప్రారంభోత్సవం చేశారు. కొమరవరం గ్రామం లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా "ప్రజా దీవెన యాత్ర" మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు నిర్వహించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, సొసైటీ గోడౌన్, చెరువు రిటర్నింగ్ గోడ, సి.సి. రోడ్, స్మశానం గోడ, నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా స్కూల్ భవనం ను ప్రారంభించారు. జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీటిని కుళాయి కనెక్షన్ల మంత్రి కారుమూరి ప్రారంభించారు. ఇరగవరం మండలం అయితంపూడి గ్రామంలో 3–కోట్లతో అయితంపూడి–ఏలేటిపాడు ప్రధాన రహదారి కి శంకుస్థాపన చేశారు. ఇరగవరంలో జగనన్న ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్లు పూర్తిచేసుకున్న పత్రాలను లబ్ధిదారులకు మంత్రి వెంకట నాగేశ్వరరావు అందచేశారు. కంతేరు గ్రామం నుంచి వేల్పూరు , యర్రాయి చెరువు ,మహాలక్ష్మి చెరువు మీదుగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా "ప్రజా దీవెన యాత్ర" ను మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు నిర్వహించారు. తణుకు పట్టణంలో 14వ వార్డు, కొమ్మయి చెరువు గట్టు నందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మంత్రి కారుమూరి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో తణుకు పట్టణ వైసీపీ అధ్యక్షులు మంగెన సూర్య, ఏఎంసీ చైర్మన్ సత్తా కృష్ణవేణి,మాజీ ఏఎంసీ చైర్మన్లు చిట్టూరి శ్రీ వెంకట సుబ్బారావు,ఉండవల్లి జానకి, జెడ్పీటీసీ ముళ్లపూడి అన్నపూర్ణ దేవి ,ఎంపీడీవో శ్రీలలిత, ఎంపీపీ రుద్ర ధనరాజు, మండల పార్టీ అధ్యక్షులు బోడపాటి వీర్రాజు, పట్టణ సచివాలయాల జేసీఎస్ కన్వీనర్ ఇందుగపల్లి బలరామ్, తణుకు మున్సిపల్ కమిషనర్ బీవీ. రమణ, ఇరగవరం జెడ్పీటీసీ పంపన అంజిబాబు. ఎంపీపీ కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు, డీసీఏఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, సొసైటీ అధ్యక్షులు చవ్వాకుల శ్రీనివాస్, తణుకు, మహిళా అధ్యక్షురాలు నూకల కనకదుర్గ పాల్గొన్నారు.

# ఎన్నికల్లో అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవు. ఎస్ఐ నాళం శ్రీనివాసరావు.



పాలకోడేరు ప్రభాత వార్త ( మార్చ్ 9 ): రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎక్కడైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా చర్యలు చేపట్టినా, అల్లర్లు సృష్టించినా చర్యలు తప్పవని పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు హెచ్చరించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక దళాలు, పశ్చిమ బెంగాల్ చెందిన సీఐఎస్ఎఫ్ సిబ్బందితో శృంగవృక్షంలో ఫ్లాగ్ మార్చ్ ను శనివారం నిర్వహించారు. ఎన్నికల విధుల నిర్వహణలో సీఐఎస్ఎఫ్ సిబ్బంది, ఏపీ పోలీసులు కలిసి ఫ్లాగ్ మార్చ్ లో గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ గ్రామంలో నాలుగు కిలోమీటర్ల మేర ఈ ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విస్సాకోడేరు లో మిస్సింగ్... కేసు నమోదు



పాలకోడేరు: ప్రభాత వార్త (మార్చ్.9): పాలకోడేరు మండలం విస్సా కోడేరు గ్రామానికి చెందిన అంగర వెంకట నాగరాజు(36) ఈనెల 5వ తారీఖున ఉదయం 7 గంటల నుంచి కనిపించడం లేదంటూ భార్య అంగర పద్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి పాలకోడూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులు మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలి



పోడూరు(పెనుగొండ ), మార్చి–09, ప్రభాతవార్త: విద్యార్థినీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ద్వారా మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని పెనుగొండ ఎస్ వి కె పి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవివి అప్పారావు అన్నారు. శనివారం పెనుగొండ మండలం వడలి గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. వడలి గ్రామంలో 7 రోజులు పాటు ఏర్పాటుచేసిన ఈ ప్రత్యేక శిబిరానికి ముఖ్య అతిథిగా అప్పారావు విచ్చేసి ప్రసంగించారు. భారత ప్రభుత్వం ఎన్నికల నిమిత్తం ఏర్పాటు చేసిన సి.ఐ.ఎస్.ఎఫ్ సిబ్బంది శిబిరాన్ని సందర్శించి ఓటరు అవగాహన కల్పించారు. పెనుగొండ ఎస్సై షేక్ సుభాని, పెనుగొండ సీఐ రజని కుమార్ విచ్చేసి విద్యార్థిని విద్యార్థులను, వాలంటీర్లను ఉద్దేశించి కొత్తగా ఓటు వేసే వారు ప్రలోభాలకు లొంగకుండా ఓట్లు వినియోగించుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయలక్ష్మి, కామన పెద్ది రాజు, సెక్రటరీ రామకృష్ణ, ఎస్. గణేశ్వరరావు, వీఆర్వో సాయి, ఎంపీటీసీ సిహెచ్ బాబి, ఎంపీటీసీ రెడ్డి గణేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ నరేష్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిఎల్.ఎన్ .మూర్తి, ఎన్ఎస్ఎస్ అధికారులు ఆర్.ఎన్ .శ్రీనివాస్, పి. మీరయ్య, టి దివాకర్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పర్వతారోహుడు దాసుకు ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు ప్రశంసలు



పోడూరు, మార్చి–09, ప్రభాతవార్త: పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామానికి చెందిన గోగులమండ దాసుకి మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్, కళాపతర్, నాగ్ శాంగ్ పర్వతాలను అధిరోహించుటకు ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆర్థిక సాయాన్ని శనివారం తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా బెస్ట్ పర్వత అధిరోహుడుగా, హై–రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించినందుకు గాను శ్రీ రంగనాథరాజు దాసు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందుకు దాసును శ్రీ రంగనాథరాజు ప్రశంసించారు పర్వత అధిరోహుడుగా తన అనుభవాలను వివరించారు. ఇందుకు శ్రీ రంగనాథ రాజు దాసును అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలను సాధించి దేశ ప్రతిష్టను ప్రపంచ స్థాయిలో కీర్తి పతాకం ఎగురవేయాలని కోరారు.

# ఈ వ్యర్థాలతో చర్మ సౌందర్యం ..



వ్యర్థాలు అంటూ వంటింట్లో చాలా పదార్థాల్ని పడేస్తుంటాం. కానీ వాటితోనూ బోలెడన్ని ఉపయోగాలున్నాయని తెలుసుకొని ఆశ్చర్యపోతుంటాం. గుడ్డు పెంకులు కూడా అలాంటివే! ఇంటి మొక్కలకు ఎరువుగా, చీడపీడల్ని నివారించడానికి.. ఇలా పలు రకాలుగా ఉపయోగపడే ఇవి చర్మ సౌందర్యాన్ని పెంపొందించ డంలోనూ దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు అదెలాగో తెలుసుకుందాం..

**ముఖానికి మెరుపు ....**

చర్మంపై ఏర్పడే మృతకణాల వల్ల ముఖం అంద విహీనంగా కనిపిస్తుంది. అయితే వాటిని తొలగించి.. వాటి స్థానంలో కొత్త కణాల్ని ఉత్పత్తి చేసే గుణాలు గుడ్డు పెంకుల్లో ఉన్నాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఇందులోని క్యాల్షియం కొత్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఇందుకోసం మన చేయాల్సిందల్లా. కొన్ని గుడ్డు పెంకుల్ని తీసుకొని శుభ్రంగా కడగాలి. ఆ తర్వాత వాటిని మెత్తటి పొడిలా చేసుకొని.. ఒక గుడ్డ తెల్లసొలో వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని అరగంటయ్యాక కడిగేసుకోవాలి. ఈ ఫేస్‌ప్యాక్ వల్ల ముఖానికి తేమ అందుతుంది. ఇది చార్మనికి ఎక్స్ ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. తద్వారా మృతకణాలు తొలగిపోయి ముఖం మెరుపును సంతరించుకుంటుంది. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే సత్వర ఫలితం ఉంటుంది.

సున్నితమైన చర్మమా? ...

సున్నితమైన చర్మం ఉన్న వారు ఏ వాతావరణాన్నీ తట్టుకోలేదు. ఎండ వేడికి త్వరగా కందిపోవడం, చల్లటి వాతావరణంలో చర్మం పొడిబారిపోవడం, ఎర్రటి దద్దుర్లు.. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. ఇలాంటి వారు గుడ్డు పెంకుల్ని ఉపయోగిస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు. ఇలాంటి వారు గుడ్డ, పెంకుల్ని ఉపయోఇస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇందుకోసం గుడ్డు పెంకుల్ని బాగా కడిగి పొడి చేసుకోవాలి. ఒక బౌల్ యాపిల్ సిడార్ వెనిగర్ తీసుకొని.. ఈ పొడిని అందులో వేసి బాగా కలుపుకొని ఐదు రోజుల పాటు నాననివ్వాలి.ఆ తర్వాత ఒక కాటన్‌ని ఈ మిశ్రమంలో ముంచి, పిండి ముఖానికి అప్లై చేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే ఆయా సమస్యలు తగ్గుముఖం పట్టడం గమనించచ్చు.

.. మచి ఫలితాన్నిస్తుంది కదా అని ఏదైనా అతిగా వాడితే అనర్థమే.. అలాగే గుడ్డు పెంకుల్లోని క్యాల్షియం కూడా మోతాదుకు మించితే మంచిది కాదంటున్నారు నిపుణులు. కాబట్టి ఏ ప్యాక్‌లో ఎంత వాడాలన్న విషయంలో వ్యక్తిగత సౌందర్య నిపుణుల్ని సంప్రదించి సలహా తీసుకోవడం మంచిది.



# జీవిత పోరాటాన్నే పాఠంగా బోధిస్తూ..



**గృహహింసను భరించలేక భర్త నుంచి విడిపోయి, ఆర్థిక భారాన్ని, కన్నీటి సాగరానికి ఎదురీది సక్సెస్‌ను అందుకోవడం మహిళలకు తెలిసినంతగా బహుశా మరెవ్వరికీ తెలియదేమో. అన్ని ప్రతికూలతలను అధిగమించి అచెంచల సంకల్పంతో జీవితాలను మార్చుకోవడంలో వారి పట్టుదల, శ్రమ అసాధారణం. అలాంటి స్ఫూర్తి దాయకమైన మహిళా ఐఎఎస్ అధికారి సక్సెస్ స్టోరీ గుర్తించి తెలుసుకుందాం..**

మధ్యప్రదేశ్‌లోని మండై గ్రామంలోని గిరిజన కుటుంబంలో పుట్టింది సవిత ప్రధాన్. ఆర్థిక ఇబ్బందులతో సతమతవుతున్న ఆ కుటుంబంలో సవితకు లభించిన స్కాలర్‌షిప్ ఆమె చదువుకు ఆధారం. అలా కష్టపడి 10తరగతి పూర్తి చేసి తన గ్రామంలో టెన్త్ చదివిన తొలి అమ్మాయిగా నిలిచింది. ఆ తర్వాత ఆమెకు 7 కి.మీ దూరంలో కాలేజీలో చేరింది. ఆమె ఫీజు కట్టేందుకు తల్లి పార్ట్ టైం ఉద్యోగం చేసేది. డాక్టర్ కావాలన్న ఆశయంతో సైన్స్‌ని ఎంచుకుంది. కానీ 16 ఏళ్ల వచ్చాయో లేదో పెళ్లి చేశారు తల్లిదండ్రులు. బాగా డబ్బున్న కుటుంబం అన్న ఒకే ఒక్క కారణంతో సవితకు ఇష్టం లేకుండానే ఆమె పెళ్లి జరిగిపోయింది. ఇక్కడే సవిత జీవితంలో మరో మలుపు తిరిగింది. పెళ్లి తరువాత జీవితం దుర్భరంగా మారిపోయింది. అటు అత్తమామ వేధింపులు ఇటు, భర్త హింస మొదలైంది.కొటిన చంపేస్తానని బెదిరించేవారు భర్త. గర్భవతిగా ఉన్నప్పుడు కూడా తిండి సరిగా పెట్టేవారుకాదు. దొట్టెల్ని దాచుకుని దొంగచాటుగా తినేది. ఇదనదరు పిల్లలు పుట్టిన తరువాత కూడా ఇది ఆగలేదు. నరకం చూసింది. ఈ బాధలు తట్టుకోలేక ఇక జీవితాన్ని ముగించుకవోఆలని నిర్ణయించుకుంది. సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకోబోతుండగా కిటికీలోంచి అత్తగారు చూసింది. అయినా ఏమాత్రం జాలి చూపలేదు సరిగదా. మరింత వేధించసాగింది. దీనికి తోడు రాక్షసుడివలె మారిన భర్త చివరికి తన కుఆరుడిని కూడా కొట్టడం మొదలు పెట్టాడు. దీంతో ధైర్యానినన కూడగట్టుకున్న సవిత తన పిల్లల కోసం బ్రతకాలని గట్టిగా భావించింది. కేవలం 2700 రూపాయలతో పిల్లలిద్దరితో ఇంటినుంచి బైటపడింది. తన జీవితాన్ని నిలబెట్టుకోవడానికి బ్యూటీ సెలూన్‌ను మొదలుపెట్టింది. ఇది చాలక పిల్లలకు ట్యూషన్లు చెప్పేది. ఇళ్లలో పనిచేసేది. దొరికిన పని అల్లా చేసేది. ఇది ఇలా సాగుతూండగానే



తల్లిదండ్రులు తోబుట్టువుల సాయంతో భోపాల్‌లోని బర్కతుల్లా విశ్వవిద్యాలయంలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో బిఎ డిగ్రీ చేసింది. డిగ్రీ చదువుతుండగానే సివిల్ సర్వీసెస్ గుఇరంచి తెలిసి వచ్చింది. మంచి జీతం, జీవితం రెండూ ఉంటాయని గ్రహించింది. ఇక అంతే కృషి, సంకల్పంతో తొలి ప్రయత్నంలోనే విజయం సాధిచింది. 24 ఏళ్ల వయసులో ఐఎఎస్ సాధించింది. తొలుత చీఫ్ మున్సిపల్ ఆఫీసర్‌గా ఆ తర్వాత వరుస ప్రమోషన్లను సాధించింది. ప్రస్తుతం, ఆమె గాయలియర్ అండ్ చంబల్ ప్రాంతాలకు తొలి అర్బన్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. మొదటి భర్త నుంచి విడాకులు తీసుకున్న తర్వాత ఆమె మరో పెళ్లి కూడా చేసుకుంది. అంతేకాదు తనలాంటి మహిళలకు, అమ్మాయిలకు ధైర్యాన్నిచ్చేలా హిమ్మత్ వాలీ లడ్కియాన్ అనే యూట్యూబ్ ఛానెల్ కూడా స్టార్ట్ చేసింది. ఏ మీ అమ్మాయి మౌనంగా బాధపడకూడదనేదే ఆమె ఉద్దేశం. తన జీవిత పోరాటాన్నే పాఠంగా బోధిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోంది సవిత. □

# దువ్వెన శుభ్రతకు వెనిగర్ !



దువ్వెనలో మురికి పేరుకుని నల్లగా కనిపిస్తే తప్ప దాన్ని శుభ్రం చేయాలన్న ధ్యాసే ఉండదు కొందరికి. కానీ ఆ నిర్లక్ష్యం మనకి ఎంత చేటు చేస్తుందో తెలుసా? తల్లో చుండ్రు, ఇన్‌ఫెక్షన్లు రావడానికి ఈ మురికే కారణం. అందుకే ఎప్పటికప్పుడు దువ్వెనలని ఇలా శుభ్రం చేసేకుందాం...

✲. బేకింగ్ సోడాలో కాసిని నీళ్ల కలిపి ఈ మిశ్రమంలో దువ్వెనను కనీసం అరగంట నాననివ్వాలి. ఆపై టూత్ బ్రష్‌తో తేలిగ్గా శుభ్రం చేసేయొచ్చు.

✲. వెడల్పాటి గిన్నెలో కొద్దిగా షాంపూ వేసి, తగినన్ని నీళ్ల కూడా వేసి ఆ నీటిలో హెయిర్ బ్రష్‌ను ఓ ఐదు నిమిషాలు ఉంచాలి. మురికంతా పోయి దువ్వెన శుభ్రపడుతుంది.

✲. వెనగర్ సహజ క్రిమిసంహారకం. ఒక బౌల్‌లో కొద్దిగా వెనిగర్ వేసి తగినన్ని నీళ్ల కలిపి దువ్వెనలని ఉంచాలి. తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడగాలి. వెనిగర్‌కి బదులుగా నిమ్మరసాన్నీ ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. ఇవి మురికిని తొలగించడంతోపాటు చక్కని పరిమళాన్ని కూడా ఇస్తాయి. □

# పనిని నాణ్యతగా చేద్దాం !

**ఎంత పనిచేశాం అన్నది ముఖ్యం కాదు.. ఎంత బాగా చేశాం అన్నది ముఖ్యం. మరి ఆఫీసులో, ఇంట్లో గుట్టలుగా పేరుకున్న పనిని పద్ధతిగా, నాణ్యంగా చేయడం ఎలా అని ఎప్పుడైనా**



**ఆలోచించారా? ఆలోచించండి. లేదంటే పనిని ఆస్వాదించడం మానేసి, ఒత్తిడిగా భావిస్తారు.**

★. ఒకదాని తర్వాత మరొకటి చేసుకుంటూ వెళ్లిపోవడం కాకుండా మీపనిని విభజించుకోండి. అరగంటలోపు పూర్తయ్యేవి చిన్నవి. అంతకన్నా ఎక్కువ సమయం పట్టేవి పెద్దవి. ముందు పెద్దవి చేసేస్తే చిన్నవేముంది. చకచకా చేసుకుంటూ వెళ్లొచ్చు అనిపిస్తుంది కదా! కానీ చిన్నవే తొలుత పూర్తిచేయండి. ఏముందిలే అనుకుంటాం కానీ వీటినే త్వరగా మర్చిపోతాం.

★ మన ఆడవాళ్ల పరిస్థితే విచిత్రం. ఆఫీసులో పని చేయాలి. ఇంటి బాధ్యతలనూ ఓ కంట కనిపెట్టుకోవాలి.

ఆ రోజు భర్త, పిల్లలకు గుర్తు చేయాల్సినవి ఏమైనా ఉన్నాయా? ఇంట్లో గమనించుకోవల్సిన విషయాలు, పిల్లలు పూర్తిచేయాల్సిన హోంవర్క్‌లు వంటివి ఏమైనా ఉంటే ముందుగానే వాళ్లకో మెసేజ్ పెట్టేయండి. పని మీద నుంచి దృష్టి పక్కకు మళ్లదు.

★ ఆఫీసులో కొన్ని మీరే పూర్తి చేయాలి. వాటితో సమస్య ఉండదు. మరికొన్ని ఇతర విభాగాలతో కలిసి చేసేవి ఉంటాయి. ఇలాంటి వాటి విషయంలో వాళ్లతో ఎలా చేయాలన్నది ముందుగానే మాట్లాడండి. ఆఖరి నిమిషంలో హడావుడి, పొరపాట్లకు తావుండదు. మర్చిపోతామని జాబితాగా రాసుకుని పెట్టుకోవడం చాలామందికి అలవాటే! మంచిదే కానీ అది కళ్ల ముందు కనిపిస్తోంటే తెలియకుండానే ఒత్తిడి పెరుగుతుందట. కాబట్టి, పక్కన పెట్టేయండి. □

# శనగలతో సూపర్ రుచులు

తెల్లటి కాబూలీ శనగలు. గోధుమ రంగు దేశీ శనగలు వేటికవే మహా రుచి. నానబెట్టి మొలకలొచ్చాక తిన్నా, ఉడికించి గుగ్గిల్లు తిన్నా మంచి పోషకాహారం. ఇక శనగలతో చేసే వంటలైతే చేసే వంటలైతే వహ్వా అనిపిస్తాయి. వాటిల్లో మీ కోసం కొన్ని..

## కొబ్బరితో కూర...

**కావలసినవి :** శనగలు- 2 కప్పులు, ఉల్లి తరుగు- అర కప్పు, టొమాటో గుజ్జు, బచ్చలికూర తరుగు, కొబ్బరి కోరు- కప్పు చొప్పున, కొబ్బరి పాలు- అర కప్పు, ఆలివ్ నూనె-1 టేబుల్ స్పూన్, బిర్యానీ ఆకు-1, జీలకర్ర-చెంచా, అల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా, ధనియాల పొడి, కారం, గరం మసాలా-చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా,ఉప్పు-తగినంత, నిమ్మరసం-ఒకటిన్నర చెంచా, కొత్తిమీర తరుగు- అర కప్పు.

**తయారీ :** . ముందు రాత్రి నానబెట్టిన శనగలను నీళ్ల తీసేసి, కడిగి ఉడికించాలి. అడుగు భాగం మందంగా ఉన్నా పాత్రలో నూనె కాగాక.. బిర్యానీ ఆకు, జఅలకర్ర అల్లం వెల్లుల్లి ముద్ద, ఉల్లి తరుగులను లేత గోధుమ రగు వచ్చేవరకూ వేయించాలి. అందులో టొమాటో గుజ్జు, ధనియాల పొడి, కారం, గరం మసాలా, పసుపు, ఉప్పు వేయాలి. రెండు నిమిషాలు వేయించి, ఉడికిన శనగలు, కొబ్బరి పాలు, బచ్చలికూర తరుగు, అర కప్పు నీళ్ల జతచేసి ఉడికించాలి. ఆరేడు నిమిషాల తర్వాత కొబ్బరి , నిమ్మరసం, కొత్తమీర తరుగు వేసి.. ఒక నిమిషం ఉంచి దించేయాలి. అన్నం, రొట్టెలు, క్వినోవా.. ఎందులోకైనా సూపర్‌గా ఉంటుంది కూర.



## ఫలాఫెల్...



**కావలసినవి :** శనగలు-2 కప్పులు, శనగపిండి లేదా మైదా-2 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు-అర కప్పు, వెల్లుల్లి తరుగు-చెంచా, ధనియాల పొడి-2 చెంచాలు, జీలకర్ర చెంచా, మిరియాల పొడి-చెంచా, కారం-అర చెంచా, ఉప్పు-తగినంత, పచ్చిమిర్చి ముద్ద - అర చెంచా, కొత్తిమీర తరుగు - అర కప్పు, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** శనగలు కడిగి 12 గంటలు నానబెట్టాలి. వీటికి కాసనత గాల తగలాలి కనుక మూత పెట్టకుండా శుభ్రమైన వస్త్రాన్ని కప్పాలి. ఆ నీళ్ల తీసేసి కడిగి మిక్సీ జార్‌లోకి తీయాలి. అందులో శనగ లేదా మైదాపిండి, ఉల్లి, వెల్లుల్లి తరుగు, ధనియాల పొడి, జీలకర్ర, మిరియాల పొడి, కారం, ఉప్పు, పచ్చిమిర్చి ముద్ద, కొత్తిమీర తరుగు వేసికాస్త బరకగా ఉండేలా గ్రేండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని నిమ్మకాయంత ఉండలు చేసి కాగుతున్న నూనెతో వేయించుకుంటే సరిపోతుంది. ఇవి కొబ్బరి పచ్చడితో మరింత కమ్మగా ఉంటాయి.

## పంజాబీ ఛోలే...

**కావలసినవి :** శనగలు-2 కప్పులు, టొమాటో గుజ్జు-రెండున్నర కప్పు, ఉల్లి తరుగు కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద- ఒకటిన్నర చెంచా, యాలకులు -5, బిర్యానీ ఆకులు-2. దాల్చినచెక్క-అంగుళం ముక్క మిరియాలు పావు చెంచా , లవంగాలు -4, ఉప్పు-తగినంత, ఛోలే మసాలా-3 చెంచాలు, గరం మసాలా - పావు చెంచా, కారం-అర చెంచా, కొత్తమీర, తరుగు-అర కప్పు, జీలకర్ర పొడి-ఒకటిన్నర చెంచా, సన్నగా తరిగిన అల్లం పాదుచెంచా,మెంతి ఆకుల పొడి-అర చెంచా, నూనె-2 చెంచాలు, నెయ్యి-ఒక టేబుల్ స్పూన్.



**తయారీ :** శనగలు ముందు రోజు రాత్రి నానబెట్టి, ఆ నీళ్ల తీసేయాలి. వాటికి ఐదు కప్పుల నీళ్ల, ఉప్పు జతచేసి కుక్కర్‌లో ఐదు విజిల్స్ వచ్చేవరకూ ఉడికించాలి.కడాయిలో నూనె వేడయ్యాక బిర్యానీ ఆకులు, దాల్చినచెక్క మిరియాలు, యాలకులు, లవంగాలు వేయాలి. మంచి వాసన వస్తుండగా అల్లం వెల్లుల్లి ముద్ద , ఉల్లి తరుగు వేసి బంగారు రంగు వచ్చేవరకూ వేగనివ్వాలి. అందులో టొమాటో గుజ్జు వేసి ఉడికించాలి. మధ్యలో అడుగంటకుండా కలియబెడుతుండాలి. పావు గంట తర్వాత ఛోలే మసాలా, కారం ఉప్పు, జీలకర్ర పొడి, ఉడికించిన శనగల, కప్పు నీళ్ల ఇంకో ఆరేడు నిమిషాలు ఉడికించాలి. నీళ్ల ఇగిరి, చక్కగా ఉడికిందనుకున్నాక.. నెయ్యి, అల్లం తరుగు, గరం మసాలా, మెంతి ఆకులు పొడి, కొత్తిమీర తరుగు వేసి కలియబెట్ట దించేయాలి. అంతే ఘుమఘుమలాడే పంజాబీ ఛోలే తిని ఆనందించడమే తరువాయి.

## హమ్మస్ తాహినీ..

**కావలసినవి :** ఉడికించిన శనగలు-కప్పున్నర, నువ్వులు-ముప్పావు కప్పు, ఆలివ్ నూనె-4 టేబుల్ స్పూన్లు నిమ్మరసం-2 టేబుల్ స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు-2, ఉప్పు-తగినంత, రెడ్ పెప్పర్ ఫ్లేక్స్-అర చెంచా. కొత్తమీర తరుగు-చారెడు, సన్నగా తరిగిన ఉల్లి, టొమాటో, కీరదోస ముక్కలు-అన్నీ కలిపి అర కప్పు, పిటా బ్రెడ్-150 గ్రాములు.

**తయారీ :** ముందుగా నువ్వులను వేయించాలి. వాటికి రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనె జతచేసి రుబ్బి, తాహినీ తయారుచేసుకోవాలి. పిటా బ్రెడ్‌ను కాస్త వేడి చేయాలి. మిక్సీ జార్‌లో ఉడికించిన శనగలు, కొన్ని నీళ్ల, మిగిలిన ఆలివ్ నూనె, నిమ్మరసం, వెల్లుల్లి రెబ్బలు ఉప్పు, తాహినీ వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రామాన్ని ఒక ప్లేటులోకి తీసి రెడ్ పెప్పర్ ఫ్లేక్స్ కొత్తిమీర తరుగు ఉల్లి టొమాటో, కీరదోస ముక్కలతో గార్నిష్ చేసి. పిటా బ్రెడ్‌తో సర్వ్ చేయాలి.



## చనా పులావ్ ...

**కావలసినవి :** శనగలు-2 కప్పులు, బాస్మతి బియ్యం-కప్పున్నర, నూనె-2 టేబుల్ స్పూన్లు, నెయ్యి-టేబుల్ స్పూన్, ఉల్లిపాయ-1, పచ్చిమిర్చి-4, వెల్లుల్లి రెబ్బలు-4, అల్లం ముద్ద-చెంచా, దాల్చినచెక్క-అంగుళం ముక్క, బిర్యానీ ఆకులు-2, మిరియాలు-అర చెంచా, బ్లాక్ కార్డమం-1, లవంగాలు-5, జీలకర్ర-టేబుల్ స్పూన్, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు-చారెడు.



**తయారీ :** శనగలు ముందు రోజు రాత్రి కడిగి నానబెట్టాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో నూనె కాగాక.. ఉల్లితరుగును వేయించాలి. అది కాస్త వేగాక, దాల్చినచెక్క బిర్యానీ ఆకులు, మిరియాలు, బ్లాక్ కార్డమం, లవంగాలు జీలకర్ర, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, అల్లం ముద్ద వేసి రెండు నిమిషాలు వేగనివ్వాలి. అందులో 8 కప్పుల నీళ్ల శనగలు వేసి కలియతిప్పి.. సెగ పెంచాలి. నీళ్ల మరుగుతున్నప్పుడు కడిగిన బియ్యం, ఉప్పు వేసి మీడియం సెగ మీద ఉడికించాలి. దించే ముందు నెయ్యి కొత్తిమీర వేయాలి. అంతే ఆహా అనిపించే రుచీ, పరిమళాలతో చనా పులావ్ తయారైపోతందుఇ. కీర దోస రైతాతో తింటే అదుర్స్ అనాల్సిందే ! □

## చెలి చిట్కా

♦ ఖాళీ అయిన నెయ్యి లేదా నూనె ప్యాకెట్‌లో పప్పులు నిలువ చేసిన ఎంతో కాలం నిలువవుంటాయి.

♦ వాష్‌బేసిన్ రంధ్రాల్లో వాసనరాకుండా ఉండటానికి బేకింగ్ సోడావేసి వేడి నీరు పోయండి.

♦ అన్నం మెత్తబడినప్పుడు కొద్దిగా క్యారెట్ కోరు వేయండి. పొడిపొడిగా ఉంటుంది.

♦ చక్కెరపోసిపాత్ర అడుగుభాగమున లవంగములు వేసి చీమలు రావు. □

# ప్రభువు త్యాగం గొప్పది..

అంతర్వాణి



'ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము' (రోమా 6:23).'మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త, దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును' (1 యోహాను 1:9). మనమంతా పాపం చేశాం. ఇందులో ఏ అనుమానం లేదు. చేసిన పాపానికి ధర్మశాస్త్రం ప్రకారం శిక్షను అనుభవించాలి. ఆ శిక్ష 'నిత్యనరకం'. అయితే మన దేవుడైన యేసుక్రీస్తు మనందరి దోషాలను, పాపాలను తనపై వేసుకుని, మనకు బదులుగా ఆయన శిక్షను అనుభవించాడు. 'కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు' (రోమా 8:1). ఇప్పటివరకూ పాపపు అంధకారంలో జీవిస్తున్న వారు ఎవరైనా సరే, క్రీస్తుయేసు నామంలో క్షమాపణలు వేడుకుంటే చాలు, ఉచితంగా రక్షణ భాగ్యం లభిస్తుంది. త్వరలో 'గుడ్‌ఫ్రైడే' రానున్నది. ప్రపంచమంతా ప్రభువు మరణాన్ని గుర్తుచేసుకుని, ఆయనను ఆరాధించేందుకు సిద్ధపడుతున్నది. యేసుక్రీస్తు నామంలో తప్ప మరే నామంలో రక్షణ లేదని దేవుడి వాక్యం సెలవిస్తున్నది. చాలామంది ఆచారాలు, సంప్రదాయాలు, క్రమశిక్షణతో కూడిన దైనందిన జీవితం, కులం, మతం, జాతిని బట్టి గర్విస్తుంటారు. ఇవన్నీ స్వనీతి. వీటినిబట్టి ఎవరూ తమకుతాముగా నీతిమంతులుగా తీర్చబడలేరు. నీతిమంతుడైన యేసుప్రభువు అనుగ్రహించే కృపను బట్టి, ఆయన ఇచ్చే ఉచిత రక్షణను బట్టి తప్ప ఏవిషయంలోనూ మనం గర్వించలేం. కాబట్టి దేవుడు అనుగ్రహించే రక్షణను నిర్లక్ష్యం చేయకుండా, ఆయన చెంతకు వచ్చి, పశ్చాత్తాపంతో ప్రార్థన చేసుకుంటే అదే గొప్ప భాగ్యం. లేకపోతే మన పాపంలోనే మనం మరణిస్తే, నిత్యనరకానికి చేరుకుంటాం. అప్పుడు ఎంత ఏడ్చినా, క్షమాపణలు వేడుకున్నా ప్రయోజనం ఉండదు. కృపామయుడు మనం ఆ బాధకు గురికాకూడదని, సమయం ఉండగానే తన సత్యసువార్త ద్వారా మనల్ని పిలుస్తున్నాడు. ఆయన చెంతకు చేరి, ఆయనను సేవిద్దాం.

-పి.వాణిపుష్ప



## కుర్రాళ్లే కదా అన్నారు.. చెలరేగి గెలిపించారు!

### సిరీస్ గెలిచిన తర్వాత కెప్టెన్ రోహిత్‌శర్మ

**ధర్మశాల:** ఐదు టెస్టుల సిరీస్‌ను యువభారత్ సాధించిందని, 112 ఏళ్ల తర్వాత ఐదు టెస్టుల సిరీస్‌లో 0-1 వెనుకబడి, 4-1తో సిరీస్‌ను గెలిచిన జట్టుగా భారత్ నిలిచింది. ఎక్కువగా కుర్రాళ్లే ఉన్న ఈజట్టు బలమైనపర్యాటక టీమ్‌పై పట్టుసాధించింది బ్యాటింగ్‌లో యశస్విజైస్వాల్, సర్ఫరాజ్, ధ్రువ్, గిల్‌లు అదరగొట్టారు. ధర్మశాల మ్యాచ్‌లో కూడా ఇంగ్లండ్ బ్యాటర్లు తడబడినవేళ టీమిండియా ఆటగాళ్లు మాత్రం భారీగాపరుగులు రాబట్టారు. సిరీస్‌ను ఇంతటిస్థాయిలో సాధించడం సాధారణం కాదని, కొంతమంది జట్టుపై చేసిన వ్యాఖ్యలుమాలో పట్టుదల పెంచాయన్నాడు. అనుభవం పెద్దగాలేని కుర్రాళ్లతో బరిలోకి దిగామని వారు చూపించిన తెగువ అద్భుతమని ఒత్తిడిలోనూ కీలక ఇన్నింగ్స్ ఆడారన్నాడు. జట్టుమొత్తం కలిసికట్టుగా ఇంగ్లండ్‌ను ఓడించిందని, అందరూ సెంచరీలపై మాట్లాడతారని, కానీ ప్రత్యర్థికి చెందిన 20 వికెట్లు తీయడం కూడా కీలకమేనన్నాడు. మా బౌలర్లు తమ బాధ్యతలు చక్కగా నిర్వర్తించారని అన్నాడు. యువ బ్యాటర్ జైస్వాల్ సత్తా అందరికీ తెలిసిందన్నాడు. ప్రత్యర్థి బౌలర్లను ఒత్తిడికి గురిచేసే ట్యాలెంట్ ఆతడి సొంతం అని సవాళ్లు ఎదుర్కొంటాడని అన్నాడు. తప్పకుండా ఈ టెస్టు సిరీస్ జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోయే సిరీస్ అవుతుందన్నాడు.

# బజ్‌బాల్ టీమ్‌ను చిత్తుగా ఓడించిన భారత్

## 4-1 తేడాతో ఐదుటెస్టుల సిరీస్ టీమిండియా కైవసం




**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తోజరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్ ఇంగ్లీషు జట్టును చిత్తుగా ఓడించింది. ఐదో టెస్టులో బజ్‌బాల్‌టీమ్‌ను ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఓడించింది. రెండున్నరరోజుల్లోనే మ్యాచ్‌ను ముగించింది. ఐదు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌ను ఆతిథ్య టీమిండియా 4-1తో సొంతంచేసుకుంది. ధర్మశాల వేదికగా జరిగిన రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 195 పరుగులకే కుప్పకూలింది. దీనితోభారత్ ఇన్నింగ్స్ 64 పరుగులతేడాతో గెలిచింది. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలవగా యువ బ్యాటర్ యశస్విజైస్వాల్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలిచాడు. ఈసిరీస్‌లో హైదరాబాద్ వేదికగాజరిగిన తొలిటెస్టులో ఓడి సిరీస్‌ను 0-1తో ప్రారంభించింది. అయితే కోహ్లీ, మహ్మద్‌షమీ, కెఎల్‌రాహుల్ వంటి స్టార్ ప్లేయర్లు లేకున్నా వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో జయకేతనం ఎగురవేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ 2018 పరుగులకు ఆలౌట్ అయింది.

ఆ తర్వాత బ్యాటింగ్‌ప్రారంభించిన భారత్ భారీ స్కోరుచేసింది. రోహిత్‌శర్మ శుభ్‌మన్‌గిల్‌లు సెంచరీలు యశస్విజైస్వాల్, సర్ఫరాజ్‌ఖాన్, దేవ్‌దత్‌పడిక్కల్‌లు అర్ధసెంచరీలతో రాణించడంతో 477 పరుగులుచేసింది. అనంతరం 259 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఏదశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకట్టారు. బజ్‌బాల్ ఆటతో రెండేళ్లుగాప్రపంచ టెస్టుక్రికెట్‌లో అద్భుత ఫలితాలు సాధించిన ఇంగ్లీష్ టీమ్ ఈ సిరీస్‌లో మాత్రం తేలిపోయింది. ఐదో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే కొనసాగింది.. సీనియర్ బ్యాటర్ జోరూట్ 84 పరుగులచేసాడు. మరే ఇతర బ్యాటర్ కనీసం అర్ధశతకం నమోదుచేయలేదు. దీనితో ఇంగ్లండ్ జట్టు 195 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. భారత బౌలర్లలో వందో టెస్టు ఆడుతున్న రవిచంద్రన్ అశ్విన్ ఐదు వికెట్లు తీస్తే కుల్దీప్‌యాదవ్ రెండు, బుమ్రా రెండు, సిరాజ్ ఒక వికెట్ తీసాడు. 4-1 తేడాతో సిరీస్ గెలుపొందిప్రపంచటెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలోభారత్ 68.5 పాయింట్లతో అగ్రస్థానానికి చేరింది.



## 700 వికెట్ల క్లబ్‌లో చేరిన జేమ్స్ ఆండర్సన్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వెటరన్ జేమ్స్ ఆండర్సన్ 700 క్లబ్‌లో చేరాడు. ధర్మశాల టెస్టులో కుల్దీప్‌యాదవ్‌ను 30 పరుగులవద్ద ఔట్‌చేసిన జిమ్మీ ఈ మైలురాయికి చేరుకున్నాడు. తద్వారా 147 ఏళ్ల టెస్టుక్రికెట్ చరిత్రలో 700 వికెట్లు తీసిన తొలిపేసర్‌గా అరుదైన రికార్డు సొంతంచేసుకున్నాడు. అంతేకాకుండా ఈఫార్మాట్‌మొత్తంలో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా కూడా రికార్డుసాధించాడు. టెస్టుల్లో ఎక్కువ వికెట్ల వీరుల జాబితాలోముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లతో టాప్‌లో ఉండగా ఆస్ట్రేలియా దివంగత స్పిన్నర్ షేన్‌వార్న్ 708 వికెట్లతో రెండోస్థానంలో నిలిచాడు. భారత పర్యటనకు ఎంపికయిన అండర్సన్ వైజాగ్ టెస్టులో బరిలోకి దిగాడు. ఈ లెజెండరీ పేసర్ భారత గడ్డపై అరుదైన ఫీట్‌ను సాధించాడు. ఇండియాలో టెస్టు మ్యాచ్ ఆడిన అతిపెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. టీమిండియా క్రికెటర్ లాల్ అమర్‌నాథ్‌పేరిట ఉన్న 72 ఏళ్ల రికార్డునుబ్రేక్‌చేసాడు. ఆండర్సన్ టెస్టుకెరీర్ 2003లోప్రారంభం అయింది. అప్పటినుంచి ఆతడు ప్రతి ఏడాది వికెట్లు తీస్తూనే ఉన్నాడు. ప్రధాన బౌలర్‌గా ఎదిగిన ఆండర్సన్ యాషెస్ సిరీస్‌లో చెలరేగి రాణించాడు. ఐదు దశాబ్దాలకుపైగా ఇంగ్లండ్ పేస్‌దళానికి నాయకత్వం వహిస్తున్నాడు. 32 సార్లు ఐదు వికెట్లు తీసిన రికార్డు ఉంది. ఆతనిఖాతాలో 682 టెస్టు వికెట్లు ఉన్నాయి. శ్రీలంక మాజీ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లు, ఆస్ట్రేలియా దివంగత లెగ్‌స్పిన్నర్ షేన్‌వార్న్ 708 వికెట్లతో వరుసగా ఒకటి రెండుస్థానాల్లో ఉన్నారు. ఈ లెజెండరీ బౌలర్ టెస్టుల్లో ఒకేసారి ఐదేసి వికెట్లు తీసిన రికార్డు ఉంది.

## బలమైన ప్రత్యర్థితోనే పోటీపడ్డాం: బెన్‌స్టోక్స్



**ధర్మశాల:** నాణ్యమైన ప్రత్యర్థితోనే మేం పోటీపడ్డామని, ఇంకా ఆడాల్సిన క్రికెట్ ఎంతో ఉందని ఈ సిరీస్ ఓటమిని వదిలిపెట్టిముందుకు సాగాల్సిన అవసరం ఎంతో ఉందని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ అన్నాడు. ఇంతపెద్ద సిరీస్‌లో కొన్ని సంఘటనలు జరుగుతుంటాయని, వ్యక్తిగతంగా మా ఆటతీరు ఎలా ఉంటుందో తెలుసునని, అయితే తప్పు ఎక్కడ జరిగిందనేదానిపై విశ్లేషించుకుంటామని, బౌలింగ్‌పరంగా భారత్ ఆధిపత్యం ప్రదర్శించిందని, బ్యాటింగ్‌లోనూ కొత్తకుర్రాళ్లు చాలా బాగా ఆడారన్నాడు. రిస్క్ తీసుకున్నపుడు కొన్నిసార్లు వెనకడుగు వేయాల్సి ఉంటుందని, జాక్‌క్రాలే, బెన్‌డకెట్ మంచి భాగస్వామ్యాలను నిర్మించారని, యువ బౌలర్లు బషీర్, హార్ట్‌లీ ఉత్తమప్రదర్శనచేసారన్నాడు. మా స్టార్‌పేసర్ జేమ్స్ ఆండర్సన్ 700 వికెట్ల క్లబ్‌లోకి చేరాడన్నాడు. రూట్‌మళ్లీ ఫామ్‌లోకి రావడం ఆనందంగా ఉందని ఇంగ్లండ్ కెప్టెన్ స్టోక్స్ వ్యాఖ్యానించాడు.

## సింగిల్స్ క్వార్టర్స్‌లో సింధు ఓటమి!



**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పీవీసింధు కథ ముగిసింది. మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో చైనాకు చెందిన చెన్‌యుఫీ చేతిలో ఓటమి చవిచూసింది. క్వార్టర్స్‌లో చెలరేగి ప్రతిభచూపించిన సింధు చివరకు 24-22, 17-21, 18-21 తేడాతో వెనుదిరగాల్సి వచ్చింది. హోరాహోరీగా సాగిన తొలిసెట్‌లో 24-22 తేడాతో చెన్‌యుఫీని ఓడించిన సింధూ రెండుమూడు సెట్లు మాత్రం ప్రత్యర్థికి కోల్పోయింది. రెండు,మూడు సెట్లలోప్రత్యర్థి చెన్‌యుఫీ అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చింది. ఎలాంటి తప్పిదాలు చేయకుండా సెమీస్ బెర్త్ ఖరారుచేసుకుంది. మరోవైపు పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్‌చిరాగ్‌శెట్టి జోడీ 21-19, 21-13తో థాయ్‌లాండ్‌కు చెందిన సుపక్ జోకో,కెడ్రెన్‌లను ఓడించి సెమీస్‌కు చేరింది. తొలిగేమ్ కష్టంగా గెలిచిన సాత్విక్‌జంట రెండోగేమ్ సులువుగా సాధించారు. సెమీస్‌లో కొరియాకు చెందినమిన్ హ్యుక్‌కాంగ్, సెయింగ్ జెయే జోడీతో తలపడతారు.

## టెస్టుమ్యాచ్‌లు ఎక్కువ ఆడితే రూ.45 లక్షలు

### బిసిసిఐ కొత్తస్కీంనుప్రకటించిన కార్యదర్శి జైషా



**న్యూఢిల్లీ:** టెస్టుక్రికెట్‌ను మరింత ప్రోత్సహించేందుకు గాను భారత క్రికెట్ నియంత్రణ మండలి బిసిసిఐ కొత్తపథకంప్రవేశపెట్టింది. ఈమేరకు భారత టెస్టు క్రికెటర్లకు ఆర్థికప్రోత్సాహకాలను అందించేందుకు టెస్టుక్రికెట్‌ప్రోత్సాహక పథకం తెచ్చింది. పురుషుల సీనియర్‌జట్టులోని ఆటగాళ్లకు ఈపథకం వర్తిస్తుంది. భారత్‌ఇ ంగ్లండ్ జట్లమధ్య ఐదో టెస్టుముగిసిన తర్వాత ఈపథకానికి సంబంధించిన వివరాలు బిసిసిఐ కార్యదర్శి జైషా వివరించారు. 2022-23నుంచి అమలులోకి వస్తుందని జైషా వివరించారు. టెస్ట్‌మ్యాచ్‌లకోసం ప్రస్తుతం ఉన్న మ్యాచ్‌ఫీజుపై రూ.15 లక్షలకుమించి అదనపు రివార్డులను అర్హులైన ఆటగాళ్లు అందుకుంటారు. మొత్తంగా ఒక సీజన్‌లో కనీసం తొమ్మిది టెస్టు మ్యాచ్‌లు ఉంటాయనే అంచనాతో ఈ స్కీంను రూపొందించారు. ఒక ప్లేయర్ కనీసం నాలుగు లేదా అంతకంటే తక్కువ మ్యాచ్‌లు ఆడితే ఆతడికిప్రోత్సాహక పథకం వర్తించదు. 50శాతం కంటే తక్కువ ఆడిన క్రికెటర్‌కు ఈ స్కీంను అమలుచేయరు. ఐదారు టెస్టు మ్యాచ్‌లు ఆడే ప్లేయర్ ఈపథకానికి అర్హుడవుతాడు. ఆతడు ప్లేయింగ్ ఎలవెన్‌లో ఉన్నట్లయితే ఒక మ్యాచ్‌కు రూ.30 లక్షలచొప్పున ప్రోతానసహకం అందుకుంటాడు. అదే తుదిజట్టులో లేకపోతే మాత్రం ఒక్కోమ్యాచ్‌కు రూ.15 లక్షలుచొప్పున తీసుకుంటాడు. అంతేకాకుండా ఏడు లేదా అంతకంటే ఎక్కువ టెస్టుమ్యాచ్‌లు ఆడే ఆటగాడికి ఈపథకంలో గరిష్టమొత్తం అందుకుంటాడు. తుదిజట్టులో ఉండే ఆటగాడు ఒక్కో మ్యాచ్‌కు రూ.45 లక్షలు తీసుకుంటాడు. అదే ప్లేయింగ్ ఎలెవెన్‌కు ఎంపికకాని ఆటగాడు 22.5 లక్షలు తీసుకుంటాడని బిసిసిఐ కార్యదర్శి జైషా వివరించారు.

## సెమీకండక్టర్ నిపుణులకు పెరుగుతున్న డిమాండ్

**న్యూఢిల్లీ, మార్చి 9:** భారత్‌లో సెమీకండక్టర్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో చిప్‌ల తయారీకి అవసరమైన నిపుణులకు భారీ డిమాండ్ నెలకొంది. 2024లో మొత్తం ఉద్యోగాల్లో 40వేల నుంచి 50వేల మంది నిపుణులు ఈ రంగానికి కావాలని, ఇది గత యేడాదితో పోలిస్తే 25-30శాతం పెరుగుదల అని స్టాఫింగ్ కంపెనీ రాండ్‌స్టాండ్ తెలిపింది. అలాగే ఈ రంగం రాబోయే ఐదేళ్లలో 8లక్షల నుంచి 10 లక్షల ఉద్యోగ అవకాశాలను అందిస్తుందని పేర్కొంది. టాటా గ్రూపుతో సహా ఈ రంగంలోకి 15 బిలియన్ల విలువైన పెట్టుబడులను ప్రభుత్వం ఇటీవల ఆమోదించింది. అంతే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వివిధ కంపెనీలు దేశంలోని పలు ప్రాంతాల్లో కొత్తగా చిప్‌ల తయారీ ప్లాంట్‌లను ఏర్పాటుచేయడానికి ముందుకు వస్తున్నాయి. దీంతో ఫీల్డ్ అప్లికేషన్ ఇంజినీర్, ఎక్విప్‌మెంట్ సర్వీస్ ఇంజినీర్, పర్చేజ్ మేనేజర్లు, సెమీకండక్టర్ చిప్ డిజైన్, సెమీకండక్టర్ ఫాబ్రికేషన్, అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ వంటి విభాగాల్లో నియామకాలు ఊపందుకుంటున్నాయి. ఎంట్రీ, మిడిల్-లెవల్ ఉద్యోగుల నియామకం పెరిగింది. సెమీకండక్టర్ తయారీ రంగంలో ఎంట్రీ లెవల్ డిజైన్ ఇంజినీర్‌లకు రూ.15-20 లక్షల వరకు, సీనియర్లకు రూ.2.5కోట్ల వరకు వార్షిక జీతాలు లభిస్తాయని టాలెంట్ అడ్వైజరీ సంస్థ ఎబిసి మురళీమోహన్ అన్నారు. గుజరాత్, బెంగళూరు, తెలంగాణ, తమిళనాడు, అస్సాంలలో ఇప్పటికే పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. చిప్ డిజైన్‌లో నిపుణుల కోసం కంపెనీలు కొత్తగా నియామకాలను చేపడుతున్నాయి. రానున్న రోజుల్లో నిపుణుల అవసరం మరింత పెరుగుతుందని రాండ్‌స్టాడ్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ యెషాబ్ గిరి అన్నారు. ఇండియా సెమీ కండక్టర్ మిషన్‌లోకి ఆలస్యంగా ప్రవేశించినప్పటికీ, గ్లోబల్‌గా ఇతర దేశాలతో పోలిస్తే వేగంగా ఈ రంగంలో ప్రధాన సెమీ కండక్టర్ ఉత్పత్తిదారుగా ఉండడానికి తీవ్రంగా కృషి చేస్తుంది.




## 30 బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్

**ముంబై, మార్చి 9:** బ్యాంకులో పడి ఉన్న 'క్లెయిమ్ చేయని మొత్తాన్ని' వాపసు చేసేందుకు ఆర్‌బిఐ 'ఉద్గం పోర్టల్'ను ప్రారంభించింది. దీనికి 'అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ గేట్‌వే టు యాక్సెస్ ఇన్ఫర్మేషన్' అని పేరు పెట్టారు. ఈ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా పాత డబ్బును తిరిగి పొందవచ్చు. ఈ పోర్టల్‌తో ఇప్పటి వరకు 30 బ్యాంకులను అనుసంధానం చేసినట్లు ఆర్‌బిఐ తెలిపింది. వీటిలో ఎస్‌బిఐ, బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు వంటి ప్రభుత్వ బ్యాంకులు మాత్రమే కాకుండా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌ఎస్‌బిసి బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ వంటి ప్రైవేట్ బ్యాంకులు కూడా ఉన్నాయి. ఆన్‌లైన్ పోర్టల్ ఉద్గం సహాయంతో నమోదిత వ్యక్తులు ఒకే చోట వివిధ బ్యాంకు ఖాతాలలో వారి లేదా వారి కుటుంబం యొక్క క్లెయిమ్ చేయని మొత్తం గురించి సమాచారాన్ని పొందుతారు. ఇది క్లెయిమ్ చేయని ఈ డబ్బును ఒకే స్థలం నుంచి క్లెయిమ్ చేయడం వారికి సులభతరం చేస్తుంది. ప్రస్తుతం బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లను ఆర్‌బిఐ డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ కోసం రూపొందించిన ఫండ్‌లో జమ చేస్తుంది. ఈ సమాచారం ఉద్గం పోర్టల్‌లో ఒకే చోట అందుబాటులో ఉంటుంది. ఇప్పటివరకు 30 బ్యాంకులు ఉద్గం పోర్టల్‌లో చేరాయని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. మిగిలిన బ్యాంకులు కూడా త్వరలో ఈ పోర్టల్‌కి అనుసంధానించబడతాయి. క్లెయిమ్ చేయని మొత్తం డిపాజిట్లలో 90 శాతం ఈ 30 బ్యాంకుల్లో జమ అయ్యాయి. ఉద్గామ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడానికి, విని యోగదారులు తమ పేరు, మొబైల్ నంబర్ మొదలైన వాటిని నమోదు చేయడం ద్వారానమోదు చేసుకోవడం తప్పనిసరి. మార్చి 2023 వరకు దేశంలోని వివిధ బ్యాంకుల్లో మొత్తం 42,270 కోట్ల రూపాయలు క్లెయిమ్ కాలేదు.




## ఐటి రంగంలో 70% ఉద్యోగులకు షాక్

**ముంబై, మార్చి 9:** కృత్రిమ మేధ (ఏఐ) మనిషి జీవితంలో ఎన్నో మార్పులు, సౌకర్యాలు తీసుకొస్తోంది. ఆన్‌లైన్‌లో వస్తుసేవల క్రయవిక్రయాలకు తోడ్పడుతోంది. ఒటిటిలో ఏయే సినిమాలు, సిరీస్ చూడవచ్చో సలహాలిస్తోంది. సిరి, అలెక్సాలద్వారా మాట్లాడుతోంది. వ్యాపారాలు సులభంగా వేగంగా సాగేందుకు ఉపకరిస్తోంది. అదే సమయంలో ఉద్యోగాలకు ఏఐ ఎసరుపెడుతుందని, మనిషి అవసరాన్ని తగ్గించేస్తుందన్న బెరుకు వ్యక్తమవుతోంది. ఏఐ ప్రపంచంలో గొప్ప అవకాశాలతో పాటు అనిశ్చితులూ మన కోసం ఎదురుచూస్తున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రాకతో ముఖ్యంగా ఐటి పరిశ్రమలో కొలువుల కోతపై ఆందోళన నెలకొంది. మనుషులు చేసే ఉద్యోగాలను ఏఐ రీప్లేస్ చేస్తుందనే భయాలు టెక్కీల్లో గుబులు రేపుతున్నాయి. ఏఐ టూల్స్‌తో ఐటి పరిశ్రమలో సిబ్బంది అవసరాలను 70 శాతం తగ్గించవచ్చని హెచ్‌సిఎల్ మాజీ సిఇఒ వినీత్ నాయర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడుతూ, ఏఐ ప్రభావం ఎలా ఉండబోతుందో చర్చించారు. ఈ సందర్భంగా ఆటోమేషన్‌తో మాస్ లేఆఫ్స్ తప్పదని ఆయన హెచ్చరించారు. ఫ్రెష్ గ్రాడ్యుయేట్స్‌ను నియమించుకునే బదులు ప్రస్తుత ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచాలని సూచించారు. చాట్‌జిపిటి, జెమిని కోపైలట్ వంటి ఏఐ టూల్స్ రాకతో లేటెస్ట్ టెక్నాలజీ టూల్స్‌తో సంప్రదాయ ఉద్యోగాలు కనుమరుగవుతాయనే ఆందోళనల మధ్య హెచ్‌సిఎల్ మాజీ సిఇఒ వినీత్ నాయర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఏఐ టూల్స్ కారణంగా కంపెనీల హైరింగ్ అవసరాలు 70శాతం తగ్గుతాయని ఆయన స్పష్టం చేశారు. ఐటి ఉద్యోగులు చేపట్టే కోడింగ్, టెస్టింగ్, మెయింటెనెన్స్, ట్రబుల్ టిక్కెట్స్ రెస్పాండింగ్ స్కిల్స్‌ను ఏఐ చేపడుతుందని చెప్పారు. ఆపై ఈ నైపుణ్యాలన్నీ వాడుకలో లేనివిగా మారతాయని, ఫలితంగా పెద్దసంఖ్యలో లేఆఫ్స్ చూస్తామని నాయర్ హెచ్చరించారు.



## స్టాక్ మార్కెట్లకు ఎగబడుతున్న సినీ, క్రీడాకారులు

**ముంబై, మార్చి 9:** ఈ మధ్య సినీ ప్రముఖులు, క్రీడాకారులు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడం పెరుగుతోంది. చాలా మంది పబ్లిక్ ఇష్యూల కంటే ముందుగానే ఇటువంటి కంపెనీలలో పెట్టుబడి పెడుతున్నారు. గత 3సంవత్సరాలలో ప్రముఖులు పెట్టుబడి పెట్టిన కంపెనీలు ఏమిటో చూద్దాం. డ్రోన్‌ఆచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్‌లో అమీర్‌ఖాన్, రణబీర్‌కపూర్‌పెట్టుబడులు పెట్టారు. ఎస్ఎంఇ లిస్టింగ్‌లో బాలీవుడ్ తారలకు గొప్ప డివిడెండ్‌లను అందించాయి. ప్రీ-ఐపిఒ రౌండ్‌లో అమీర్ ఖాన్ 46,600 షేర్లు, 0.26శాతం వాటాను రూ.25 లక్షలకు కొనుగోలు చేశారు. రణబీర్‌కపూర్ 37,200షేర్లు 0.21 శాతం వాటాను రూ.20 లక్షలకు తీసుకున్నారు. కొనుగోలు దారులకు ప్రీ-ఐపిఒ ధర ఒక్క షేరుకు దాదాపు రూ.53.59 వద్ద కొనుగోలు చేశారు. డ్రోన్ ఆచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ డిసెంబర్ 23, 2022న మార్కెట్లోకి ప్రవేశించింది. బిఎస్ఇ ఎస్ఎంఇ ఎక్స్ఛేంజ్‌లో రూ.102కి లిస్ట్ అయింది. లిస్టింగ్ అయినప్పటి నుంచి 45.52 శాతం రాబడిని ఇచ్చి మార్చి 7న స్టాక్ రూ.155.85 వద్ద ముగిసింది. అమీర్ ఖాన్ పెట్టుబడి ప్రస్తుత స్థాయిలో రూ.72.62 లక్షలు కాగా, రణ్‌బీర్ కపూర్ షేర్లు రూ.57.97 లక్షలకు పెరిగింది. దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఆజాద్ ఇంజినీరింగ్‌లో సచిన్ టెండూల్కర్ పెట్టుబడి పెట్టారు. ఆజాద్ ఇంజినీరింగ్‌లో 4,38,120 షేర్లను మార్చి 2023లో దాని ప్రీ-ఐపిఒ రౌండ్‌లో రూ.114.10 సగటు ధరతో కొనుగోలు చేశారు. రూ.4.99కోట్ల విలువైన వాటాను కొనుగోలుచేశారు. ఆజాద్ ఇంజినీరింగ్ డిసెంబర్ 28, 2023న రూ.720కి లిస్ట్‌అయింది. మార్చి 7న రూ.1,355.3 వద్ద ముగిసింది. ప్రస్తుత మార్కెట్ ధర ఆధారంగా, సచిన్ టెండూల్కర్ పెట్టుబడి విలువ రూ.59.39 కోట్లకు పెరిగింది. దాదాపు 12 రెట్లు వృద్ధి చెందుతుంది. జులై 2020లో ఫల్గుణి నాయర్ నైనాలో అలియా భట్ రూ.4.95 కోట్లు పెట్టుబడి పెట్టారు. కంపెనీ నవంబర్ 10, 2021న లిస్ట్ అయినప్పుడు, భట్ పెట్టుబడి దాదాపు 11 రెట్లు వృద్ధితో రూ.54 కోట్లకు పెరిగింది. కత్రినా కైఫ్ 2018లో 2.04కోట్ల రూపాయల పెట్టుబడితో నైకా-కెకె బ్యూటీ అనే కంపెనీతో జాయింట్‌వెంచర్‌ను ఏర్పాటు చేసింది. కత్రినా కైఫ్ పెట్టుబడి 22 కోట్ల రూపాయలకు పెరిగింది. లిస్టింగ్ సమయంలో దాదాపు 11 రెట్లు పెరిగింది.



## వాణిజ్యం

## బిట్‌కాయిన్ ప్రపంచ రికార్డు

**ముంబై, మార్చి 9:** భారత ప్రభుత్వం ప్రపంచ వ్యాప్తంగా క్రిప్టోలపై సరైన నియంత్రణ లేకపోవడం పై చాలాకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో రిటైల్ చిన్న ఇన్వెస్టర్లను వీటికి దూరంగా ఉంచేందుకు కఠిన ఆంక్షలు పెట్టింది. అయితే క్రిప్టో కరెన్సీల్లో ఎక్కువగా ప్రాచుర్యం పొందిన బిట్‌కాయిన్ సంచలనంగా మారింది. బిట్‌కాయిన్ రేటు తొలిసారిగా ఒక్కొక్కటి 70వేలడాలర్ల రికార్డుస్థాయికి చేరుకుంది. ఇది కరెన్సీ జీవితకాల సరికొత్త రికార్డు ధర కావడం విశేషం.



దీంతో భారీ ర్యాలీ దిశగా బిట్‌కాయిన్ పయనించింది. ప్రముఖ క్రిప్టోకరెన్సీ మొదటిసారిగా 70వేల డాలర్ల మార్క్‌ను అధిగమించింది. అమెరికాలో కొత్త స్పాట్ ఎక్స్ఛేంజ్- ట్రెడెడ్ క్రిప్టో ఉత్పత్తుల కోసం పెట్టుబడిదారుల డిమాండ్, గ్లోబల్ వడ్డీరేట్లు తగ్గుతాయనే వార్తల నేపథ్యంలో క్రిప్టో కరెన్సీల్లో కొత్త ర్యాలీ నమోదైంది. గత కొన్ని వారాల్లో బిలియన్ల డాలర్లు ఇటిఎఫ్‌లలోకి ప్రవహించాయి. మార్కెట్‌కు ఎథెరియం బ్లాక్‌చెయిన్ ప్లాట్‌ఫారమ్‌కు అప్‌గ్రేడ్ చేయబడిన విషయం విదితమే. ప్రస్తుతం సెంటిమెంట్లు సానుకూలంగా ఉండడంతో రిటైల్, బిగ్ షార్క్ ఇన్వెస్టర్ల చూపు ప్రస్తుతం క్రిప్టోలపై అధికంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. జనవరి చివరిలో యుఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమీషన్ ద్వారా 11 స్పాట్ బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌ల ఆమోదం పరిశ్రమకు కీలకమైన క్షణంగా గుర్తించబడింది. 18 నెలల సుదీర్ఘ క్రిప్టో వింటర్‌తర్వాత, అధిక-ప్రొఫైల్ కార్పొరేట్ దివాలా, కుంభకోణాల స్టింగ్‌తో బాధపడుతోంది. క్రిప్టోల్లో ఒకప్పుడు భారీ ఒడుదుడుకుల కారణంగా ఇన్వెస్టర్లు దీర్ఘకాలం పాటు తమ డబ్బును వీటికి దూరంగా ఉంచారు. అయితే తాజాగా ర్యాలీ దశను క్రిప్టోలు కొనసాగించడంతో వారు తిరిగి వస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.

## నేపాల్‌లోనూ యుపిఐ సేవలు

**ఖాట్మండూ, మార్చి 9:** నేపాల్‌లో భారత్‌కు చెందిన యుపిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) తాజాగా ప్రకటించింది. నేపాల్ వ్యాపారుల వద్ద ఇకపై క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి యుపిఐ వినియోగదారులు చెల్లింపులు చేయొచ్చని తెలిపింది. గతేడాది సెప్టెంబరులో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ పేమెంట్స్ (ఎన్ఐపిఎల్), నేపాల్ అతిపెద్ద చెల్లింపు నెట్‌వర్క్ ఫోన్‌పే పేమెంట్ సర్వీస్‌ల మధ్య భాగస్వామ్యం కుదరగా, తాజాగా ఈ సేవలు ప్రారంభమయ్యాయి. మొదటి దశలో యుపిఐ ఆధారిత యాప్‌ల ద్వారా భారత వినియోగదారులు నేపాల్‌లోని వ్యాపార కేంద్రాల వద్ద యుపిఐ చెల్లింపులు చేసుకోవచ్చు. ఫోన్‌పే నెట్‌వర్క్‌పైన ఉన్న వ్యాపారులకు భారత వినియోగదారులు యుపిఐ ద్వారా చెల్లించొచ్చు. ఇరు దేశాల పౌరుల మధ్య లావాదేవీల్లో ఈ సేవలు విప్లవాత్మక మార్పులు తెస్తాయని ఎన్ఐపిఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రితేశ్ శుక్లా పేర్కొన్నారు. తాజా నిర్ణయంతో రెండు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని, డిజిటల్ చెల్లింపుల్లో మార్పునకు కట్టుబడి ఉన్నామని అన్నారు. భారత్, నేపాల్ మధ్య ఆర్థికసంబంధాలు, వాణిజ్య, పర్యాటకం గణనీయంగా మెరుగుపడడానికి యుపిఐ సేవలు ఉపకరిస్తాయని ఫోన్ పే చీఫ్ ఎగ్జిక్యూటివ్ దివాస్ కుమార్ వెల్లడించారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.